WWW.SAKSHYAM.COM

ప్రజాహితమే మా అభిమతం

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
మంగళవారం, 06 మే 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 127
పేజీలు: 08 | వెల: రూ.2:00




## ప్రధాని కార్యాలయానికి రాహుల్

### సిబిఐ డైరెక్టర్ ఎంపికపై భేటీ

న్యూఢిల్లీ,మే5(సాక్ష్యం): ప్రధానమంత్రి నరేంద్రమోదీతో కాంగ్రెస్ అగ్రనేత, పార్లమెంట్లో విపక్ష నేత రాహుల్ గాంధీ భేటీ అయ్యారు. ప్రధాని మోదీ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ప్రధానంగా సీబీఐ డైరెక్టర్ ఎంపికపై చర్చ జరిగినట్టు తెలుస్తోంది. అటు-, పహల్గాం దాడికి సంబంధించి పాకిస్థాన్ తో అనుసరించాల్సిన విషయాలపై కూడా వీరిద్దరి

మిగతా 2 లో..



## నక్సల్స్‌తో చర్చల ప్రసక్తే లేదు

తుపాకీ చేతపట్టిన వారితో చర్చలేమిటి?
కేంద్రమంత్రి బండి సంజయ్ స్పష్టీకరణ

పెద్దపల్లి,మే5(సాక్ష్యం): మావోయిస్టులతో కేంద్రం చర్చలు జరిపే ప్రసక్తే లేదనే విషయాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి,కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ మరోసారి స్పష్టం చేశారు. ఈ మేరకు రామగుండంలో బండి సంజయ్ మాట్లాడుతూ.. తుపాకీ చేతపట్టి అమాయకులను చంపుతుంటే చర్చలేంటని సంజయ్ ప్రశ్నించారు. ఆ చావులకు మీరేం సమాధానం చెబుతారంటూ బండి సంజయ్

మిగతా 2 లో..

## ప్రపంచ ఆర్థిక శక్తిగా ఎదుగుతున్న భారత్

- 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరణ
- ఐఎంఎఫ్ ప్రపంచ ఆర్థిక నివేదిక వెల్లడి
- తొలి రెండు స్థానాల్లో అమెరికా, చైనా

న్యూఢిల్లీ,మే5(సాక్ష్యం): ప్రపంచ ఆర్థిక శక్తిగా భారత్ వేగంగా ఎదుగుతోంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) విడుదల చేసిన తాజా 'ప్రపంచ ఆర్థిక నివేదిక – ఏప్రిల్ 2025' ప్రకారం, భారత్ ఈ ఏడాది (2025) జపాన్‌ను వెనక్కి నెట్టి ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుంది. ఈ కీలక పరిణామం భారత ఆర్థిక ప్రస్థానంలో మరో మైలురాయిగా నిలవనుంది. ఐఎంఎఫ్ నివేదిక ప్రకారం, 2025 ఆర్థిక సంవత్సరానికి భారత నామమాత్ర జీడీపీ 4,187.017 బిలియన్ డాలర్లకు (సుమారు రూ. 348 లక్షల కోట్లు) చేరుతుందని అంచనా.

మిగతా 3 లో..



## భారత్.. యుద్ధ సన్నాహాలు

- సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు
- 7న ప్రజా రక్షణ కోసం మాక్ డ్రిల్
- అన్ని రాష్ట్రాల్లో నిర్వహించాలని ఆదేశం
- కేంద్ర హోంశాఖ కీలక నిర్ణయం



న్యూఢిల్లీ,మే5(సాక్ష్యం): భారత్ పాకిస్తాన్‌ల మధ్య ఉన్న ఉద్రిక్త పరిస్థితుల మధ్య కేంద్ర హోంశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రాల్లో మాక్ డ్రిల్‌లు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. హోం మంత్రిత్వ శాఖ విడుదల చేసిన ఆదేశాల ప్రకారం మే 7, 2025న ప్రజా రక్షణ కోసం సమర్థవంతంగా మాక్ డ్రిల్‌లు నిర్వహించాలని ఆదేశించింది. సివిల్ మాక్ డ్రిల్‌అంటే పౌర రక్షణ లేదా విపత్తు నిర్వహణ సందర్భాలలో నిర్వహించే ఒక ఎక్సర్‌సైజ్. దీనిలో వివిధ సంస్థలు, వ్యవస్థలు, సాధారణ పౌరులు కూడా పాల్గొంటారు. అత్యవసర పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలో ఇందులో చూపిస్తారు. ఈ అత్యవసర పరిస్థితులు యుద్ధం మాత్రమే కాదు.. భూకంపం, వరద, ఉగ్రవాద దాడి, రసాయన లీకేజ్ వంటి విపత్కర సమయాల్లోలనూ ఎదుర్కోవడానికి సన్నద్ధతగా ఉంటాయి. ఈ డ్రిల్‌లు వాస్తవ పరిస్థితుల్లో ఎలా ఉంటాయో అలా చేస్తారు. ప్రజలు , సంస్థలు తమ ప్రతిస్పందన సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి,

మిగతా 3 లో..




రాబోయే మూడు, నాలుగేళ్లలో తెలంగాణ రాష్ట్రంలో సుమారు రూ. 2 లక్షల కోట్ల విలువైన జాతీయ రహదారుల ప్రాజెక్టులను చేపట్టనున్నట్లు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ సోమవారం ప్రకటించారు. ఈ భారీ ప్రాజెక్టులతో తెలంగాణ రూపురేఖలు సంపూర్ణంగా మారిపోతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ కాగజ్‌నగర్‌లో రూ. 3,900 కోట్ల విలువైన జాతీయ రహదారి ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు.

# తెలంగాణ రూపురేఖలు మార్చేస్తాం

- రూ. 2 లక్షల కోట్ల హైవే ప్రాజెక్టులు
- తెలంగాణ రోడ్ల అబివృద్ధికి కట్టుబడి ఉన్నా
- రోడ్డు కనెక్టివిటీతోనే రాష్ట్రభివృద్ధి సాధ్యం
- రూ.3,900 కోట్ల విలువైన పనులకు ప్రారంభం
- నీటి సంరక్షణ పథకాలతో రైతులకు మేలు
- ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషిచేయాలి
- రాబోయే 3-4 ఏళ్లలో ప్రాజెక్టుల పూర్తికి ప్రణాళిక
- ప్రస్తుతం రూ. లక్ష కోట్లతో గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేల నిర్మాణం
- 2014 నుంచి రెట్టింపైన జాతీయ రహదారుల పొడవు
- కాగజ్‌నగర్ వేదికగా కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ

కుమ్రంభీమ్ ఆసిఫాబాద్,మే5(సాక్ష్యం): తెలంగాణలో రోడ్ల అభివృద్ధి బాధ్యత తనదని..అయితే నీటి సంరోణ ద్వారా భవిష్యత్ తరాలకు మనం నీటి నిల్వలు అందించాల్సి ఉందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఈ బాధ్యతను స్వీకరించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మంత్రి గడ్కరీ కోరారు. విదర్భ ప్రాంతంలో నీటి నిల్వల ప్రాజెక్టులు చేపట్టి విజయం సాధించామని అన్నారు. వ్యవసాయం, ఉపాధి, రవాణా, మౌలిక వసతులు అనే 4 అంశాలు దేశాభివృద్ధిని నిర్దేశిస్తాయన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో సభావేదికపై నుంచి జాతీయ రహదారులను ఆయన ప్రారంభించారు. రూ.3,900 కోట్ల విలువైన పనులను మొదలుపెట్టి మాట్లాడారు.

మిగతా 2 లో..

### కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు రోడ్డు కనెక్టివిటీ

- హైవేల విస్తరణ వల్ల రోడ్డు ప్రమదాలు తగ్గాయి
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి
- ఎన్నికల సమయంలోనే రాజకీయాలు
- కేంద్ర, రాష్ట్రాలు కలిసి పనిచేస్తేనే అభివృద్ధి
- రాజీవ్ రహదారిని మంచిర్యాల వరకు పొడగించాలి
- కేంద్రమంత్రి బండి సంజయ్

కుమ్రంభీమ్ ఆసిఫాబాద్,మే5(సాక్ష్యం): కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కనెక్టివిటీనే లక్ష్యమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో రూ. 3,694.4 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు జరిగాయని,

మిగతా 3 లో..

### అంబర్‌పేట, బిహెచ్‌ఇఎల్ ఫ్లైఓవర్లకు మోక్షం

- ఉప్పల్ ఫ్లైఓవర్ పనులు పదినెలల్లో పూర్తి
- భూసేకరణను త్వరగా పూర్తి చేయాలని సూచన
- ప్రారంభించిన కేంద్రమంత్రి నితిని గడ్కరీ

హైదరాబాద్,మే5(సాక్ష్యం): హైదరాబాద్‌లో అంబర్‌పేట ఫ్లై ఓవరు అందుబాటులోకి వచ్చింది. హైదరాబాద్ నగరంలోని అంబర్‌పేట, బీహెచ్‌ఈఎల్ కూడలిలో నిర్మించిన పైవంతెనలను కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ప్రారంభించారు. రోడ్ల నిర్మాణం కోసం పెండింగ్‌లో ఉన్న భూసేకరణపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టాలన్నారు. కేంద్ర రవాణా మంత్రి నితిన్ గడ్కరీ దీనిని లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా అంబర్‌పేటలో ఏర్పాటు చేసిన

మిగతా 2 లో..

# రూపాయి అప్పుకూడా పుట్టని పరిస్థితి

- రాజకీయ ఉచ్చులో సమిధలు కావద్దు
- సమరం కాదు.. సంయమనం కావాలి
- మీకు సకాలంలో జీతాలు చెల్లిస్తున్నాం
- కలసి పనిచేస్తేనే తెలంగాణ బలపడుతుంది
- ఉద్యోగ సంఘాల సమ్మెపై సీఎం రేవంత్




హైదరాబాద్,మే5(సాక్ష్యం): ఖజానా అంతంతమాత్రంగానే ఉన్నా..ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లిస్తున్నామని, అందుకు ఉద్యోగులు సమరం చేస్తారా అని సిఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ప్రభుత్వంపై సమరమే అంటూ ఉద్యోగ సంఘాలు ప్రకటించడంపై సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. మొదటి తారీఖునే జీతాలు ఇస్తున్నందుకా సమరం చేస్తారని ప్రశ్నించారు. తనను కోసినా సరే.. వచ్చిన ఆదాయానికి మించి ఖర్చు చేయలేనని సీఎం స్పష్టం చేశారు. ఓ మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన తీవ్ర ఆవేదనతో మాట్లాడారు. ఇక సమరమే అని ఉద్యోగ సంఘాలు ప్రకటిస్తున్నాయి. మీ సమరం తెలంగాణ ప్రజలపైనా?మొదటి తారీఖునే

మిగతా 3 లో..

# ప్రధాని మోడీకి పుతిన్ ఫోన్

- ఉగ్రవాదంపై పోరులో అండగా ఉంటామని హామీ
- మోడీతో రక్షణశాఖ కార్యదర్శి అత్యవసర భేటీ

న్యూఢిల్లీ,మే5(సాక్ష్యం): భారత్–పాక్ ఉద్రిక్తల నేపథ్యంలో ప్రధాని నరేంద్రమోదీకి రష్యా అధ్యక్షుడు పుతిన్ ఫోన్ ద్వారా సంభాషించారు. పహల్గాం ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించిన పుతిన్, ఉగ్రవాదంపై భారత్ జరుపుతోన్న పోరాటంలో తమ పూర్తిమద్దతు ఉంటుందని ప్రకటించారు. ఇరుదేశాల మధ్య ఉన్న ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలపేతం చేసేందుకు కట్టు–బడి ఉన్నామని మోదీ, పుతిన్ పునరుద్ఘాటించారు.



మిగతా 3 లో..

# ఉద్యోగ సంఘాలతో చర్చలేవీ?

- కమిటీ నియిమించినా చర్చలకు పిలవని మంత్రులు
- సీఎం వ్యాఖ్యలపై ఉద్యోగ సంఘాల నేతల వ్యాఖ్య
- ఆర్టీసీ కార్మికులక సమ్మె కవాతు
- సమ్మె యధాతథంగా కొనసాగుతుందని వెల్లడి

హైదరాబాద్,మే5(సాక్ష్యం): తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు తమ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా సబ్ కమిటీ ఏర్పాటైనప్పటికీ, ఏడు నెలలు గడిచినా ఒక్క సమావేశం కూడా నిర్వహించకపోవడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ ఉద్యోగ సంఘాల నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ

మిగతా 3 లో..

# జాప్యమెందుకు?

- రిజర్వు తీర్పుల ప్రకటనలో నెలల తరబడి పెండింగ్
- జాప్యంపై సుప్రీంకోర్టు ఆగ్రహం
- నాలుగు వారాల్లో నివేదిక సమర్పించాలని ఆదేశం



న్యూఢిల్లీ,మే5(సాక్ష్యం): రిజర్వులో ఉంచిన తీర్పుల ప్రకటనలో నెలల తరబడి జాప్యంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పెండింగ్‌లో ఉన్న తీర్పులపై నివేదికను నాలుగు వారాల్లోగా సమర్పించాలని అన్ని హైకోర్టులను దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. సోమవారం జార్ఖండ్ కు చెందిన నలుగురు జీవిత ఖైదీల పిటిషన్‌ను విచారించిన సమయంలో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. 67 క్రిమినల్ కేసుల్లో తీర్పును రిజర్వ్ చేసిన తర్వాత ప్రకటించకపోవడం పట్ల జార్ఖండ్ హైకోర్టుపై


మిగతా 2 లో..

# తెలంగాణలోని పలు ఉత్తర జిల్లాల్లో భూప్రకంపనలు

### కరీంనగర్, సిరిసిల్ల, జగిత్యాల, నిర్మల్, పెద్దపల్లిలో ప్రభావం

హైదరాబాద్,మే5(సాక్ష్యం): తెలంగాణ ఉత్తర ప్రాంతంలోని జిల్లాల్లో స్వల్ప భూప్రకంపనలు సంభవించాయి. కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, నిర్మల్, పెద్దపల్లి జిల్లాల్లో మంగళవారం భూమి కంపించింది. ఈ పరిణామంతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ఇళ్లలోని వస్తువులు

మిగతా 2 లో..



# మిస్‌వరల్డ్ పోటీలకు కట్టుదిట్టమైన భద్రత

- ఎక్కడా లోపం రాకుండా పటిష్ట ఏర్పాట్లు
- మే10నుంచి 31వరకు పోటీలపై ప్రత్యేక చర్యలు
- చారిత్రక ప్రాంతాల్లో పర్యటించే వారికి సదుపాయాలు
- అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి
- 15న పోచంపల్లి సందర్శించనున్న మిస్ పోటీదారులు
- భారీగా ఏర్పాట్లు చేసిన పర్యాటక శాఖ
- హైదరాబాద్ చేరుకుంటున్న సుందరీమణులు
- ఘనంగా స్వాగతిస్తున్న తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్,మే5(సాక్ష్యం): మిస్ వరల్డ్ 2025 పోటీలు విజయవంతంగా నిర్వహించేందుకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రపంచ వ్యాప్తంగా 116 దేశాలకు చెందిన యువతులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని, ఎలాంటి



మిగతా 3 లో..


WANTED

THE SOUTH INDIA TIMES

Applications are invited from young, energetic, and talented correspondents, who have flair for writing reports in crisp style and are willing to accept the challenge and work sincerely to grow as a professional with the first-ever regional newspaper like The South India Times, a complete regional paper that showcases all happenings in five southern states besides elsewhere in the country as well as the world, as they unveil

Dist Correspondent &
Constituency-wise Stringers,
Sub-Editors &
Advertisement Executives.

Required Experience: Minimum 2-3 years experience in real-time media.Salary: Negotiable for the right candidates Send your resume / CV.

99122 20350
info.southindiatimes@gmail.com

# సంపాదకీయం

## సమగ్ర పంటల బీమాపై ఆలోచన చేయండి !

అకాల వర్షాలు మరోమారు తెలుగు రాష్ట్రాల రైతులను దెబ్బతీసాయి. పంటచేతికొచ్చే సమయంలో పంటలు దెబ్బతినడంతో పంటలు నేలకొరిగాయి. రైతులు పెట్టిన పెట్టుబడులు రాక..అప్పుల్లో కూరుకు పోతున్నారు. ఏలా ఇది జరుగుతున్న తంతే. వరి, బొప్పాయి, మామిడి, మక్కజొన్న తదితర పంటలు ఇలా దెబ్బతింటున్నాయి. అన్నదాతల పంటలసాగు జూదంలా మారింది. పంటలు దండిగా పండితే మద్దతు ధరలు ఇవ్వరు. పంటలు చేతికొస్తాయనుకుంటే వడగళ్లకు నేలరాలుతున్నాయి. ఈ పరిస్థితుల్లో నష్ట పరిహారం కూడా ప్రహసనంగా మారింది. అధికారులు రావాలి..అంచనాలు వేయాలి...తరవాత అరకొ సాయం అందుతుంది. కొందరికి అదికూడా అందదు. ఇంతటి దౌర్భాగ్యంలో రైతులు ఉన్నా..ఊరడించే పాలకులు సకాలంలో సాయం చేసే చర్యలు తీసుకోరు. నిజానికి సమగ్ర పంటలబీమా పథకాన్ని ప్రవేశ పెట్టాలి. ప్రీమియం ప్రభుత్వాలే కట్టుకుంటే..రైతులకు పంటనష్టపోయినప్పుడు నూటికనూరు శాతం నష్ట పరిహారం వచ్చేలా చేయాలి. అప్పుడు అన్నదాత నిశ్చితంగా పంటలు సాగుచేస్తారు. సమగ్ర పంటల బీమాతో రైతులను ఆదుకునేలా ప్రణాళికలను అత్యవసరంగా సిద్దం చేయాల్సి ఉంది. మనిషికి, పశువులకు, వాహనాలకు, ఇళ్లకు బీమా చేస్తున్న పద్దతిలోనే పంటల బీమాకు కూడా ప్రణాళిక చేయాల్సి ఉంది. ఇకపోతే ఏటా పంటల బీమా పథకాలపై రైతులకు అవగాహన కల్పించి.. వారంతా ప్రీమియం చెల్లించేలా ప్రోత్సహిం చడంలో వ్యవసాయ శాఖ అధికారులు విఫలమవుతున్నారు. దీంతో ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు వారికి పరిహారం అందడం లేదు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉంది. రైతులను చైతన్యం చేయించి వారితో నామమాత్రంగా బీమా సొమ్ము చెల్లించేలా చేయించడంలో అధికారులు విఫలం అవుతున్నారు. వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు తీసుకుని రావడం, దాని అనుబంధ రంగాలను ప్రోత్సహించడం వల్ల ఒక్కో రైతు కనీసం వందమందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి కల్పించవచ్చు. దీంతో ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరగడంతో పాటు, ఎగుమతులకు అవకాశాలు పెరుగతాయి. విదేశీ మారక నిల్వలను సాధించవచ్చు. ఈ సూత్రాన్ని గతంలో ఉన్న ఏ ప్రభుత్వం పాటించడం లేదు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కూడా పాటించడం లేదు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ప్రకటించిన మోడీ వారి పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారు. కేవలం విదేశీ పెట్టుబడులే సర్వస్వం అన్న విధంగా నేతలంతా ఆయా దేశాల ముందు మోకరిల్లుతున్నాయి. కానీ ఏనాడు రైతులకు ఒక్క పైసా విదిల్చడం లేదు. గిట్టుబాటు ధరలు, పంటలకు బీమా తదితర అంశాలను పట్టించుకోవడం లేదు. రైతులు ఆందోళన చేసినా ప్రభుత్వం కదలడం లేదు. పంటల బీమా విధిగా అమలు జరిగేలా చర్యలు తీసుకుంటే రైతులను ఆదుకున్న వారు అవుతారు. ఇందుకు జాతీయ స్థాయిలో సమగ్ర బీమా పథకం అమలు చేయాలి. ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన సందర్భాల్లో బీమా వర్తించేలా చూడాలి. పంటనష్ట పోయిన రైతులు ప్రభుత్వం చుట్టూ కాళ్లరిగేలా లేదా..బిచ్చమెత్తుకునే ఉండే పరిస్థితులు పోవాలి. బీమా సొమ్ము దర్జాగా రాబట్టుకునేలా చట్టాలు రావాలి. అప్పుడే అన్నదాత కంటినిండా నిద్రపోగలడు. ప్రధానంగా బీమా పథకాల వల్ల కలిగే లబ్దిపై వారికి సమాచారం ఉండడం లేదు. అకాల వర్షాలు, వడగళ్లు, తుఫాన్లు సంభవిస్తే జరిగే నష్టాలను పొందేలా సమగ్ర బీమా పథకం రూపొందించాల్సిన బాధ్యత కేంద్రానిది. కానీ ఇలా చేయలేకపోతున్నారు. అలాగే ఏ పంటకు ఎంత చెల్లించాలన్న సమాచారం కూడా రైతులకు చేరడం లేదు. అలాగే పథకాల అమలుపై రైతుల్లో చైతన్యం కానరావడం లేదు. వడగళ్లు, విలయం సంభవించి నప్పుడు ప్రభుత్వాలపై ఆధారపడి పరిహారం అందక లబోదిబోమంటున్నారు. దీనిని తప్పించేందుకు ఫసల్ బీమా వంటి పథకాలు అందుబాటులో ఉన్నాయి. రైతులను చైతన్యం చేయకపోవడం వల్ల ఆశించిన స్థాయిలో బీమాకు నోచుకోవడం లేదని తెలుస్తోంది. గతంలో కనీసం ఇందులో పది శాతం మంది కూడ బీమా ప్రయోజనాలు పొందలేకపోయారు. వేల మంది రైతులు బీమా ప్రీమియం చెల్లించలేదని సమాచారం. క్షేత్రస్థాయిలో అధికారులు తగిన రీతిలో రైతులకు బీమా సమాచారాన్ని చేరవేయక పోవడంతోనే బీమాకు దూరమవుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయంపై విస్తృత ప్రచారం నిర్వహించాల్సిన అవసరం ఉంది. ప్రధానమంత్రి పంటల బీమా పథకంలో ఖరీఫ్, యాసంగి పంటల బీమా ప్రీమియం ధరలు ఎప్పుడు ఎలా చెల్లించాలో గ్రామాల వారిగా వ్యవసాయాధికారులు దండోరా వేసి రైతుల దృష్టికి తీసుకుని రావాలి. బీమా పథకంలో వరి, మొక్కజొన్న, వేరుశనగ, శనగ పంటలతో పాటు మామిడి తోటలను చేర్చారు. అతివృష్టి, అనావృష్టి, వడగండ్లు, ప్రకృతి విపత్తులతో పంటలు దెబ్బతింటే రైతులను ఆదుకోవడంలో బీమా పథకం ప్రధానపాత్ర పోషిస్తోంది. పత్తికి వాతావరణ ఆధారిత బీమా, సోయాబీన్‌కు గ్రామం యూనిట్, జొన్న, కంది, పెసర, మినుము తదితర పంటలకు మండలం యూనిట్‌గా పంట బీమా అమలు చేయాల్సి ఉంది. దీనికితోడు టమాట, మామిడి పంటలకు కూడా వాతావరణ బీమాను ప్రకటించడం వల్ల రైతులకు ఊరట కలగనుంది. పంటల వారీగా ప్రీమియం ధరలు, చెల్లించాల్సిన గడువు తేదీల వివరాలతో కూడిన మార్గదర్శ కాలను ప్రభుత్వం విడుదల చేయడంతో పాటు రైతులకు తెలియచేయాలి. ఎన్ని హెక్టార్లలో ఏ విధమైన పంటలను రైతులు సాగు చేస్తారని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేయాలి. ఏ పంట సాగు విస్తీర్ణం ఎలా ఉంటుందన్నది సీజన్‌కు ముందే కానుంది. ప్రధానమంత్రి పంటల బీమా పథకం కింద వరి, మొక్క జొన్న, వేరుశనగ, శనగ పంటలకు వాతావరణ ఆధారిత బీమా పథకంలో భాగంగా మామిడి పంటలకు బీమా వర్తిస్తుంది. పంటరుణం తీసుకునే రైతులు, రుణం అవసరం లేని రైతులు కూడా బీమా పథకాలను వినియోగించుకోవచ్చు. అయితే పంట రుణాలను పొందాలనుకున్న రైతులకు సంబంధించి రుణం అందజేసే సమయంలోనే ప్రీమియాన్ని తీసుకుని మిగతా మొత్తాన్ని సదరు రైతుల ఖాతాల్లో జమ చేస్తారు. పంట నష్టం జరిగితే పరిహారం రావాలంటే నిర్ణీత గడువులో బీమా చెల్లించాలి. ఈ విషయంలో రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలి ప్రతి రైతు ప్రీమియం చెల్లించేలా కృషి చేయాలి. ప్రధానమంత్రి పంటల బీమా పథకానికి సంబంధించి ఎలాంటి సందేహాలున్నా ఏఈవోలు, ఏవోలను సంప్రదించేలా క్షేత్రస్థాయిలో రైతులకు తెలియచేయాలి. పంట రుణాలు తీసుకోని రైతులు నేరుగా ప్రీమియం చెల్లించుకునే వెసులుబాటు ఉంది. మీ సేవా కేంద్రాలు, బ్యాంకులు తదితర వాటి ద్వారా చెల్లించవచ్చు. ఇవన్నీ గ్రామస్థాయిలో ప్రచారం జరగాలి. అప్పుడే పంటలకు తగిన భరోసా దక్కుతుంది. మిర్చి,పత్తి,శనగ తదితర రైతులు నష్టం సంభవించి నప్పుడు ఏ విధంగా పరిహారం పొందవచ్చో గ్రామాల్లో ప్రచార కార్యక్రమాలు చేయాలి. విదేశీ పారిశ్రామిక వేత్తలను కాళ్లావేళ్లాపడుతూ వారి ప్రాపకం కోసం పాకులాడే రోజులు పోయేలా రైతులు స్వయం సమృద్ధి సాధించాలి. అప్పుడే దేశంలో రైతులకు భరోసా దక్కుతుంది. దీనిని అత్యవసర విషయంగా గుర్తించి రాష్ట్రాలు కూడా ప్రణాళికలు సిద్దం చేసి కేంద్రంతో చర్చిస్తే మంచిది.

## ఉగ్రదాడిపై మనకేం సంబంధం?

ఇస్లామాబాద్,మే5(సాక్ష్యం): పహల్గాం ఉగ్రదాడిపై పాక్ జాతీయ అసెంబ్లీలో వాడివేడి చర్చ జరిగింది. ఈ చర్చలో విపక్ష నేత, పీటీఐ మద్దతుతో గెలిచిన ఎంపీ ఒమర్ అయూబ్ భారత్‌పై విషం కక్కారు. యుద్ధోన్మాదంతో ఊగిపోతూ వ్యాఖ్యలు చేశారు. పహల్గాం దాడిపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ చర్చ సందర్భంగా చేసిన వ్యాఖ్యలు న్యూఢిల్లీకి దాసోహం అన్నట్టుగా ఉన్నాయని ఆక్షేపణ తెలిపారు. దాడితో పాక్‌కు సంబంధం లేదన్నారు. భారత్‌పై దాడిచేసి వారి విమానాలు నేలకూల్చాలన్నారు. పహల్గామ్ మనకు ఎంతో దూరం..అక్కడకి వెళ్లి మనమెలా దాడి చేస్తామని అన్నారు. ఇదిలావుంటే ఈ నేపథ్యంలో పాక్ పాక్ ఆర్మీ చీఫ్ అసీం మునీర్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ తమ దేశంపై ప్రతీకార చర్యలకు పాల్పడితే.. దానికి దీటుగా బదులిస్తామని మేకపోతు గాంభీర్యం ప్రదర్శించారు. భారత్ నుంచి ఏదైనా దాడి జరిగిన వెంటనే తమ సైన్యం చురుగ్గా ప్రతిస్పందిస్తుందని మునీర్ వ్యాఖ్యానించారు. తాము ప్రాంతీయ శాంతికి కట్టుబడి ఉన్నప్పటికీ..జాతీయ ప్రయోజనాలను, దేశ ప్రాదేశిక సమగ్రతను కాపాడుకోవడానికి తమ సైనికులు సిద్ధంగా ఉన్నారన్నారు. అయితే.. పహల్గాం దాడికి వారం రోజుల ముందు మునీర్ పాకిస్థాన్‌లో చేసిన కశ్మీర్‌పై చేసిన ప్రసంగమే కారణమై ఉండొచ్చని భారత నిఘా వర్గాలు అనుమానం వ్యక్తం చేశాయి. ఓవర్సీస్ పాకిస్థాన్ కన్వెన్షన్‌లో ఆయన మాట్లాడుతూ.. 'మన ఉద్దేశం స్పష్టం. కశ్మీర్ గతంలోనూ మన జీవనాడిలా ఉండేది. భవిష్యత్తులోనూ ఉంటుంది. దానిని మనం ఎప్పటికీ మరిచిపోలేం. మన కశ్మీరీ సోదరుల పోరాటంలో.. వారిని ఒంటరిగా వదిలేయం. మన జీవితంలోని ప్రతి అంశంలోనూ హిందువుల కంటే భిన్నమని భావించిన మన పూర్వీకుల ఆలోచనలను అప్పుడే వారు గుర్తుంచుకుంటారు. మన మతాలు, సంప్రదాయాలు, ఆలోచనలు, ఆకాంక్షలు భిన్నమైనవి. అదే రెండు దేశాల సిద్ధాంతానికి పునాది. మనవి రెండు దేశాలు' అని మునీర్ వ్యాఖ్యానించారు.

# తెలంగాణ రూపురేఖలు మార్చేస్తాం

మొదటిపేజీ తరువాయి..

ఈ సందర్భంగా ఇక్కడ ఏర్పాటు- చేసిన బహిరంగ సభా వేదిక పైనుంచే 7 జాతీయరహదారులు ప్రారంభించారు. ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేక చరిత్ర ఉందని, భూమికోసం, భుక్తి కోసం.. జిల్లా ప్రజలు ఎన్నో పోరాటాలు చేశారని, ఆదిలాబాద్ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిందని, ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. చీకటి ఉండే చోట వెలుగులు నింపాలని, తనకు 13




డాక్టరేట్లు ఉన్నాయని.. తాను ఇంజనీరును కానని, అయినా 13 డాక్టరేట్లు ఉన్నాయని నితిన్ గడ్కరీ చెప్పారు. ఇక్కడి ప్రజల సమస్యలు అర్థం చేసుకునే రోజు వచ్చిందని అన్నారు. పీఎం సడక్ యోజన కింద దేశవ్యాప్తంగా రోడ్లు నిర్మిస్తోందని, రోడ్లు బాగున్న దేశాన్నే అభివృద్ధి చెందిన దేశంగా భావిస్తారని అన్నారు. భద్రాద్రి, బాసర, మేడారం ఆధ్యాత్మిక క్షేత్రాలు హైవేతో అనుసంధానం చేస్తామని చెప్పారు. సూర్యాపేట నుంచి దేవరపల్లి వరకు గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మిస్తామన్నారు. నాగపూర్ నుంచి విజయవాడ కారిడార్ నిర్మాణాన్ని చేపట్టినట్లు- తెలిపారు. జగిత్యాల- కరీంనగర్ హైవే విస్తరణ వేగవంతం చేస్తామని, వ్యవసాయం, ఉపాధి, రవాణా, మౌలిక వసతులే దేశాభివృద్ధి అని అన్నారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు చర్యలు తీసుకుంటామని నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం పీఎం సడక్ యోజన కింద దేశవ్యాప్తంగా రోడ్లు నిర్మిస్తోందని చెప్పారు. రహదారులు మెరుగ్గా ఉండే దేశాన్నే అభివృద్ధి చెందిన దేశంగా భావిస్తారని పేర్కొన్నారు. ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేక చరిత్ర ఉందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఈ సందర్భంగా అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం ఎన్నో పోరాటాలు చేసిన ఆదివాసీల జిల్లా ఇది అని కొనియాడారు. రాష్ట్రాల మధ్య అనుసంధానం పెంచేందుకు కీలకమైన ప్రాజెక్టును కేంద్రం చేపట్టింది. రోడ్డు కనెక్టివిటీలో భాగంగా క్లిష్టమైన వంతెనలు, సొరంగ మార్గాలు నిర్మిస్తున్నాం. జోజిలా పాస్ టన్నెల్ వంటి నిర్మాణాలను చేపట్టాం. సూర్యాపేట నుంచి దేవరపల్లి వరకు గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మించనున్నాం. నాగ్‌పుర్ నుంచి విజయవాడ కారిడార్ చేపట్టాం. తెలంగాణ-మహారాష్ట్ర మధ్య రోడ్డు కనెక్టివిటీ మరింత పెరగనుంది. భద్రాచలం, బాసర, మేడారం వంటి ఆధ్యాత్మిక క్షేత్రాలను జాతీయ రహదారులతో అనుసంధానం చేస్తాం. జగిత్యాల- కరీంనగర్ హైవే విస్తరణ పనులను త్వరలోనే చేపడతాం. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు ఎన్నో ప్రాజెక్టులు చేపట్టాం. అంబర్‌పేట్‌లో నిర్మించిన పైవంతెనను ఇవాళే ప్రారంభించు కోనున్నాం. కాలుష్య నియంత్రణలో భాగంగా ఎలక్ట్రిక్, సీఎన్‌జీ వాహనాలను ప్రోత్సహిస్తున్నాం. పెట్రోల్ వాహనాలకు బదులుగా విద్యుత్ వాహనాలు ఇంకా పెరగాలి. వీటితో రవాణా ఖర్చు బాగా తగ్గుతుందని నితిన్ గడ్కరీ తెలిపారు. స్మార్ట్ సీటీలు కాదు...స్మార్ట్ విలేజ్‌లను తీర్చి దిద్దుతున్నామని చెప్పారు. వచ్చే నాలుగేళ్లలో తెలంగాణలో రెండులక్షల కోట్లు ఖర్చు చేస్తామన్నారు. గ్రీన్ ఎనర్జీ కోసం రాబోయే రోజుల్లో లక్ష కోట్లు- ఖర్చు చేస్తామని చెప్పారు. గడ్చిరోలీ జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. రైతులు ఆత్మహత్యచేసుకున్న విదర్భలో తాము పనిచేశామని చెప్పారు. చీకటి ఉండే చోట వెలుగులు నింపాలన్నారు. వెనుకబడిన జిల్లాలో అభివృద్ధి కోసం మేం పనిచేస్తున్నాం. అమృత్ సరోవర్ పేరుతో నీటి నిల్వలు పెంచుతున్నాం. రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తే మేం నీటి నిల్వలు పెంచేందుకు సిద్ధం. తెలంగాణలో కూడా అలా నీటి సరస్సులను గుర్తిస్తే మేం అభివృద్ధి చేస్తాం అని గడ్కరీ హామీ ఇచ్చారు. మీ సమస్యలను అర్థం చేసుకునే అవకాశం వచ్చింది. రోడ్డు బాగుంటేనే అమెరికా ధనిక దేశం అయింది.

తెలంగాణలో కూడా రోడ్లు బాగుంటేనే ధనిక రాష్ట్రం అవుతుందన్నారు. నీరు, ఇంధనం, రవాణా, కమ్యూనికేషన్, ఏఐతో ఏ ప్రదేశమైనా అభివృద్ధి జరుగుతోంది. .శ్రీనగర్, జమ్మూలో36 టన్నెల్స్ నిర్మిస్తున్నాం. ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం, ఆర్ఎస్ఎస్ లో ఉన్నప్పుడు ఆదివాసీలతో కలిసి పనిచేశాం. యువకులకు ఉద్యోగాలు, రైతులకు మద్దతు ధర దక్కాలి. జగిత్యాల వరంగల్ హైవేకు రూ.1000 కోట్లు- కేటాయించాం అని నితిన్ గడ్కరీ అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు, బండి సంజయ్, కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, ఎంపీ గోడం నగేశ్, వంశీ, ఎమ్మెల్యేలు కోవా లక్ష్మి, పాల్వాయి హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబర్‌పేట, బిహెచ్‌ఇఎల్ ఫ్లైఓవర్లకు మోక్షం

మొదటిపేజీ తరువాయి..

సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అందరికీ నమస్కారం, బాగున్నారా..? అంటూ తెలుగులో మాట్లాడడం మొదలు పెట్టిన ఆయన అనేక అభివృద్ధి



అంశాలపై స్పందించారు. ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులు సరిగా సాగడంలేదని గడ్కరీ పేర్కొన్నారు. ఈ పనుల్లో తలెత్తిన సమస్యకు పరిష్కారం కనుగొన్నామని, వేగంగా పూర్తి చేయడంకోసం కొత్త కాంట్రాక్టర్‌ను నియమించామని తెలిపారు. వచ్చే పది నెలల్లో ఫ్లై ఓవర్‌ను పూర్తి చేస్తామన్నారు. రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ భూసేకరణ వేగంగా పూర్తి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్ ఐటీ-, ఫార్మా రంగాల్లో అగ్రస్థానంలో ఉందని.. ఇన్నోవేషన్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌కు ఇది కేంద్ర బిందువైందని గడ్కరీ అభిప్రాయపడ్డారు. దేశంలోని అనేక నగరాల నుంచి ప్రజలు హైదరాబాద్‌ను ఆశ్రయిస్తున్నారని చెప్పారు. హైదరాబాద్‌ను ప్రధాన నగరాలతో కలిపేలా జాతీయ రహదారుల అభివృద్ధి జరిగిందని వివరించారు. ఇండోర్-హైదరాబాద్ కారిడార్ తెలంగాణలో పూర్తయ్యిందని, మహారాష్ట్రలో కూడా పనులు త్వరగా పూర్తి చేస్తామన్నారు. ఈ కారిడార్‌తో 20 గంటల ప్రయాణం 10 గంటల్లో పూర్తి అవుతుందని చెప్పారు. హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. హైదరాబాద్-విజయవాడ 4 లేన్ రోడ్డు ని 6 లేన్ రోడ్డుగా మారుస్తామని చెప్పారు. నాగ్‌పూర్‌లో అందుబాటులోకి తీసుకువచ్చిన డబుల్ డెక్కర్ ఎయిర్ బస్ ను హైదరాబాద్ రింగ్ రోడ్డుపై ప్రయోగాత్మకంగా పరిశీలన చేయాలని రాష్ట్ర మంత్రులను కోరారు. ఈ బస్సులో ఎయిర్ హోస్టెస్ లాగా బస్ హోస్టెస్ కూడా ఉంటారని, సాధారణ బస్సుల కంటే 3 శాతం ఛార్జి తక్కువగా ఉంటుందని తెలిపారు. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని.. డీజిల్, పెట్రోల్ వాహనాలపై ఆధారం తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రైతులు వ్యవసాయంలో కూడా పర్యావరణహిత వాహనాలు ఉపయోగించాలని విజ్ఞప్తి చేశారు. ఒక్క స్మార్ట్ నగరాలతో దేశ అభివృద్ధి సాధ్యం కాదని, స్మార్ట్ గ్రామాలు అవసరం అని గడ్కరీ తెలిపారు. ఈ దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. హైదరాబాద్‌లో ఐటీతోపాటు ఫార్మా రంగం కూడా పెద్దదే. దేశంలోని ఎన్నో నగరాల నుంచి హైదరాబాద్‌కు వస్తుంటారు. అన్ని ప్రధాన నగరాలను హైదరాబాద్‌కు కనెక్ట్ చేసేలా జాతీయ రహదారులు అభివృద్ధి చేశాం. తెలంగాణ అభివృద్ధికి మోదీ నేతృత్వంలో మేమంతా కట్టు-బడి ఉన్నాం. ఇండోర్- హైదరాబాద్ కారిడార్ తెలంగాణ పనులు పూర్తి చేశాం. మహారాష్ట్రలో కూడా పనులు త్వరితగతిన పూర్తి చేస్తాం. ఈ కారిడార్ పూర్తయితే 20 గంటల ప్రయాణం 10 గంటల్లోనే చేయొచ్చు. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్డు పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటాం. హైదరాబాద్ - విజయవాడ 4 లైన్ల



రోడ్డును 6 లైన్లుగా మారుస్తాం. అంబర్‌పేట పైవంతెనను రూ.145 కోట్లతో, నాలుగు వరుసల్లో సుమారు 1.5 కి.మీ మేర నిర్మించగా.. చందానగర్ నుంచి బీహెచ్‌ఈఎల్ మీదుగా రామచంద్రాపురం వరకు రూ.176 కోట్లతో 1.6కి.మీ మేర బీహెచ్‌ఈఎల్ వంతెనను నిర్మించారు. నితిన్ గడ్కరీ కృషి వల్ల ఏ గ్రామానికి వెళ్లినా జాతీయ రహదారులు కనిపిస్తున్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఫలితంగా రోడ్డు ప్రమాదాలు, మరణాలు తగ్గాయన్నారు. అమెరికాను తలదన్నేలా భారత్‌లో జాతీయ రహదారులు ఉన్నాయి. నితిన్ గడ్కరీ దగ్గరకు ఏ పార్టీ ఎంపీ వెళ్లి అడిగినా కాదనకుండా ఇస్తారు. ఆయన్ను ఫ్లై ఓవర్ల మంత్రి అని కూడా పిలుస్తుంటారు. అంబర్‌పేట ÷-లఫ్లైఓవర్ ప్రారంభించుకున్నప్పటికీ సర్వీస్ రోడ్డు అసంపూర్తిగానే ఉంది. ఆరు ప్రాంతాల్లో భూసేకరణ పూర్తి కాకపోవడంతో సర్వీస్ రోడ్డు పూర్తి కాలేదు. రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ ఆయా ప్రాంతాల్లో భూసేకరణ పూర్తి చేయాలి' అని అన్నారు. నో అనే మాట గడ్కరీ నోటి నుంచి రాదని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఉప్పల్, కొంపల్లి కారిడార్‌లు వేగవంతం చేయాలని కేంద్రమంత్రిని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్, కరీంనగర్ హైవేను జాతీయ రహదారిగా ప్రకటించాలని కోరారు. ఇదిలావుంటే అంబర్‌పేట పైవంతెన ప్రారంభోత్సవ సమయంలో ఉద్రిక్తత చోటు- చేసుకుంది. కాంగ్రెస్, భాజపా శ్రేణుల మధ్య తోపులాట చోటు- చేసుకుంది. భాజపా నాయకులు మోదీ..మోదీ అంటూ నినాదాలు చేశారు. కాంగ్రెస్ నాయకులు పోటీగా నినాదాలు అందుకున్నారు. గడ్కరీ కాన్వాయ్‌ను కాంగ్రెస్ నేతలు అడ్డుకున్నారు. ఆందోళనకు దిగిన కాంగ్రెస్ నేతలను పోలీసులు చెదరగొట్టారు.

## ప్రధాని కార్యాలయానికి రాహుల్

మొదటిపేజీ తరువాయి..

మధ్య చర్చ జరిగినట్టు- సమాచారం. వీటితో పాటు పలు కీలక అంశాలు కూడా ఇరువురు నేతల మధ్య చర్చకు వచ్చినట్టు తెలుస్తోంది. సోమవారం సాయంత్రం రాహుల్ ప్రధాని కార్యాలయానికి వెళ్లారు. కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) కొత్త చీఫ్‌ని ఎంపిక చేసేందుకు నిర్వహించిన భేటీలో ఆయన పాల్గొన్నారు. ప్రధాని కార్యాలయంలో నిర్వహించిన ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన సీబీఐ డైరెక్టర్ నియామక కమిటీ- సమావేశానికి రాహుల్‌తో పాటు- సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా హాజరయ్యారు. ప్రస్తుత సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్ పదవీ కాలం మే 25న ముగియనున్న తరుణంలో కొత్త చీఫ్ ఎంపికపై చర్చించినట్లు- తెలుస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల నియామక కమిటీ-లో లోక్‌సభలో ప్రతిపక్ష నేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ సిఫారసు మేరకు కేంద్ర ప్రభుత్వం సీబీఐ డైరెక్టర్ నియామకాన్ని చేపడుతుంది.

## నక్సల్స్‌తో చర్చల ప్రసక్తే లేదు

మొదటిపేజీ తరువాయి..

ఎదురు ప్రశ్నించారు. కాంగ్రెస్ రెండు నాల్కల ధోరణి ప్రదర్శిస్తోంది. మావోయిస్టులు దశాబ్దాలుగా అమాయకులను కాల్చి చంపిన సంగతి గుర్తు లేదా?, మావోయిస్టుల సానుభూతి పరులు సాధించిందేంటని అన్నారు. వారిపై నిషేధం విధించింది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా అని అన్నారు. మావోయిస్టులు ఎవరున్నా తుపాకీ వీడి లొంగిపోవాల్సిందే.. జన జీవన స్రవంతిలో కలవాల్సిందే. పౌర హక్కుల సంఘం నేతలారా.. నక్సల్స్ నచ్చజెప్పండని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఇక తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది కులగణన కానేకాదన్నారు. కేవలం సర్వే మాత్రమే జరిగిందన్నారు. ఇక్కడ బీసీలకు తీవ్రమైన అన్యాయం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం చేసింది కులగణన కానేకాదన్నారు. ప్రతి ఇంటికి కచ్చితంగా వెళ్లి నిర్వహించేది కులగణన అని అన్నారు. జనగణన మాదిరిగానే మోదీ ప్రభుత్వం కులగణన చేస్తుందన్నారు. బీసీలకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దుతామన్నారు బండి సంజయ్.

## జాప్యమెందుకు?

మొదటిపేజీ తరువాయి..

ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. 2022లో ఝార్ఖండ్ హైకోర్టు తమ క్రిమినల్ అప్పీళ్లపై తీర్పు రిజర్వ్ చేసిందని, కానీ ప్రకటించలేదని నలుగురు జీవిత ఖైదీలు ఇటీవల సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌ను జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం సోమవారం ఉదయం విచారణ చేపట్టింది. ఈ పరిణామంపై తీవ్రమైన అసహనం వ్యక్తం చేసింది. ఆ అంశంపై కొన్ని మార్గదర్శకాలను చట్టబద్ధం చేస్తామని ఈ సందర్భంగా ధర్మాసనం వెల్లడించింది. "2025 జనవరి 31వ తేదీ లేదా అంతకుముందు వరకు తీర్పు రిజర్వ్ అయినప్పటికీ ప్రకటించని క్రిమినల్ కేసులతోపాటు ఇంకా తీర్పు కోసం వేచి ఉన్న అన్ని కేసులకు సంబంధించిన వివరాలను నివేదిక రూపంలో సమర్పించాలి. అందులో క్రిమినల్, సివిల్ విషయాలు విడిగా ఉండాలి. అది సింగిల్ లేదా డివిజన్ బెంచ్ అనే విషయం అయినా క్లారిటీగా ఉండాలి" అంటూ సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది.అయితే జార్ఖండ్ హైకోర్టు నివేదికను పరిశీలించిన తర్వాత సుప్రీంకోర్టు ఆ ఆదేశాలను జారీ చేసింది. 2022 జనవరి నుంచి 2024 డిసెంబర్ వరకు డివిజన్ బెంచ్ విచారించిన 56 క్రిమినల్ కేసుల్లో రిజర్వ్ అయినా తీర్పు ప్రకటించలేదని నివేదికలో హైకోర్టు పేర్కొంది. అంతకుముందు 11 క్రిమినల్ కేసుల్లో తీర్పు ప్రకటించలేదని తెలిపింది. దీంతో సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది.గతంలో కూడా సకాలంలో తీర్పులు ప్రకటించకపోవడంపై హైకోర్టులకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కొంతకాలం క్రితం, అనిల్ రాయ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ బిహార్ కేసులో జోక్యం చేసుకుంది.

## తెలంగాణలోని పలు ఉత్తర జిల్లాల్లో భూప్రకంపనలు

మొదటిపేజీ తరువాయి..

కదలడం, భూమి కొద్ది సెకన్ల పాటు కంపించడంతో ఏం జరుగుతుందో తెలియక భయంతో బయటకు పరుగులు తీశారు.ముఖ్యంగా కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ప్రకంపనల ప్రభావం ఎక్కువగా కనిపించింది. జిల్లాలోని చొప్పదండి, గంగాధర, రామడుగు మండలాల్లో భూమి కొన్ని క్షణాల పాటు తీవ్రంగా కంపించినట్లు స్థానికులు తెలిపారు. ఇళ్లు, భవనాలు కూడా కంపించాయని వారు చెప్పారు. కొందరు స్థానికులు రెండు సార్లు భూమి తీవ్రంగా కంపించిందని పేర్కొన్నారు. నిర్మల్ జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో కూడా భూప్రకంపనలు చోటు చేసుకున్నాయని సమాచారం. భూమి కంపించడంతో ప్రజలు ఉలిక్కిపడ్డారు.



## భారత్.. యుద్ధ సన్నాహాలు

మొదటిపేజీ తరువాయి..

లోటుపాట్లను గుర్తించడానికి ఈ డ్రిల్స్ ఉపయోగపడతాయి. ఒక వాస్తవ విపత్తు లేదా అత్యవసర పరిస్థితి నిజంగా వస్తే ఎలా వ్యవహరిస్తారో అలా వ్యవహరిస్తారు. భూకంపం వచ్చినట్లుగా ఊహించుకుని దానికి అనుగుణంగా చర్యలు తీసుకుంటారు. సాధారణంగా ఈ డ్రిల్‌లలో పోలీసులు, అగ్నిమాపక శాఖ, వైద్య సిబ్బంది, జాతీయ విపత్తు నిర్వహణ బృందాలు, రాష్ట్ర విపత్తు నిర్వహణ బృందాలు , స్థానిక పరిపాలన, స్వచ్ఛంద సంస్థలు, సాధారణ



పౌరులు పాల్గొంటారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలను సురక్షితంగా ఖాళీ చేయడం, గాయపడిన వారికి తక్షణ వైద్య సహాయం అందించడం. సమన్వయం , కమ్యూనికేషన్ వ్యవస్థలను పరీక్షించడం, ప్రజలలో విపత్తు సన్నద్ధతపై అవగాహన కల్పించడం, సంస్థల మధ్య సమన్వయ లోపాలను గుర్తించి, వాటిని సరిదిద్దడం వంటివి ఇందులో ఉంటాయి. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో 2025 ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత, భారత కాశ్మీర్‌లో సివిల్ డిఫెన్స్ డ్రిల్స్‌ను ఊహించారు, ఇవి ఉగ్రవాద దాడులకు సన్నద్ధతను పెంచడానికి ఉపయోగపడతాయి. ఢిల్లీ, గుజరాత్, మరియు ఈశాన్య రాష్ట్రాలలో మెగా సివిల్ మాక్ డ్రిల్స్ నిర్వహిస్తోంది. ఇప్పుడు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు.

## ప్రధాని మోడీకి పుతిన్ ఫోన్

మొదటిపేజీ తరువాయి..

మే 9న రష్యా విక్టరీ డేను నిర్వహించుకోనుంది. దీనిపై అధ్యక్షుడికి మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఈ ఏడాది రెండుదేశాల మధ్య వార్షిక సదస్సు భారత్‌లో నిర్వహించనున్నారు. అందుకోసం మన ప్రధాని ఆహ్వానం పలకగా.. పుతిన్ అంగీకరించారు. ఈ విషయాలను మన విదేశాంగ శాఖ వెల్లడించింది. ఇదిలావుంటే పహల్గాం ఉగ్రదాడితో భారత్–పాక్ సంబంధాలు భగ్గుమన్నాయి. అలాగే తదుపరి చర్యలపై కేంద్ర ప్రభుత్వం పలు కీలక భేటీలు నిర్వహిస్తోంది. ఈ సమయంలో ప్రధాని నరేంద్రమోదీతో రక్షణశాఖ కార్యదర్శి రాజేశ్ కుమార్ సింగ్ భేటీ– అయ్యారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ భేటీ– జరిగింది. ఉగ్రవాదులపై చర్యలు తీసుకునేందుకు త్రివిధ దళాలకు ఈ భేటీలో పూర్తి స్వేచ్ఛను ఇచ్చారు. లక్ష్యాలు, దాడి సమయం అవి నిర్ణయిస్తాయని అప్పుడు సీసీఎస్ వెల్లడించింది. ఇటీ–వల సన్నద్ధతలో భాగంగా యూపీలోని గంగా ఎక్స్‌ప్రెస్‌వేపై వాయుసేన యుద్ధ విమానాల ల్యాండిగ్, టేకాఫ్ విన్యాసాలను నిర్వహించింది. ఇక వరుసగా నౌకాదళాధిపతి అడ్మిరల్ దినేష్ కె.త్రిపాఠి, తర్వాత ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్.. మోదీతో భేటీ– అయ్యారు. ఈ క్రమంలో రక్షణశాఖ కార్యదర్శి సమావేశం కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఉగ్రదాడి తర్వాత భారత్ ఇప్పటివరకు సైనికంగా బదులివ్వకపోయినా.. పాకిస్థాన్‌ను అన్నివైపుల నుంచి దిగ్బంధిస్తోంది. సింధునది జలాలను అడ్డుకోవడం ద్వారా ఇప్పటికే పొరుగుదేశాన్ని ఉక్కిరిబిక్కిరి చేయగా తాజాగా.. బగలిహార్ జలాశయం నుంచి నీటి సరఫరాను భారత్ నిలిపివేసింది. విద్యుదుత్పత్తికి ఉద్దేశించిన ప్రాజెక్టు నుంచి నీరు వదలకపోవడం వల్ల పాక్‌లోని పంజాబ్ ప్రావిన్సుకు సాగునీరు నీరందడం లేదు.

## కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు రోడ్డు కనెక్టివిటీ

మొదటిపేజీ తరువాయి..

హైవేల విస్తరణ వల్ల రోడ్డు ప్రమదాలు తగ్గాయని.. సమయం తగ్గిందని అన్నారు.తెలంగాణలో హైవేల నిర్మాణ పనులకు...కేంద్రం రూ. 1.25 లక్షల కోట్లు– కేటాయించిందని తెలిపారు. క రోడ్డు, రైల్వే, విమాన కనెక్టివిటీ పెంచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. హైవేల విస్తీర్ణం 5 వేల కిలోమీటర్లు దాటిందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. గడ్కరీతో కలసి ఆయన కాగజ్‌నగర్ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాటల్‌ఆడుతూ.. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కనెక్టివిటీ–ని పెంచడం మోదీ సర్కార్ లక్ష్యమని అన్నారు. తెలంగాణలో జాతీయ రహదారుల విస్తీర్ణం 5వేల కి.మీ దాటిందని చెప్పారు. జాతీయ రహదారుల విస్తరణ వల్ల రోడ్డు ప్రమాదాలు, ప్రయాణ సమయం భారీగా తగ్గాయి. రోడ్డు, రైల్వే, విమాన కనెక్టివిటీ పెంచేందుకు కేంద్రం



అంకితభావంతో పనిచేస్తోంది. దేశవ్యాప్తంగా 7 –టె–క్స్–టైల్ పార్కులు మంజూరు చేస్తే తెలంగాణకు కూడా ఒకటి దక్కింది. రూ.6,330 కోట్లతో రామగుండంలో యూరియా ఉత్పత్తి పరిశ్రమను పునరుద్ధరించుకున్నాం. ఇచ్చిన హామీ ప్రకారం నిజామాబాద్ జిల్లాకు పసుపు బోర్డు మంజూరు చేశాం. ఆదిలాబాద్‌లో డిఫెన్స్ ఎయిర్‌పోర్టు ప్రారంభించేందుకు కేంద్రం సిద్ధమవుతోంది. దేశంలో 80 కోట్ల మంది పేదలకు ఉచితంగా రేషన్ బియ్యాన్ని మోదీ ప్రభుత్వం అందజేస్తోందని కిషన్‌రెడ్డి తెలిపారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు ఉంటాయని... అభివృద్ధి విషయంలో కాదని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. రాష్ట్రాలఅభివృద్ధితోనే దేశం అభివృద్ధి చెందుతుందని ప్రధాని మోదీ నమ్ముతారని అన్నారు. కేంద్రం, రాష్ట్రం కలిసి అభివృద్ధిలో ముందుకు సాగితేనే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. గత పదేళ్లలో తెలంగాణలో హైవేల విస్తీర్ణం 5,100 కి.మీ.కు చేరుకుందని ఆయన అన్నారు. మంత్రి కోమటిరెడ్డి బోళ మంత్రి..మనసులో ఏమి ఉంచుకోడు.. ఉన్నది ఉన్నట్లు మాట్లాడుతారని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. మహారాష్ట్ర బార్డర్ లో నేషనల్ హైవేకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన బండి సంజయ్. రూ. 3526 కోట్లతో 95 కిలోమీటర్ల మేర ఫోర్ లైన్స్ నిర్మాణం చేస్తున్నామని చెప్పారు. ఆదిలాబాద్ అనగానే వెనుబడిన అనే అపోహ ఉండేది కానీ.. ఆదిలాబాద్ లో రోడ్లను అభివృద్ధి చేశామన్నారు. అయితే ఆదిలాబాద్‌ను వెనకబడేశారని అన్నారు. గత పాలకులకు ఈ జిల్లాను పట్టించుకోలేదని అన్నారు. తెలంగాణ రాకముందు 2500కి.మీ రహదారులు హైవే ఉండేది. బీజేపీ అధికారంలోకి వచ్చాక 5100 కి.మీ నేషనల్ హైవేలు నిర్మించాం. దేశంలోని జాతీయరహదారుల కోసం లక్షా 20 వేల కోట్లు– కేటాయించాం. తెలంగాణకు కేంద్రం రూ. 12 లక్షల కోట్లు కేటాయించింది. రాష్ట్ర అభివృద్ధి కోసం కలిసి పనిచేయాలి. అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశం విశ్వ గురువు అవుతుంది. రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేసేందుకు కేంద్రం సిద్ధం. హైదరాబాద్ నుంచి కరీంనగర్ వెళ్లే రహదారులు సరిగా లేవు. రాజీవ్ రహదారిని జాతీయ రహదారిగా నిర్మించేందుకు కేంద్రం రెడీగా ఉంది. రాజీవ్ రహదారి నిర్మించిన కాంట్రాక్టర్ సమస్యను పరిష్కరించాలి. రాజీవ్ రహదారిని మంచిర్యాల వరకు పొడించాలని కోమటిరెడ్డిని కోరారు. నితిన్ గడ్కరీ ఎవరు ఏది అడిగినా ఇస్తారని బండి సంజయ్ అన్నారు.

## ప్రపంచ ఆర్థిక శక్తిగా ఎదుగుతున్న భారత్

మొదటిపేజీ తరువాయి..

ఇదే కాలంలో జపాన్ జీడీపీ 4,186.431 బిలియన్ డాలర్లుగా (సుమారు రూ. 347.9 లక్షల కోట్లు) ఉండొచ్చని పేర్కొంది. ఈ స్వల్ప తేడాతో భారత్, జపాన్‌ను అధిగమించి నాలుగో స్థానానికి ఎగబాకనుంది. ప్రస్తుతం (2024 వరకు) భారత్ ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. భారత్ ప్రస్థానం ఇక్కడితో ఆగదని, రానున్న సంవత్సరాల్లో జర్మనీని కూడా అధిగమించి ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా అవతరిస్తుందని ఐఎంఎఫ్ అంచనా వేసింది. 2028 నాటికి భారత జీడీపీ 5,584.476 బిలియన్ డాలర్లకు చేరుతుందని, అదే సమయంలో జర్మనీ జీడీపీ 5,251.928 బిలియన్ డాలర్లుగా ఉంటుందని లెక్కగట్టింది. అంతకు ముందే, అంటే 2027 నాటికి, భారత ఆర్థిక వ్యవస్థ 5 ట్రిలియన్ డాలర్ల (సుమారు 5,069.47 బిలియన్ డాలర్లు) మార్కును దాటుతుందని నివేదిక స్పష్టం చేసింది. ఇక ప్రపంచంలో అగ్రగామి ఆర్థిక వ్యవస్థల విషయానికొస్తే, 2025లో కూడా అమెరికా (30.5 ట్రిలియన్ డాలర్లు), చైనాలే (19.2 ట్రిలియన్ డాలర్లు) తొలి రెండు స్థానాల్లో కొనసాగుతాయని ఐఎంఎఫ్ పేర్కొంది. ఈ దశాబ్దం చివరి వరకు ఈ స్థానాల్లో పెద్దగా మార్పులు ఉండకపోవచ్చని అంచనా. ఇదిలా ఉండగా, ఐఎంఎఫ్ తన తాజా నివేదికలో 2025 సంవత్సరానికి భారత జీడీపీ వృద్ధి అంచనాను 6.2 శాతానికి స్వల్పంగా తగ్గించింది. జనవరిలో విడుదల చేసిన నివేదికలో ఈ అంచనా 6.5 శాతంగా ఉంది. పెరిగిన వాణిజ్య ఉద్రిక్తతలు, ప్రపంచ అనిశ్చితి కారణంగానే ఈ సవరణ చేసినట్లు ఐఎంఎఫ్ తెలిపింది. ముఖ్యంగా అమెరికా సుంకాల నిర్ణయాల వంటి అంశాలు ఈ అనిశ్చితికి కారణమవుతున్నాయని పేర్కొంది. అయినప్పటికీ, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రైవేట్ వినియోగం బలంగా ఉండటం భారత వృద్ధికి ఊతమిస్తుందని నివేదిక పేర్కొంది.మరోవైపు, గత 80 ఏళ్లుగా కొనసాగుతున్న ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో పెను మార్పులు చోటుచేసుకుంటున్నాయని, ప్రపంచం ఓ కొత్త శకంలోకి అడుగుపెడుతోందని ఐఎంఎఫ్ తన నివేదికలో హెచ్చరించడం గమనార్హం. ఈ మారుతున్న క్రమంలో భారత్ కీలక ఆర్థిక శక్తిగా ఎదగడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## ఉద్యోగ సంఘాలతో చర్చలేవీ?

మొదటిపేజీ తరువాయి..

ఉద్యోగ సంఘం అధ్యక్షుడు జగదీశ్వర్ మాట్లాడుతూ.. ఉద్యోగ సంఘాలకు ఎన్నో సమస్యలు ఉన్నాయి., సీఎం రేవంత్ రెడ్డి చర్చకు రావాలని పిలిచారు.. కానీ మంత్రులు మాత్రం చర్చకు సమయం కేటాయించడం లేదని అన్నారు. గత ప్రభుత్వం విజ్ఞప్తులకు స్పందించకపోవడం వాస్తవమే. ఆర్థిక సమస్యలు పక్కన పెట్టినప్పటికీ, విధానపరమైన నిర్ణయం తీసుకోవాలి. మేము సమరం కాదు, ఉద్యమం చేస్తున్నాం. మంత్రుల కోసం గంటల తరబడి ఎదురుచూస్తున్నాం. అడగొద్దు అంటే అడగం. మేమే కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకువచ్చాం అని ఆయన పేర్కొన్నారు. ప్రధాన కార్యదర్శి ముజీబ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి అంటే గౌరవం. మీరు తండ్రి పాత్రలో ఉన్నారు. మీరు ఇచ్చిన గంట సమయం మాకు విలువైనది. కానీ, మిగిలిన మంత్రులు మాత్రం మాట్లాడటం లేదు. ప్రజలపై యుద్ధం చేయాలని మేము కోరడం లేదు. సబ్ కమిటీ– అనే మీ ఏర్పాటు– చేసిన బృందం అసలు మాట్లాడటానికి ముందుకు రావడంలేదు. సీఎం చెప్పినట్లే, కొంతమంది సంఘాల నేతలు ప్రభుత్వంతో కుమ్మక్కు అయ్యారు. వాళ్లు ఇప్పుడు ఎక్కడ ఉన్నారో చూడండి. ప్రభుత్వానికి డబ్బుల్లేవన్న విషయాన్ని మేము అర్థం చేసుకోగలం. కానీ, మాతో మాట్లాడి సమస్య పరిష్కారం చేయండి. కోట్ల రూపాయలు అడగడం లేదని ఆయన అన్నారు. మొత్తంగా ఉద్యోగ సంఘాలు ప్రభుత్వంపై తమ అంచనాలను స్పష్టంగా తెలియజేస్తూ సత్వర చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. ఆర్టీసీ కార్మికులు సమ్మెకు పిలుపు నిచ్చిన నేపథ్యంలో సోమవారం వారు కవాతు నిర్వహించారు. అందులోభాగంగా హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్డు వద్దనున్న బస్ భవన్‌ను తెలంగాణ ఆర్టీసీ కార్మికులు సోమవారం ముట్టడించారు. దీంతో బస్ భవన్ వద్ద ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. మరోవైపు సమ్మె యధా విధిగా కొనసాగుతోందని ఆర్టీసీ జేఏసీ ఈ సందర్భంగా ప్రకటించింది. సమ్మె నేపథ్యంలో తమతో చర్చలకు ఆర్టీసీ యాజమాన్యం పిలవకపోవడంపై జేఏసీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం అర్థరాత్రి నుంచి బస్సులు ఎక్కడివక్కడ నిలిచిపోతాయని చెప్పారు. తమ సమ్మెకు సహకరించాలని ఈ సందర్భంగా ప్రజలకు వారు విజ్ఞప్తి చేశారు. మే 7వ తేదీ నుంచి తాము తలపెట్టిన సమ్మె యధా విధిగా కొనసాగుతుందని జేఏసీ నేతలు స్పష్టం చేశారు. కార్మికుల కవాతు నేపథ్యంలో ఆర్టీసీ క్రాస్ రోడ్డు పరిసర ప్రాంతాల్లో పోలీసులు భారీగా మోహరించారు. మరోవైపు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.. ఆదివారం ఆర్టీసీ కార్మిక నేతలతో సమావేశమయ్యారు.




సమ్మెను ఉప సంహరించుకోవాలని వారికి ఆయన సూచించారు. ఆర్టీసీ సంస్థ ఇప్పుడే లాభాల బాట పడుతోందని వారికి వివరించారు. అంతేకాకుండా.. రేవంత్ రెడ్డి సర్కార్ కొలువు తీరిన అనంతరం ఆర్టీసీ కార్మికుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం చేపట్టిన వివరాలను వారికి ఆయన సోదాహరణగా వివరించారు. అయితే ఆర్టీసీ జేఏసీ నేతలు మాత్రం తమ సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకోమని స్పష్టం చేశారు. ఆ క్రమంలో ఆర్టీసీ కార్మికులు సోమవారం కవాతు నిర్వహించారు. అనంతరం ఆర్టీసీ ముఖ్య కార్యాలయం బస్ భవన్‌ను వారు ముట్టడించారు. దీంతో స్థానికంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకున్నాయి. మే 7వ తేదీ నుంచి తాము సమ్మెకు వెళ్తున్నట్లు– తెలంగాణ ఆర్టీసీ జేఏసీ ప్రకటించిన సంగతి తెలిసిందే. అందులోభాగంగా ఏప్రిల్ 27వ తేదీన అందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆర్టీసీ జేఏసీ విడుదల చేసింది. మేడే స్ఫూర్తితో తాము ఈ సమ్మెకు సిద్దమయ్యామంది.




## రూపాయి అప్పుకూడా పుట్టని పరిస్థితి

మొదటిపేజీ తరువాయి..

జీతాలు ఇస్తున్నందుకా?. కొన్ని రాజకీయ పార్టీలు మాపై ఆరోపణలు చేస్తున్నాయి. ఉచిత విద్యుత్ పేరుతో విద్యుత్ బకాయిలు పెట్టి వెళ్లారు. ప్రభుత్వం అంటే మేం ఒక్కరమే కాదు.. మనమంతా కలిస్తేనే ప్రభుత్వం. మనం పాలకులం కాదు.. సేవకులం. ఆర్థిక ఇబ్బందుల్లో ఉంటే సహకరించాల్సిన ఉద్యోగ సంఘాలే సమరం అంటున్నాయి. ప్రజలు కష్టాల్లో ఉంటే అండగా ఉండాల్సిన బాధ్యత ఉద్యోగ సంఘాలపై లేదా.. సమస్య ఉంటే చర్చించుకుందాని ఉద్యోగ సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నా అని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని రాజకీయ పార్టీలు కుట్ర చేస్తున్నాయి. వారి కుట్రలో ఉద్యోగ సంఘాలు పావులుగా మారొద్దన్నారు. కొత్త కోరికలతో ధర్నాలు చేస్తే ఉన్న వ్యవస్థ కుప్పకూలుతుంది. ఉద్యోగ సంఘాలు బాధ్యత మరిస్తే సమాజం సహించదు. అప్పులు పుట్టినా ఏదైనా చేయొచ్చు. కానీ, ఎక్కడా అప్పు పుట్టట్లేదు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతింది.. స్వీయ నియంత్రణే పరిష్కారం. ప్రభుత్వం మన కుటుంబం.. కుటుంబం పరువును బజారున పడేయొద్దు. ఇప్పుడు కావాల్సింది సమరం కాదు.. సమయస్ఫూర్తి, సంయమనం. తెలంగాణను మళ్లీ కోతుల గుంపునకు అప్పగించొద్దు. నాతో కలిసి రండి.. తెలంగాణను అభివృద్ధి పథంలో తీసుకెళ్దామని రేవంత్‌రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం హయాం లో సమయానికి జీతాలు రాకున్న నోరు విప్పలేదు.. ఇప్పుడు వాళ్ల అడగకముందే జీతాలు ఇస్తోన్న సమరం చేస్తామంటున్నారని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని కొన్ని రాజకీయ పార్టీలు కుట్ర చేస్తున్నాయని.. రాజకీయ పార్టీల కుట్రలో ఉద్యోగ సంఘాలు పావులుగా మారొద్దని సూచించారు. రాష్ట్రం పూర్తిగా దివాలా తీసిన స్థితిలో ఉందని.. ఒక్కరూపాయి కూడా అప్పు పుట్టడం లేదని.. బ్యాంకులకు వెళితే దొంగలను చూసినట్లు– చూస్తున్నారని అన్నారు. అణాపైసా చిక్కడం లేదని.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని చెప్పినా ఎవరూ నమ్మడం లేదన్నారు. కనీసం గ్రామాల్లో రోడ్లు వేయాలనే పరిస్థితి నెలకొందని.. స్వీయ నియంత్రణ మాత్రమే దీనికి పరిష్కారమని తెలిపారు. సరిహద్దుల్లో సైనికుల్లా తెలంగాణ పోలీసులు రాష్ట్రంలో శాంతిభద్రతలను పరిరక్షిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయి కాబట్టే.. తెలంగాణ రాష్ట్రం ప్రపంచస్థాయి పెట్టు–బడులను ఆకర్షించగలుగుతోందన్నారు. విధినిర్వహణలో చనిపోయిన పోలీసుల కుటు–ంబాలకు భరోసా ఇస్తున్నామని చెప్పారు. విధినిర్వహణలో మరణించిన ఐపీఎస్‌ల కుటుంబాలకు రూ.2 కోట్లు–, అదనపు ఎస్పీ, ఎస్పీ కుటుంబాలకు రూ. కోటిన్నర ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు. నేరం జరగకుండా నియంత్రించే బాధ్యత పోలీసులపై ఉందని చెప్పారు.

## హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో వర్షం

హైదరాబాద్,మే5(సాక్ష్యం): హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తోంది. పంజాగుట్ట, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, దిల్‌సుఖ్ నగర్, ఎల్‌బీనగర్, సుష్మా, భాగ్యలత, హయత్‌నగర్, పెద్ద అంబర్ పేట్ వంటి ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. సికింద్రాబాద్, అబిడ్స్, కోఠి, బషీర్ బాగ్, పంజాగుట్ట, ఎమ్మెల్యే కాలనీ, కృష్ణానగర్‌లో కుండపోత వర్షం కురుస్తోంది.దీంతో నగర వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. దీని కారణంగా రోడ్లపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కొన్ని చోట్ల విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. క్రికెట్ మ్యాచ్ కోసం ఫ్యామిలీతో బయటికి వచ్చినవారు వర్షంలో ఇబ్బంది పడుతున్నారు. మరికొంత మంది ప్రజలు రోజు మొత్తం వేడికి ఉపశమనంగా ఈ వర్షాన్ని ఆస్వాదిస్తున్నారు.తెలంగాణ అభివృద్ధి ప్రణాళిక సంఘం విడుదల చేసిన నివేదిక ప్రకారం, రాష్ట్ర వ్యాప్తంగా వర్షం కురిసిన టాప్ 3 ప్రాంతాలను వరుసగా చూస్తే, కరీంనగర్‌లో 39.0 మిల్లీమీటర్ల, సిద్దిపేటలో 30.03 మిల్లీమీటర్లు, హైదరాబాద్‌లో 28.0 మిల్లీమీటర్ల వర్షం కురిసింది.



## మిస్‌వరల్డ్ పోటీలకు కట్టుదిట్టమైన భద్రత

మొదటిపేజీ తరువాయి..

లోటుపాట్లు లేకుండా వారికి ఆతిథ్యమివ్వాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.మే 10వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జరిగే ప్రపంచస్థాయి పోటీల నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు– చేయాలని పోలీసు అధికారులను అప్రమత్తం చేశారు. తెలంగాణ ఖ్యాతిని విశ్వమంతటా పరిచయం చేసేందుకు ఉపయోగపడే మిస్ వరల్డ్ 2025 వేడుకలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని అన్నారు. పోటీదారులతో పాటు దేశ విదేశాల నుంచి ఈవెంట్ కవరేజీకి దాదాపు 3000 మంది మీడియా ప్రతినిధులు హాజరవుతారని అన్నారు. వివిధ దేశాల నుంచి పోటీలకు వచ్చే వారిని తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలతో స్వాగతించాలని, పోటీలు పూర్తయ్యేంత వరకు ఎక్కడా చిన్న పొరపాటు లేకుండా ఏర్పాట్లు ఉండాలని ముఖ్యమంత్రి అధికారులను హెచ్చరించారు. పర్యాటక శాఖతో పాటు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని, అధికారులు అంతా సమర్థంగా తమకు అప్పగించిన బాధ్యతలు నిర్వహించాలని ఆదేశించారు. మిస్ వరల్డ్ 2025 ఏర్పాట్లపై సోమవారం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. సీఎంతో పాటు మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, డీజీపీ జితేందర్, సిటీ– పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, రాచకొండ పోలీస్ కమిషనర్ జి.సుధీర్ బాబు, ఏడీజీపీ స్టీఫెన్ రవీంద్రతో పాటు అన్ని విభాగాల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మే 10 నుంచి 31వ తేదీ వరకు వరుసగా జరిగే కార్యక్రమాల షెడ్యూలుకు అనుగుణంగా భద్రతా ఏర్పాట్లు– చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ప్రతి కార్యక్రమానికి ఒక నోడల్ ఆఫీసర్ ను నియమించాలని సూచించారు. మే 10వ తేదీన సాయంత్రం హైదరాబాద్ లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్ ప్రారంభోత్సవం నుంచి 31వ తేదీన జరిగే గ్రాండ్ ఫినాలే వరకు ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. హైదరాబాద్ లోని చార్మినార్, లాడ్ బజార్‌తో పాటు– తెలంగాణ తల్లి, సెక్రెటేరియట్ తోపాటు– రాష్ట్రంలోని పలు పర్యాటక ప్రాంతాలను మిస్ వరల్డ్ పోటీదారులు సందర్శించనున్న నేపథ్యంలో అవసరమైన రవాణా, వసతులు కల్పించాలన్నారు. అక్కడ భద్రత కట్టు–దిట్టంగా ఉండేలా చూసుకోవాలన్నారు. అనుకోని అవాంఛనీయ పరిస్థితులు తలెత్తినా వాటిని అధిగమించే ప్రత్యామ్నాయ ప్రణాళికలను అధికారులు రూపొందించుకోవాలని ఆదేశించారు. మహిళా సాధికారతను చాటిచెప్పేలా రాష్ట్రంలో ఐకేపీ మహిళలు నిర్వహిస్తున్న డ్వాక్రా బజార్ సందర్శనతో పాటు, ఉప్పల్ స్టేడియంలో ఐపీఎల్ సెమీఫైనల్స్ తిలకించేందుకు అవసరమైన ఏర్పాట్లు– చేయాలన్నారు. హైదరాబాద్ లో మిస్ వరల్డ్ కార్యక్రమాలు జరిగే ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు, విద్యుత్తు అంతరాయం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాతావరణ సూచనలకు అనుగుణంగా తగిన ముందస్తు ఏర్పాట్లు– చేసుకోవాలని, ఈదురు గాలులు, వర్షాలు వచ్చినా గ్రేటర్ సిటీ– పరిధిలో ఇబ్బందులు తలెత్తకుండా జీహెచ్‌ఎంసీతో పాటు– హైడ్రా విభాగాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మిస్ వరల్డ్ కు వచ్చే విదేశీ అతిథులు బస చేసే హోటళ్లతో పాటు– గచ్చిబౌలి స్టేడియం, చార్మినార్, లాడ్ బజార్, చౌమహల్లా ప్యాలెస్, సెక్రెటేరియట్ పరిసర ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలోని ప్రజా ప్రతినిధులతో పాటు– వివిధ రంగాల్లో ప్రముఖులను ప్రభుత్వం తరపున మిస్ వరల్డ్ 2025 ప్రారంభోత్సవానికి ఆహ్వానించాలని సూచించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ గురుకులాలు, బీసీ, ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూళ్లు, మోడల్ స్కూళ్లు, కస్తూరిబా పాఠశాలలకు చెందిన విద్యార్థులను కూడా ఒకరోజు మిస్ వరల్డ్ వేడుకలు చూపించాలని ముఖ్యమంత్రి చెప్పారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు– చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వేడుకలు జరిగే రోజుల్లో హైదరాబాద్ అంతటా మిస్ వరల్డ్ సందడి కనిపించేలా తోరణాలు, లైటింగ్, హోర్డింగ్ లతో పాటు– సిటీ–లోని ముఖ్యమైన జంక్షన్లు, చారిత్రక ప్రదేశాలను అందంగా అలంకరించాలని అన్నారు. అయితే ఒక ఉత్సాహభరితమైన సాంస్కృతిక ప్రదర్శనలో భాగస్వాములు అవుతున్న మిస్ వరల్డ్ – 2025 గ్రూప్ –2 పోటీదారులు మే 15న ప్రపంచ ప్రఖ్యాత చేనేత గ్రామం పోచంపల్లిని సందర్శించనున్నట్లు పర్యాటక విభాగం అధికారులు తెలిపారు. ఈ ప్రత్యేక కార్యక్రమం భారతదేశంలోని అత్యంత ప్రసిద్ధ వస్త్ర సంప్రదాయాలలో ఒకటైన పోచంపల్లి ఇక్కత్ పై ప్రపంచ దృష్టిని ఆకర్షించనుంది. తెలంగాణలోని యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్న పోచంపల్లి, దాని సంక్లిష్టమైన ఇక్కత్ నేత పద్ధతులకు అంతర్జాతీయంగా ప్రశంసలు అందుకుంది. పోచంపల్లిని యునెస్కో ప్రపంచంలోని ఉత్తమ పర్యాటక గ్రామంగా గుర్తించింది. ఇది చేతిపనులు, సంస్కృతి, వారసత్వానికి సజీవ మ్యూజియం. మిస్ వరల్డ్ పోటీదారులు ఇక్కత్ సాంప్రదాయ టైఅండ్–డై ప్రక్రియను పరిశీలిస్తారు. నిష్ణాతులైన నేత కార్మికులతో సంభాషిస్తారు. అలాగే హైదరాబాద్ నిజాంలు ఒకప్పుడు అభిమానించిన డబుల్ ఇకాట్ కళాఖండం అయిన ఐకానిక్ టెలియా రుమల్ తయారీని చూస్తారు. ఆచార్య వినోబా భావే నేతృత్వంలోని భూదాన్ ఉద్యమంలో చారిత్రాత్మక పాత్ర పోషించిన ఈ గ్రామం వస్త్ర కళాత్మకత, సామాజిక–సాంస్కృతిక వారసత్వం అరుదైన మిశ్రమాన్ని అందిస్తుంది. మిస్ వరల్డ్ వేదిక అపూర్వమైన అంతర్జాతీయ దృశ్యమానతను అందిస్తున్నందున, ఈ ప్రతిష్టాత్మక సందర్శన తెలంగాణ రాష్ట్ర గొప్ప చేనేత వారసత్వాన్ని ప్రపంచ పటంలో ఉంచుతుంది. పోచంపల్లి శక్తివంతమైన నేత, గ్రామీణ హస్తకళ ఇంకా సాంస్కృతిక లోతును ప్రదర్శించడం ద్వారా, ఈ కార్యక్రమం ప్రపంచవ్యాప్తంగా ఉన్న చేనేత అభిమానులకు భారతదేశ జీవన సంప్రదాయాల శక్తివంతమైన వేడుకగా మారుతుంది. ఈ నెల చివర్లో హైదరాబాద్‌లో జరిగే మిస్ వరల్డ్ గ్రాండ్ ఫినాలే కోసం అంచనాలు పెరుగుతున్న కొద్దీ, పోచంపల్లి సందర్శన ఒక హైలైట్‌గా ఉండనుంది. దీనితో చేనేత వారసత్వాన్ని, మగ్గం తెలంగాణ కథను ప్రపంచానికి తెలియజేస్తుంది. పోటీల్లో పాల్గొనేందుకు వివిధ దేశాలకు చెందిన కంటెస్టెంట్స్ హైదరాబాద్ చేరుకుంటున్నారు. సోమవారం పోర్చుగల్, ఘనా, ఐర్లాండ్ దేశాలకు చెందిన ప్రతినిధులు శంషాబాద్ చేరుకున్నారు. వీరికి పూర్తి సంప్రదాయ లాంఛనాలతో పర్యాటక శాఖ స్వాగతం పలికింది. స్వాగత సత్కారాలతో పాటు–, భద్రత, వసతికి సంబంధించిన అన్ని ఏర్పాట్లను చేస్తున్నారు. పోర్చుగల్ కు చెందిన మారియా అమెలియా ఆంటోనియో, ఘనా నుంచి జుట్టా అమా పోకుహా అడ్డో, ఐర్లాండ్ కు చెందిన జాస్మిన్ జెర్వార్డ్ లు హైదరాబాద్ చేరుకున్నారు. ఇప్పటికే,మిస్ సౌత్ ఆఫ్రికా జోయలైజ్ జన్సెన్ వాన్ రెన్స్ బర్గ్ , మిస్ బ్రెజిల్ జెస్సికా స్కేన్డిర్రియుజ్జ్ పెడ్రోసో, మిస్ వరల్డ్ సీఈవో, చైర్ పర్సన్ జూలియా ఈవెలిన్ మోర్లి, మిస్ కెనడా మిస్ ఎమ్మా దయన్నా క్యాథరీన్ మొర్రిసన్ లు ఇప్పటికే చేరుకున్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా / बैंक ऑफ़ बड़ौदा / Bank of Baroda

చంచల్‌గూడ బ్రాంచ్,
16-47-77/3, అమీర్ మంజిల్,
చంచల్‌గూడ,
హైదరాబాద్-500024

**లాకర్ బ్రేక్ ఓపెన్**

**హైదరాబాద్‌లోని బ్యాంక్ ఆఫ్ బరోడా చంచల్‌గూడ బ్రాంచ్‌లో** అద్దెకు లాకర్లను తీసుకొని ఒప్పందాన్ని ఉల్లంఘించిన మా విలువైన ప్యాట్రన్స్ సమాచారం. RBI/బ్యాంక్ మార్గదర్శకాల ప్రకారం అద్దెదారులకు వారి రికార్డ్ చేసిన చిరునామాలలో పంపిన నోటీసులు డెలివరీ కాకుండా తిరిగి ఇవ్వబడ్డాయి, వ్యక్తి/చిరునామా కనుగొనబడలేదు లేదా వెళ్లిపోయారు. లాకర్ హోల్డర్‌లను వారి ప్రస్తుత స్థలంలో వ్యక్తిగతంగా సంప్రదించడానికి చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. అందువల్ల, ప్రత్యామ్నాయం లేనందున, 3 నెలల వ్యవధిలో బ్రాంచ్‌ను సంప్రదించడానికి మరియు బకాయిలను క్లియర్ చేయడానికి క్రింద పేర్కొన్న వ్యక్తులందరికీ నోటీసు ఇవ్వబడింది, అలా చేయకపోతే బ్యాంక్ **21-08-2025న ఉదయం 11 గంటలకు** వారి ఖర్చు, రిస్క్ మరియు బాధ్యతతో లాకర్లను బ్రేక్ చేయడానికి ముందుకు సాగుతుంది మరియు బాకీ ఉన్న అద్దె ఖర్చు మరియు ఇతర ఛార్జీల రికవరీ కోసం బ్యాంక్ తన హక్కును వినియోగించుకుంటుంది.

| లాకర్ హోల్డర్ పేరు | లాకర్ టైప్ | కొత్త లాకర్ నం. | బకాయి అమౌంట్ (రూ.) |
|---|---|---|---|
| అహ్మద్ సయీద్ ఖాన్ | A | 1938AX0232 | రూ.13,216/- |
| సయీద ఇశ్రత్‌సిరాజ్ | A | 1938AX0039 | రూ.13,452/- |
| మహ్మద్ మజ్‌హర్ హైదర్ | A | 1938AX0043 | రూ.13,452/- |
| ఫరీహ ఖటూన్ | A | 1938AX0156 | రూ.13,452/- |
| సయ్యద్ జలాలుద్దీన్ | A | 1938AX0193 | రూ.13,452/- |
| సుల్తానా సభా మెహ్దీ | A | 1938AX0201 | రూ.13,452/- |
| సయ్యద్ అలీ అహ్మద్ | F | 1938FX0004 | రూ. 46,256/- |
| మెహర్ ఖాటూన్ | A | 1938FX0320 | రూ.13,452/- |

బ్రాంచ్ మేనేజర్,
చంచల్‌గూడ బ్రాంచ్, హైదరాబాద్

## రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకపోవడం బాధాకరం

### అక్రమంగా రిటైర్మెంట్ బెనిఫిట్స్ పొందిన వారి నుండి రికవరీ చేయాలి.

### ప్రభుత్వం సీనియారిటీ ప్రకారం రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించాలి.

### పైరవీలతో రిటైర్మెంట్ బెనిఫిట్స్ మంజూరు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలి..

కోదాడ మే 5 (సాక్ష్యం)

ఉద్యోగ విరమణ పొంది ఏడాది కాలం పూర్తి అయిన నేటి వరకు ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్స్ మంజూరు చేయకపోవడం బాధాకరమని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి చుండూరు ప్రసాదరావు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం కోదాడ ఎస్ టి ఓ కార్యాలయం ఆవరణము నందు నిరసన తెలిపి అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉద్యోగ విరమణ చేసి





కుటుంబ బాధ్యతలు, అనారోగ్యాలతో బాధపడుతున్న రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ రాక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. కాగా ఏడాది కాలం నుంచి బెనిఫిట్స్ కోసం ఎదురుచూస్తున్న వారికి మంజూరు చేయకుండా ఇటీవల రిటైర్డ్ అయిన ఉపాధ్యాయ సంఘ నాయకులమని చెప్పుకునే వారు మరికొందరు దొడ్డి దారిన పైరవీల ద్వారా బెనిఫిట్స్ అన్ని మంజూరు చేయించుకున్నారని ఆరోపించారు. అక్రమంగా బెనిఫిట్స్ మంజూరు చేసిన అధికారులను ఈ కుబేర్ నుండి బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. పైరవీల ద్వారా అక్రమంగా లబ్ధి పొందిన వారి నుండి రికవరీ చేసి సీనియారిటీ ప్రాతిపదికన బెనిఫిట్స్ అందించాలని సంఘ పక్షాన ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఎస్ టి ఓ కు వినతిపత్రాన్ని అందించారు. ఈ సమావేశంలో టాప్రా సంఘం కోదాడ డివిజన్ అధ్యక్షులు శివరామయ్య, రిటైర్డ్ ఉద్యోగులు గోవిందరావు, మేకల సుధాకర్ రావు, తెల్లాకుల నాగేశ్వరరావు, కే గోపి,సిరంగి నరసింహారావు, కే కృష్ణవేణి, టి పి టి ఎఫ్ జిల్లా నాయకులు భిక్షం తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లకు వాహనాలు ఇవ్వటం చట్టరీత్యా నేరం

### పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దు తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి

### పట్టణ సిఐ శివశంకర్

కోదాడ మే 5 (సాక్షం)

మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారి తల్లిదండ్రులపై, వాహన యజమానులపై చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని కోదాడ పట్టణ సీఐ శివశంకర్ సూచించారు. సోమవారం కోదాడ పట్టణంలోని





ఖమ్మం క్రాస్ రోడ్, రంగా థియేటర్ సెంటర్ వద్ద మైనర్లకు వాహనాలు ఇస్తే జరిగే ప్రమాదాలు బాధ్యులు అనే అంశంపై వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...మైనర్ బాలికలు, బాలురలకు వాహనాలు ఇవ్వడం నేరమన్నారు..మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వరాదని, ఏదైనా ప్రమాదాలు జరిగితే అందుకు వారే బాధ్యులవుతారని చెప్పారు. రహదారి భద్రతలో భాగంగా స్పెషల్ డ్రైవ్ చేపట్టి ప్రమాదాలను నియంత్రించడమే లక్ష్యమన్నారు. స్పెషల్ డ్రైవర్ లో 16 వాహనాలు పట్టుకున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు 18 ఏళ్లు నిండనీ పిల్లలకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్య నేరమన్నారు. 18 ఏళ్లు నిండి, డ్రైవింగ్ లైసెన్స్ పొందిన తర్వాత మాత్రమే వాహనాలు నడపాలనీ తెలిపారు. పిల్లల పట్ల ఇష్టాలు ఉంటే వారికి వాహనాలు ఇవ్వకుండా... చదువులో మెరుగ్గా రాణించే విధంగా మోటివేషన్ చేయాలని అన్నారు. ఇప్పటికే మైనర్ల డ్రైవింగ్ పై దృష్టి సారించామని అన్నారు. భవిష్యత్లో మరింత కఠినతరం చేస్తామనీ, తల్లిదండ్రులు గమనించి పోలీసు వారికి సహకరించి మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లో ఎవరూ కూడా వాహనాలు ఇవ్వద్దని చెప్పారు.వాహనాలను స్టేషన్లో ఉంచి శనివారం రోజున తల్లిదండ్రులను పిలిపించి వారి కౌన్సిలింగ్ ఇచ్చి చట్టపరమైన చర్యలుతీసుకుంటామన్నారు.కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ సుధీర్ కుమార్, ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్, పోలీస్ సిబ్బంది వాహన చోదుకులు ఉన్నారు.

## ధర్మకంచ జడ్పీ బాలుర హై స్కూల్ లో 10వ తరగతిలో ప్రతిభను చాటిన విద్యార్థులకు ఘన సన్మానం

జనగామ జిల్లా బ్యూరో, సాక్ష్యం న్యూస్:

జనగామ పట్టణంలో ధర్మకంచ జెడ్పి బాలుర హైస్కూల్లో సోమవారం రోజున 2024 2025 గాను పదో



తరగతిలో మొత్తము 53 మంది విద్యార్థులకు గాను 52 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనందున వీరిలో 500 మార్కులు పైగా 12 మంది విద్యార్థులు తెచ్చుకున్నందుకు గాను వారిలో ఉత్తమంగా 575 మార్కులతో ర్యాంకు సాధించిన అవదూత దీక్షిత అనే విద్యార్థిని మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మేడ శ్రీనివాస్ గారు శాలువాతో సత్కరించి వారి తల్లిదండ్రులను తోటి విద్యార్థుల తల్లి తండ్రులను స్కూల్ యాజమాన్యం గార్లను రాబోయే రోజుల్లో పై చదువులు ఉన్నతంగా చదువుకుంటూ తన ప్రతిభను చాటుకోవాలని కోరుతున్నారు. స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్లో ప్రిన్సిపల్ శ్రీనివాస్ అధ్యక్షత వహించగా జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశానుసారం మేరకు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మున్సిపల్ కౌన్సిలర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఇన్చార్జ్ మేడ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ఈ ధర్మకంచ ప్రాంతంలో ఉన్నటువంటి జిల్లా పరిషత్ బాలుర హై స్కూల్లో ఇంత మంచి మార్కులతో ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందిస్తూ వారందరినీ శాలువాతో సత్కరించి స్వీట్స్ పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యాజ్ఞానం అందించిన ఉపాధ్యాయులను అభినందిస్తూ జిల్లా పరిషత్ బాలుర హై స్కూల్ లను రాష్ట్రంలోనే గుర్తింపు తెచ్చే విధంగా పనిచేయాలని వారి సంకల్పంలో రానున్న రోజుల్లో స్కూల్ అభివృద్ధిలో భాగస్వాములై ముందుకు నడుస్తామని అన్నారు. ఇంకా వారు మాట్లాడుతూ ఈనాడు రాష్ట్ర ప్రభుత్వము ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ఎంతగానో కృషి చేస్తుందని భావితరానికి ఈ విద్యార్థులే దేశ పౌరులని విద్యార్థుల ప్రతిభను గుర్తు చేస్తూ వారి వారి అభివృద్ధికి దోహదం చేస్తుందని వారు అన్నారు. ఈ 2025లో పదో తరగతిలో ఉత్తీర్ణమి సాధించిన విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ రానున్న రోజుల్లో పాఠశాల అభివృద్ధికై ఈ ప్రాంత బిడ్డలుగా పాటుపడతామనివారు అన్నారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎనగందుల బిక్షపతి , బొంకూరి





మిద్దెపాక స్టాలిన్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగపల్లి శ్యామ్, గొర్రె ఉమేష్ , తోట జాన్ , కందుల రవి , చింతల సాయి , దుస్సా నరేష్ , రాకేష్ , జాలిగం శివ , కరుణాకర్ , ఎర్ర పరమేష్ , కందుల నరేష్ , పులి శ్రావణ్ 'పల్లె శ్రీనాథ్ , మరియు తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటుచేయాలి

### సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సాగర్

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ):

రంగశాపేట వరంగల్ సిమెంట్ అండ్ ఐరన్ షాప్స్ యాజమాన్యం పక్షాన సిఐటియు ఆధ్వర్యంలో మే 20న దేశవ్యాప్త జరిగే సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని సిమెంట్ అండ్ ఐరన్ షాప్స్ యజమాని అసోసియేషన్ వేణు కు సమ్మె నోటీసులను అందజేశారు.

ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం సాగర్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి కార్మిక హక్కులను హరించి వేస్తుందన్నారు. 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా ముందుకు తీసుకొచ్చి యాజమాన్లకు పెట్టుబడుదారులకు అనుకూలంగా చట్టాలను తయారు చేసే విధానం కొనసాగుతోందని విమర్శించారు. కార్మిక వర్గం ఎంతో పోరాడి ప్రాణ త్యాగాలను చేసి హక్కులను సాధించుకుంటే వాటిని తుంగలో తొక్కి కొత్త లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మిక వర్గా న్ని బానిసత్వంలోకి నెట్టేస్తుందని అన్నారు. రంగశాయిపేట ప్రాంతంలో వివిధ షాపులలో పనిచేస్తున్న హమాలీ కార్మికులు అతి తక్కువ వేతనాలు తీసుకొని పనిచేస్తున్నారన్నారు. బోనసు ఈఎస్ఐ పిఎఫ్ పని భద్రత 12 గంటల



పని రకరకాల ఇబ్బందులతో దుర్భరమైన జీవితాన్ని గడిస్తున్నారన్నారు. హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటుచేయాలని, కనీస వేతనం నెలకి 26 వేల రూపాయలు ఇవ్వాలని ,కేంద్ర ప్రభుత్వం తక్షణమే లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని ,8 గంటల పని దినాలను అమలు చేయాలని, మే 20న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు యాజమానులు సహకరించాలన్నారు. మే 20న జరిగే సమ్మెకు రంగశాయిపేట,శంబునిపేట నాయుడు పంపు ప్రాంతం లో ఉన్న కార్మిక వర్గం పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘ%శీ% మేస్త్రి ఎస్ రవి టీ కుమార్ హమాలీ కార్మికులు కుమార్ బిక్షపతి రమేష్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ సీతా జన్మోత్సవ వేడుకలు

### సీతా మాత ఆదర్శంగా మహిళలు, యువతుల్లో ధార్మిక చైతన్యం పెంపొందాలి -మోహనకృష్ణ భార్గవ విశ్వహిందూ పరిషత్ మాతృశక్తి విభాగం, జనగామ జిల్లా ఆధ్వర్యంలో సీతా నవమి ఉత్సవాలు

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:

జనగామ పట్టణంలో కేంద్రంలోనిసీతారామచంద్రస్వామి దేవస్థానంలో విశ్వహిందూ పరిషత్ - మాతృశక్తి విభాగం ఆధ్వర్యంలో సోమవారం రోజున వైభవోపేతంగా వేడుకలు నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛారణలతో సీతాదేవి విగ్రహానికి విశేష ఆరాధనలు జరిపారు, అనంతరం మహిళలు అందరు కలిసి మహా నీరాజనం పట్టారు. సీతారామ నామస్మరణలు, భజనలు జరిపారు. అనంతరం ప్రముఖ





ఆధ్యాత్మికవేత్త డాక్టర్ మోహనకృష్ణ భార్గవ మాట్లాడుతూ సీతాదేవి జన్మకారణాన్ని, నిర్వహించిన ధర్మ సంస్థాపన కార్యాలను, సీతామాత జీవించి సమాజానికి బోధించిన గృహస్థ మహిళా ధర్మాలను, నేటి కాల పరిస్థితులలో మహిళలు, యువతులు సీతాదేవిని ఆదర్శంగా తీసుకోవలసిన సూత్రాలను బోధించారు. సర్వకాల సర్వావస్థలయందు మహిళలు తమ ధర్మాన్ని వీడకూడదని, మహిళలు మహాలక్ష్మి, శక్తి స్వరూపాలని మరువకూడదని, నిరంతరం ఆధ్యాత్మిక, ధార్మిక చింతనలో గడపాలని, చైతన్యవంతమైన నవతరాన్ని నిర్మిస్తూ సాధికారత వైపు అడుగులు వేయాలని అన్నారు. తమ పిల్లలకు సనాతన ధర్మం పట్ల పూర్తి అవగాహన కల్పించాలని కోరారు. పాశ్చాత్య విషసంస్కృతుల ప్రభావం, మతమార్పిడులు, లవ్ జీహాద్ వంటి ఉమెన్ ట్రాఫికింగ్ వంటి అనేక సవాల్లు మనముందు ఉన్నాయని మన ధర్మాన్ని, సంస్కృతులని, పిల్లల భవిష్యత్తును కాపాడుకోవడం మనందరి బాధ్యత అని మాతృమూర్తులు అందుకోసం ముందు నిలవాలని కోరారు.

## నర్సంపేటలో ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

నర్సంపేట మే5( సాక్ష్యం న్యూస్ ) :

ప్రధాని నరేంద్ర మోదీ జనగణన తో పాటు కులగణన చేయాలని తలపెట్టిన చారిత్రాత్మక



నిర్ణయాన్ని స్వాగతిస్తూ నర్సంపేటలో అమరవీరుల స్థూపం దగ్గర బీజేపీ పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ నర్సంపేట పట్టణ బీజేపీ నాయకులు కలిసి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా హజరైన వరంగల్ ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ మాట్లాడుత ప్రధాని నరేంద్ర మోదీ తలపెట్టిన జనగణనతో పాటు కులగణన చేపట్టడం చారిత్రాత్మక నిర్ణయమని కొనియాడారు. జనగణన మరియు కులగణన సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎంతో ముఖ్యమైన విషయమన్నారు. 1972 ప్రారంభమైన ఈ కార్యక్రమం జనగణన అనేది ప్రతి 10 ఏళ్లకోసారి 15 సార్లు కొనసాగించారని, చివరిగా 2011 లో చేపట్టగా తరువాత కోవిడ్ కారణంగా ఆలస్యం జరిగిందని వెల్లడించారు. ఈ వివరాలు సేకరించడం ద్వారా వెనుకబడిన అన్ని వర్గాల వారికి సామాజిక న్యాయం, రిజర్వేషన్ల విధానం, వనరుల పంపిణీ, విద్యా ,ఉద్యోగం మరియు ఎన్నో ఇతర ప్రయోజనాలు ఉన్నాయన్నారు. కులాల వాస్తవ జనాభా, ఆర్థిక పరిస్థితి, వారు ఏ ప్రదేశాలలో ఉన్నారో తెలుసుకుని, ప్రభుత్వ పథకాలను సమర్థంగా అమలు చేయవచ్చన్నారు. డిజిటల్ టెక్నాలజీ సహాయంతో డేటా సేకరణ చాలా సులువని, జనగణన ఒక దేశం అభివృద్ధికి మార్గదర్శిని అని అన్నారు. కులగణన ఆ అభివృద్ధిలో సమానతను తీసుకువచ్చే సాధనమని అన్నారు. మనందరం ఇందులో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ (చిన్న), జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిళ్ల రామచందర్, రూరల్ మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ ,బిజెపి నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శులు కందికొండ శ్రీనివాస్, సూత్రపు సరిత, ఉపాధ్యక్షులు కాసుల నాగేంద్రబాబు, ఠాకూర్ విజయ్ సింగ్, కార్యదర్శులు చేను నరేష్, సామల ప్రవీణ్ కుమార్, సీనియర్ నాయకులు పొనుగోటి రవీంద్ర చారి, దుగ్యాల సమ్మయ్య , ఠాకూర్ శివాంజన్ సింగ్ , నూనె రంజిత్, రూరల్ నాయకులు బట్టు మదన్, తాళ్లపల్లి రాము, బూసాని సుదర్శన్ , యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ ఉపాధ్యక్షులు కొంకిసా విగ్నేష్ గౌడ్, శ్రీనివాస్ , కార్యదర్శి చిలువేరు అన్వేష్ , నర్సంపేట యువ మోర్చా అధ్యక్షులు తప్పెట్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

మల్కాజిగిరి మే 5 (సాక్ష్యం న్యూస్):

మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని మల్కాజ్గిరి ఎమ్మార్వో ఆఫీస్ వద్ద కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ స్థానిక కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు లతో కలిసి చెక్కులను పంపిణీ చేసిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. మల్కాజిగిరి సర్కిల్ లోని అన్ని డివిజన్ల పరిధిలోని లబ్ధిదారులు 60 మందికి కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో



ఎమ్మార్వో సీతారాములు, డిప్యూటీ ఎమ్మార్వో శ్రీదేవి, ఆర్ ఐ, రెవిన్యూ సిబ్బంది, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బి ఆర్ ఎస్ సీనియర్ పార్టీ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, రావుల అంజయ్య, జీకే హనుమంతరావు, అమీనుద్దీన్, మురుగేశ్, శివ కుమార్, భాగ్యానంద్, సతీష్, నర్సింగ్, వీరేష్, నాయకులు, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి శ్రీ సోమేశ్వర స్వామి వారిని దర్శించుకున్న కాంగ్రెస్ నేతలు పాలకుర్తి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశానికి ముందు ఆలయ దర్శనం

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:

జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొనిన సందర్భంగా పలువురు కాంగ్రెస్ ప్రముఖ నేతలు ప్రాచీన శైవక్షేత్రమైన



పాలకుర్తి శ్రీ సోమేశ్వర స్వామి దేవస్థానంను సోమవారం ఉదయం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరీ ప్రతాప్ రెడ్డి మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ భరత్ చందర్ రెడ్డి జనగామ జిల్లా అబ్జర్వర్లు ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, బైకినీ లింగం యాదవ్ మహబూబాబాద్ జిల్లా అబ్జర్వర్ కే. రవళి రెడ్డి స్వామివారిని పూజాపూర్వకంగా దర్శించుకుని ప్రత్యేక అభిషేక, ఆరాధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు వారికి తీర్థప్రసాదాలను అందజేసి, ఆశీర్వచనాలు పలికారు. నేతలు స్వామివారిని నమస్కరిస్తూ, "రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని కాంక్షిస్తూ ప్రజలకు మంచి జరగాలని ప్రార్థించాం" అని పేర్కొన్నారు. ఈ ఆలయ సందర్శన తర్వాత నేతలు బ్రందావనం గార్డెన్లో జరుగుతున్న విస్తృత స్థాయి సమావేశానికి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్,రోహింగ్యా వలసదారులను వెనక్కి పంపాలి

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ :

భారతీయ జనతా పార్టీ జనగామ జిల్లా నర్మెట్ట మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం రోజున నర్మెట్ట మండల తహసిల్దార్ కివినతిపత్రం ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యదర్శి ధరావత్ రాజు నాయక్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్, బంగ్లాదేశ్ మరియు రోహింగ్యా వలసదారులను వెనక్కి పంపించాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం.



ఇవ్వడం జరిగిందని అన్నారు. మరియు తెలంగాణ రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో పాకిస్తాన్, బంగ్లాదేశ్ మరియు రోహింగ్యా దేశాలకు చెందిన వ్యక్తులు అక్రమంగా నివాసం ఉంటూ, పౌరసత్వం లేని పరిస్థితుల్లో అబద్ధ పత్రాలతో ప్రభుత్వ సేవలను పొందుతున్నారని మాకు సమాచారం అందింది. ఇది రాష్ట్ర భద్రతకు ముప్పుగా మారే ప్రమాదం ఉందని భావిస్తున్నాము. ఈవిధంగా విదేశీ జాతీయులు అక్రమంగా నివాసం ఉండటమే కాకుండా, కొన్ని చోట్ల అక్రమ కార్యకలాపాలలో కూడా పాల్గొంటున్నట్లు సమాచారం ఉంది. ఇది స్థానిక ప్రజల భద్రతకు, సౌకర్యాలకు తీవ్ర నష్టం కలిగించగలదు. అందువల్ల, మీ అధికార పరిధిలోని పరిసర ప్రాంతాల్లో ఉన్న ఈ విదేశీ అక్రమ వలసదారులపై వెంటనే విచారణ జరిపి, వారిని గుర్తించడముతోపాటు, కేంద్ర ప్రభుత్వం ఆదేశాలను అనుసరించి వారిని తక్షణమే వెనక్కి పంపించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ గారికి విన్నపించుకోవడం జరిగింది అని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల కార్యదర్శి మెతుకు సిద్దులు, నాయకులు గంగం గాల్ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షులు బొల్లం అవినాష్ , సుధాకర్,పాతూరి నారాయణరెడ్డి,వైద్యం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనికేటివ్ ఇంగ్లీష్ పైన దృష్టి పెట్టాలి

### ఎంఈఓ కొర్ర సారయ్య

నర్సంపేట మే5(సాక్ష్యం న్యూస్ ) :

నర్సంపేటలోని సంఘమిత్ర యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సిద్ధార్థ డిగ్రీ మరియు పీజీ కళాశాల సెమినార్ హాల్లో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ సమ్మర్ క్యాంపు ముగింపు సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన నర్సంపేట ఎంఈఓ కొర్ర సారయ్య మాట్లాడుతూ భావి భారత నిర్మాతలు అయినటువంటి బాలబాలికలందరూ ఆంగ్లభాష పైన పట్టు సాధించాలని మరీ ముఖ్యంగా కమ్యూనికేటివ్ ఇంగ్లీష్ పైన దృష్టి సారించి ఈ ఆధునిక యుగంలో అన్ని శాస్త్రాలను అధ్యయనం చేసేందుకు భాష మంచి సాధనమని తెలిపారు. ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ సమ్మర్ క్యాంపులో




స్పోకెన్ ఇంగ్లీష్ నేర్చుకున్న బాల బాలికలు అందరికీ ప్రశంసా పత్రాలను ప్రధానం చేసి, సంఘమిత్ర యూత్ సభ్యులను అభినందించారు. బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు) మాట్లాడుతూ యువత రక్తదానం పై అవగాహన కలిగి ఉండాలని, 18 సంవత్సరాల నిండిన తర్వాత ప్రతి 3 నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కొర్ర సారయ్య , గోగుల ప్రభాకర్ రెడ్డి , స్పోకెన్ ఇంగ్లీష్ ట్రైనర్ హనుమంతరావు , అడ్వకేట్ బీబీషా, అధ్యక్షులు గొంగళ్ళ అశోక్ , పిడుగు కమల్ , చేపూరి ప్రశాంత్ , షేక్ బాబర్ , బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు) విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 150 తాటిచెట్ల ధ్వంసం చేసిన జయముఖి ఇంజినీరింగ్ యాజమాన్యం

### కళాశాల యాజమాన్యంపై ఎక్సైజ్ శాఖకు ఫిర్యాదు

నర్సంపేట మే5 (సాక్ష్యం న్యూస్ ) :

వరంగల్ జిల్లా నర్సంపేట మండలంలోని మగ్దుంపురం గ్రామం శివారు జయముఖి ఇంజనీరింగ్ కాలేజ్ ఆవరణంలో వున్న తాటివనాన్ని అక్రమంగా కాల్చి ధ్వంసం చేసిన జయముఖి ఇంజినీరింగ్ కళాశాల



యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ముగ్దుపురం గౌడ పారిశ్రామిక సహకారం సంఘం అధ్యక్షుడు సతీష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కళాశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గౌడ సంఘం ఆధ్వర్యంలో నర్సంపేట ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం సభ్యులు మాట్లాడుతూ జయముఖీ కళాశాల ఆవరణలో ఉన్న వందలాది తాటివనంలోని తాటిచెట్లను ఎన్నో సంవత్సరాలుగా కల్లు గీసుకుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. గౌడ సంఘానికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వారికి ఇష్టం వచ్చినట్లు దౌర్జన్యంగా సుమారు 150పైగా పెద్ద పెద్ద తాటిచెట్లను,బొత్తలను జెసిబిలు , కూలీల సహాయంతో నరికించి దగ్ధం చేయించారన్నారు. దీంతో నిరుపేదలమైన మాకు జీవనోపాధి కోల్పోవాల్సిన పరిస్థితి నెలకొన్నదని అవేదన వ్యక్తం చేశారు. తాటిచెట్లను అక్రమంగా ధ్వంసం చేశారని కళాశాల యాజమాన్యాన్ని అడగగా మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి అని దురుసుగా ప్రవర్తిస్తూ బెదిరింపులకు గురిచేస్తున్నారని గౌడ సంఘం సభ్యులు ఆరోపించారు. కళాశాల యాజమాన్యంపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎక్సైజ్ పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. ఆర్థికంగా నష్టపోయి జీవనోపాధి కోల్పోయిన గౌడ కులస్తులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని వారు కోరారు.

# వర్గ సామాజిక జమిలి పోరాటాలే సమస్యలకు పరిష్కారం

## ఓంకార్‌శతజయంతి వార్షికోత్సవ సభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

ఉమ్మడి వరంగల్ బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :

దేశంలో పెరిగిపోతున్న అసమానతలకు వర్గ సామాజిక ఐక్య పోరాటాలే పరిష్కారం చూపుతాయని ఈ క్రమంలో అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ ఆచరించిన ఆదర్శ రాజకీయాలే నేటి తక్షణ అవసరమని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు గోనె కుమారస్వామి హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి అన్నారు. వరంగల్ అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని ఓంకార్ భవన్ లో ఎంసిపిఐ(యు) వ్యవస్థాపకులు అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ ప్రారంభ సభ ప్రచార వాల్ పోస్టర్లను పార్టీ రాష్ట్ర జిల్లా నేతలు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఆర్థిక సామాజిక రాజకీయ సాంస్కృతిక అంతరాలు పెరిగిపోయి నూటికి 70 శాతం మంది ఎంత శ్రమపడిన కనీస అవసరాలు తీరలేని స్థితికి నెట్టి వేయబడుతున్నారన్నారు. పాలకుల దోపిడీ విధానాలు కార్పొరే ట్ పెట్టుబడుదారి శక్తుల దోచుకునే పద్ధతులు రోజురోజుకీ విస్తృతం అవుతున్నాయన్నారు. మరోవైపు కులం మతం ప్రాంతం పేరుతో ప్రజలను రెచ్చగొట్టి వైశాల్యాలను సృష్టిస్తున్నారని మభ్యపెట్టే హామీలతో ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. అందరికీ సమానంగా దక్కాల్సిన సంపద కొద్దిమందికే చెందుతున్నదని ఇలాంటి పరిస్థితులలో ఆదర్శవంతమైన రాజకీయాలు శ్రమజీవుల కోసం పాటుపడే నేతలు మార్క్సిజం లెనినిజం పునాదుల మీద మరింత శక్తిని కూడగట్టుకుని పనిచేయాలని అందుకు అసెంబ్లీ టైగర్ అమరజీవి మద్ది కాయల ఓంకార్ ఆశయాలను ఆచరణను ఆదర్శంగా తీసుకొని ముందుకు




సాగాలన్నారు. అందులో భాగంగా ఓంకార్ శత జయంతి వార్షికోత్సవం సందర్భంగా మే 12న మచ్చాపూర్ స్తూపం వద్ద ప్రారంభ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు కమ్యూనిస్టు వామపక్ష సామాజిక రాష్ట్ర నేతలు కవులు కళాకారులు హాజరవుతారని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంద రవి కేంద్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు నర్ర ప్రతాప్ రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న కుసుంబ బాబూరావు నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ జిల్లా నాయకులు ఐతం నాగేష్ ఎగ్గని మల్లికార్జున్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తిలో కాంగ్రెస్ విస్తృతస్థాయి సన్నాహక సమావేశం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై నేతల సమీక్ష పార్టీ బలోపేతానికి కార్యాచరణ..

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:

జనగామ జిల్లా:పాలకుర్తి మండల కేంద్రంలోని బృందావనం గార్డెన్‌లో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంస్థాగత నిర్మాణ సన్నాహక విస్తృత స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ



సమావేశానికి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వరంగల్, జనగాం, మహబూబాబాద్ జిల్లాల నుండి కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. పార్టీ భవిష్యత్తు కార్యాచరణపై సమీక్ష జరిపి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ విజయాన్ని సాధించేందుకు మార్గదర్శకత్వం ఇవ్వడమే లక్ష్యంగా ఈ సమావేశం నిర్వహించబడింది. ముఖ్య అతిథులు: డా. కడియం కావ్య, వరంగల్ ఎంపీ, శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు, శ్రీ కొమ్మూరీ ప్రతాప్ రెడ్డి, జనగామ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, శ్రీ భరత్ చందర్




రెడ్డి, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు జిల్లాల అబ్జర్వర్లు: వరంగల్ జిల్లా: అమర్ అలీ ఖాన్, మేడి రవిచంద్ర, జనగాం జిల్లా: ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, బైకినీ లింగం యాదవ్, మహబూబాబాద్ జిల్లా: పొట్ల నాగేశ్వరరావు, శ్రీమతి కె. రవళి రెడ్డి.. సభను ఉద్దేశించి ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి మాట్లాడుతూ.పార్టీ బలపడాలంటే ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలి. అర్హులైన నాయకులకు ఖచ్చితంగా పదవులు వస్తాయి. నాయకత్వం అందరికీ అవకాశం ఇస్తుంది. క్షేత్ర స్థాయిలో పనిచేసి కాంగ్రెస్ పార్టీకి మద్దతును పెంచాలి. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయాన్ని సాధించేందుకు మేమందరం కలిసికట్టుగా పని చేయాలి అని ఆకాంక్షించారు.. శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీ పునర్ నిర్మాణం అంటే కేవలం పదవుల పంచకట్టే కాదు, ప్రతి గ్రామంలో నిఖార్సైన కార్యకర్తలు తయారవ్వాలి. నేడు సమయానికి తగ్గట్టు యువతను, మహిళలను ముందుకు తేవడమే ప్రధాన లక్ష్యం అని తెలిపారు.. ఇతర ముఖ్యనేతలు కూడా కార్యకర్తల పాత్ర, ఓటర్లతో నేరుగా సంబంధం, సోషల్ మీడియా ఉపయోగం తదితర అంశాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్లు, ఇతర ప్రజాప్రతినిధులు, బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, పీసీసీ, డీసీసీ బేరర్లు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, మహిళా విభాగం నాయకులు, ఎన్.ఎస్.యు.ఐ. కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు. ఈ సమావేశం కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజేషన్‌కు కొత్త ఉత్తేజాన్ని ఇచ్చిందని నేతలు అభిప్రాయపడ్డారు. పార్టీ విజయానికి అవసరమైన మార్గాన్ని ఖరారు చేస్తూ, నాయకత్వం కార్యకర్తలకు స్పష్టమైన సందేశాన్ని ఇచ్చింది.

# కనుమరుగు దగ్గరలో రంగప్ప చెరువు

**రంగప్పచెరువులో అక్రమ లేఔట్లు చేసి ప్లాట్లు విక్రయించిన రియల్ ఎస్టేట్ వ్యాపారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి**

**రాజకీయ పలుకుబడితో బిఆర్ఎస్ పార్టీలో భూభకాసురునిగా రియల్ ఎస్టేట్ వ్యాపారి.**

**తక్షణమే జిల్లా కలెక్టర్ విచారణ జరిపించాలి**

**ఎన్పిఆర్డి జనగామ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పాముకుంట్ల చందు, బిట్ల గణేష్ లు డిమాండ్**

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ :

జనగామ పట్టణంలోని రంగప్పచెరువు బఫర్ జోన్, ఎఫ్.టి.ఎల్ లోకి రాజకీయపలుకుబడి, అధికారుల అండదండలతో చొరబడి అక్రమ లేవుట్లతో వెంచర్లు చేసి అమాయకమైన ప్రజలకు ప్లాట్లను విక్రయించి రంగప్పచెరువును కనుమరుగయ్యే పరిస్థితి తీసుకొస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకుడు రియల్ ఎస్టేట్ వ్యాపారిపై జిల్లా కలెక్టర్ విచారణ జరిపించి రంగప్పచెరువు భూములకు ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్లో హద్దులు ఏర్పాటు చేసి చెరువు భూములను పరిరక్షించాలని, చెరువులో వెలిసిన అక్రమ నిర్మాణాలను, పాట్లను, వెంచర్ల కనీలను (రాళ్ళను) తొలగించి రంగప్పచెరువుకు పూర్వవైభవం తీసుకురావాలని ఎన్పిఆర్డి జనగామ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పాముకుంట్ల చందు, బిట్ల గణేష్ లు డిమాండ్ చేశారు. దివి: 05-05-2025 సోమవారం రోజున ఎన్పిఆర్డి జనగామ జిల్లా కమిటీ



ఆధ్వర్యంలో రంగప్పచెరువు శిఖం భూములను, కుంట భూములను పరిరక్షించాలని జనగామ జిల్లా కలెక్టర్ ఎండి. రిజ్వాన పాషా గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఎన్పిఆర్డి జనగామ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పాముకుంట్ల చందు, బిట్ల గణేష్ లు మాట్లాడుతూ జనగామ పట్టణ కేంద్రంలో జిల్లాకోర్టు ఎదురుగా బృందావనం కాలనీ, గోకుల్ నగర్, వికాస్ నగర్, శామిరపేట, బాణాపురం ప్రాంతాలకు ఆనుకొని జనగామ నడిబొడ్డున రంగప్పచెరువు 32 ఎకరాలలో విస్తరించి ఉందన్నారు. గతంలో వ్యవసాయానికి సాగునీరు, పట్టణ ప్రజలకు త్రాగునీరు అందించడంతోపాటు పండుగలు, పబ్బాలకు జనగామ పట్టణానికే తలమానికంగా ఉండేదని తెలిపారు. 1990కి ముందు బతుకమ్మ, దసరా, దీపావళి పండుగల సందర్భంగా మహిళలు, పిల్లలు మరియు పట్టణ పురప్రజలందరూ రంగప్పచెరువు ప్రాంతానికి చేరి ఒకే దగ్గర సంతోషంతో బతుకమ్మ ఆట, పాటలతో ఎంతో సందడి చేసేవారన్నారు. జనగామలోని రంగప్పచెరువు, బతుకమ్మకుంట, చిటకోడూరు డ్యామ్ లను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసి మినిట్యాంక్ బండ్ నిర్మాణం, బోటింగ్ ఏర్పాటు చేసి పట్టణ ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం ఉండేలా చర్యలు తీసుకుంటే జనగామ మున్సిపాలిటీకి ఆదాయంతోపాటు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కూడా కల్పించవచ్చని తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో పాలకుల, అధికారుల అండదండలతో బిఆర్ఎస్ పార్టీ నాయకుడు రియల్ ఎస్టేట్ వ్యాపారి భూభకాసురునిగా అవతారమెత్తి రంగప్పచెరువు బఫర్ జోన్, ఎఫ్.టి.ఎల్ లోకి చొరబడి అక్రమ లేఔట్లతో వెంచర్లు చేసి వారి లాబాపేక్ష కోసం అమాయక ప్రజలకు ప్లాట్లను విక్రయించి సొమ్ము చేసుకొని రంగప్పచెరువును కనుమరుగయ్యే పరిస్థితి తీసుకొస్తున్నా జిల్లా అధికారులు చోద్యం చూస్తున్నారని విమర్శించారు. ప్రస్తుతం రంగప్పచెరువును తిలకిస్తే అక్రమ నిర్మాణాలు, అక్రమ లేవుట్లతో కుదించబడి చిన్నకుంటగా మారిందన్నారు. భవిష్యత్లో రంగప్పచెరువు కనిపించకపోవచ్చు..? రంగప్పచెరువు ఉండేదని చెప్పుకునే పరిస్థితి వస్తుందని విమర్శించారు. జనగామకు హైడ్రా వస్తే రంగప్పచెరువు ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్లో ప్లాట్లు కొన్న వారి పరిస్థితి ఏంటో ప్రజలు అర్థం చేసుకోవాలని తెలిపారు. జనగామ పట్టణ కేంద్రంలో ఖాళీ స్థలాలు కనిపిస్తే చాలు అమాయక ప్రజల స్టలాలను అక్రమ రిజిస్ట్రేషన్లు చేసుకొని యదేచ్ఛగా కబ్జాలు చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఇరిగేషన్, రెవిన్యూ అధికారులకు ఆదేశాలు జారిచేసి పట్టణంలోని రంగప్పచెరువు, గార్లకుంట, బండకుంట, కోత్తకుంట, బతుకమ్మకుంట, ధర్మోనికుంట మరియు జిల్లా వ్యాప్తంగా అన్ని చెరువు శిఖం భూములను, కుంట భూముల మొత్తం విస్తీర్ణం సర్వే చేయించి వాటి ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్లలో హద్దులు ఏర్పాటు చేసి అట్టి భూములను రక్షించాలని కోరారు. రంగప్పచెరువు బఫర్ జోన్, ఎఫ్.టి.ఎల్ భూముల్లో అక్రమ లేవుట్లతో వెంచర్లు చేసి ప్లాట్లను విక్రయించిన రియల్ ఎస్టేట్ వ్యాపారిపై చర్యలు తీసుకొని అక్రమ లేఔట్ వెంచర్ల హద్దులను తొలగించాలని అన్నారు. తక్షణమే రంగప్పచెరువు అక్రమ లేఔట్లపై విచారణ చేపట్టి అక్రమ లేఔట్లలో ప్లాట్లు చేసి అమ్మిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే ఎన్పిఆర్డి జనగామ జిల్లా కమిటీ పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు. రంగప్పచెరువు భూములకు సంబందించిన పూర్తి సమాచారన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడంతోపాటు, రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం హైకోర్టులో పిల్ వేస్తామని తెలిపారు.

## దంతాలపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు 51వ జన్మదిన,26వ వివాహ వార్షికోత్సవ వేడుకలు



సాక్ష్యం న్యూస్ మే 05 దంతాలపల్లి ప్రతినిధి:

స్థానిక మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్ మరియు పొన్నోటి బాలాజీ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ 51వ జన్మదిన వేడుకలు అలాగే 26వ వివాహ వార్షికోత్సవ వేడుకలను అంబేద్కర్ కూడలి వద్ద రామచంద్రనాయక్ దంపతులతో కేక్ కట్ చేయించి వారి 26వ వివాహ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం వేడుకను ఉద్దేశించి ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని ఇదే ఉత్సాహంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం సాధించే దిశగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు తెలియపరుస్తూ పార్టీ గెలుపు పై కార్యకర్తలందరు అహర్నిశలు పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు యూత్ నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రాయలసీమ గడ్డ... నా అడ్డా

### మా జోలికి వస్తూ ఊరుకునేది లేదు
### పుల అభివృద్ధి పనులు చేపట్టిన బాలకృష్ణ

శ్రీ సత్యసాయి జిల్లా,మే5(సాక్ష్యం): రాయలసీమ గడ్డ తన అడ్డా అని వైసీపీ నేతలకు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ గట్టి వార్నింగ్ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల జోలికి వస్తే ఖబర్దార్ అంటూ వైసీపీ నేతలను బాలకృష్ణ హెచ్చరించారు. సోమవారం హిందూపురం నియోజకవర్గంలో ఎమ్మెల్యే బాలకృష్ణ పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. హిందూపురం మండలం ఇందిరమ్మ కాలనీలో పేదలకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మీడియాతో మాట్లాడారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌కు హిందూపురం అంటే రెండో పుట్టినిల్లుగా భావించేవారని నందమూరి బాలకృష్ణ అన్నారు. టీడీపీ అంటే ఒక జవాబుదారి పార్టీగా పేరుగాంచిందని చెప్పారు. ఏపీ సీఎం చంద్రబాబు ఒక విజనరీ ఉన్న లీడర్ అని కొనియాడారు. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది కాకముందే హిందూపురంలో రూ. 50 కోట్ల నిధులతో పనులు చేయించానని గుర్తుచేశారు. హిందూపురంలో శాశ్వత తాగునీటి పథకానికి రూ. 136 కోట్ల నివేదికలు సిద్ధం చేశామని అన్నారు. మున్సిపాలిటీలో అండర్ డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరుస్తామని తెలిపారు. 1984లోనే ఎన్టీఆర్ తూముకుంట వద్ద పారిశ్రామిక వాడ ఏర్పాటు- చేయడం.. హిందూపురం ప్రజలు మర్చి పోలేనిదని నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. పలు అభివృద్ధి కార్యక్రకమాల్లో మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో కలిసి పాల్గొన్న బాలకృష్ణ.. టేకులోడులోని ఎంజేపీ రెసిడెన్షియల్ స్కూల్‌లో డైనింగ్ హాల్ నిర్మాణానికి భూమి పూజ చేశారు.. ఇందిరమ్మ కాలనీలో గతంలో ఇచ్చిన ఇళ్ల పట్టాలకు స్వాధీన పత్రాలను మంత్రి అనగానితో కలిసి పంపిణీ చేశారు.. మొత్తం 237 మంది లబ్దిదారులకు స్వాధీన పత్రాలు అందజేశారు.. ఇక, ఈ సందర్భంగా బాలయ్య మాట్లాడుతూ.. టీ-డీపీ కార్యకర్తల జోలికి వస్తే ఖబర్దార్ అంటూ పరోక్షంగా వార్నింగ్ ఇచ్చారు. రాయలసీమ గడ్డ.. నా అడ్డా.. అని పేర్కొన్నారు..

## కాకాణి మైనింగ్ దోపిడీ అందరికీ తెలుసు

### అక్రమాలు చేయకుంటే ఎందుకు పరారయ్యారు
### ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర విమర్శలు

నెల్లూరు,మే5(సాక్ష్యం): వైసీపీ హయాంలో జరిగిన మైనింగ్ దోపిడీలో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పాత్ర గురించి అందరికీ తెలుసు అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర విమర్శించారు. అక్రమాలు చేయనప్పుడు ఎందుకు పరారయ్యారని, బయటకు వచ్చి తాను నిజాయితీ పరుడునని చెప్పుకోవచ్చు కదా? అని అన్నారు. కేసులకు భయపడే కాకాణి పరారయ్యారని ఎద్దేవా చేశారు. అక్రమ మైనింగ్ కేసులో మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ కూడా త్వరలో అరెస్ట్ కాబోతున్నాడని ఎమ్మెల్సీ బీదా తెలిపారు. మాజీ మంత్రి అనిల్ కుమార్ ఇప్పటి వరకూ ఎక్కడ ఉన్నారో తెలియదు. ఇప్పుడు బయటకు వచ్చి మాజీ మంత్రి కాకాణి పైన కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టిందని మాట్లాడుతున్నారు. వైసీపీ హయాంలో జరిగిన మైనింగ్ దోపిడీ అందులో కాకాణి పాత్ర గురించి అందరికీ తెలుసు. అక్రమ మైనింగ్ వ్యతిరేకంగా సోమిరెడ్డి నిరసన దీక్ష చేపడితే ఆయనపై హిజ్రాలతో దాడి చేసిన ప్రయత్నాలు అందరికీ తెలుసు. వీడియో సాక్ష్యాలు కూడా ఉన్నాయి. రుస్తుం మైన్స్ లో కాకాణి అక్రమ తవ్వకాలు చేయించారు. అక్రమాలు చేయనప్పుడు ఎందుకు పరారయ్యారు. బయటకు వచ్చి తాను నిజాయితీపరుడునని చెప్పుకోవచ్చు కదా. కేసులకు భయపడే కాకాణి పరారయ్యారు' అని ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర అన్నారు. ఎంపీ వేమిరెడ్డి రాజకీయాల్లోకి రాకముందు నుంచే ఆయనకు అధికారికంగా మైన్స్ ఉన్నాయి. గూడూరు సైదాపురం ప్రాంతాల్లో మాజీ మంత్రి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో కూడా అక్రమ మైనింగ్ జరిగింది. అక్రమ మైనింగ్ కేసులో తొందరలో మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ కూడా అరెస్ట్ కాబోతున్నారు. ప్రభుత్వం చర్యలు తీసుకుంటు-ండటంతో మాజీ మంత్రి అనిల్ కుమార్ ఇప్పుడు బయటకు వచ్చి కూటమి ప్రభుత్వంపై మీద విమర్శలు చేస్తున్నారు' అని ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర ఫైర్ అయ్యారు.

## రైతులను ఆదుకునేలా చర్యలు

### అధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశాలు
### మంత్రి పార్థసారథి వెల్లడి

అమరావతి,మే5(సాక్ష్యం): రాష్ట్రంలో కురిసిన అకాల వర్షాల్లో నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. అన్ని జిల్లాల కలెక్టర్‌లను అకాల వర్షాలపై రిపోర్ట్ ఇవ్వాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారన్నారు. రంగు మారినా కూడా ధాన్యాన్ని కొనాలని సీఎం ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. రైతులకు ఇబ్బంది లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటు-ందన్నారు. విపత్తుల నిర్వహణ వర్షాలు.. పిడుగులకు సంబంధించి ఎప్పటికప్పుడు అలెర్ట్ చేస్తోందన్నారు. ఇంకా మెరుగ్గా విపత్తుల నిర్వహణ శాఖ వాతావరణం వివరాలు ఇవ్వాలని సీఎం సూచించారన్నారు. అధిక వర్షాలు వచ్చినప్పుడు ధాన్యం తడవడంతో , పంటనష్టం జరుగుతుందన్నారు. మంగళవారం నాటికి పూర్తి సమాచారం ఇవ్వమని సీఎం ఆదేశాలు ఇచ్చారన్నారు. ప్రాణ, ఆస్తి నష్టానికి వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, వడగాలులు, ఉరుముల, పిడుగుపాట్లు వంటి 30 సేవలు విపత్తు నివారణ శాఖ అందించాలని సీఎం సూచించినట్లు- తెలిపారు. రాష్ట్రంలో ఉన్న గ్రాడ్యుయేట్‌లకు ఒక కామన్ టెస్ట్ పెట్టి పరిశ్రమల్లో ఉద్యోగాలు వచ్చేలా ఏర్పాటు- చేయాలని నిర్ణయించినట్లు- తెలిపారు. ప్రభుత్వం అవసరం అయితే ఒక ఏజెన్సీ సహాయంతో పరీక్ష నిర్వహణపై దృష్టి పెడుతుందని తెలిపారు. గతంలో ముఖ్యమంత్రి కోసం పనిచేయడం, ముఖ్యమంత్రి మెప్పుకోసం పని చేయడం జరిగేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంతృప్తి, సేవలు మెరుగుగా అందించటం ద్వారా ప్రజల సంతృప్తి అనే అంశంపై పనిచేస్తోందని వెల్లడించారు. వేలమంది లబ్దిదారుల అభిప్రాయం తీసుకున్నామని.. ప్రజల్లో సంతృప్తి పెరుగుతోందన్నారు. ఎన్టీఆర్ భరోసాపై ఎక్కువ పర్సెంటేజే పెరిగిందన్నారు. రెవిన్యూ, హౌసింగ్‌పై సీఎం రివ్యూ చేశారని... ఈ శాఖలపై కూడా ప్రజల సంతృప్తి శాతం పెరిగిందని చెప్పుకొచ్చారురు. వాట్సప్ గవర్నెన్స్‌పై ఏడు లక్షల అప్లికేషన్‌లు వచ్చాయన్నారు. ఐదు లక్షల ఉద్యోగాలు ఇచ్చేందుకు వినూత్న కార్యక్రమం ప్రభుత్వం చేస్తోందని తెలిపారు. రాబోయే పరిశ్రమలకు స్కిల్ ఉన్నవారిని గుర్తించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. జాబ్ డేటా యాప్ తయారుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. స్కిల్ టెస్ట్ కోసం ప్లాట్ ఫాం ఏర్పాటు చేస్తామన్నారు. ఎంపీ కేశినేని చిన్ని, కసిరెడ్డి వ్యవహారానికి సంబంధించి మీడియా అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ... ఎంపీ కేసినేని చిన్నికి , కసిరెడ్డి రాజ్‌కు వ్యాపార సంబంధాలు ఉంటే అవి ఇప్పటివి కాదేమో అని అభిప్రాయడ్డారు. వారి వ్యాపార సంబంధాలపై తనకు నాలెడ్జ్ లేదన్నారు. కేశినేని నాని, తను సోదరుడు ఎంపీ కేశినేని చిన్నిపై చేసిన ఆరోపణలు వాస్తవమైతే సీఎం చంద్రబాబు చర్యలు తీసుకుంటారని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు.

## పెన్షన్ల పంపిణీలో అన్ని జాగ్రత్తలు: మంత్రి

అమరావతి,మే5(సాక్ష్యం): పించను పంపిణీలో అనేక జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు- ఏపీ సమాచారశాఖ మంత్రి పార్థసారథి తెలిపారు. లబ్ధిదారులకు ఇబ్బంది లేకుండా పించను అందించే బాధ్యత అధికారులదేనని చెప్పారు. అమరావతిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాల పంపిణీలో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. అకాల వర్షాలు, పంట నష్టంపై సీఎం సమీక్ష నిర్వహించారని, కొన్ని చోట్ల ధాన్యం తడిసినట్లు- కలెక్టర్లు సీఎం దృష్టికి తీసుకెళ్లారని చెప్పారు. రంగు మారిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని సీఎం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఏ రైతూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ధాన్యం ఎలా ఉన్నా ప్రభుత్వమే వాటిని కొనుగోలు చేస్తుంది.

# ఐపిఎస్ అధికారి పిఎస్సార్ అరెస్ట్ పెద్ద తప్పిదం

**అధికారులను ఇలా కేసుల్లో ఇరికించడం సరికాదు**

**జగన్ తప్పచేస్తేజగన్‌నేజైలులో పెట్టాలి**

**ముంబై నటి జెత్వానీ కేసు అక్కడే తేల్చాలి**

**మీడియాతో మాజీ ఎంపి ఉండవల్ల అరుణ్ కుమార్**

రాజమండ్రి,మే5(సాక్ష్యం): సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్టుపై సీనియర్ రాజకీయ నేత, రాజమండ్రి మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీనియర్ ఐపీఎస్ అధికారి ఆంజనేయులు అరెస్టు చాలా పెద్ద తప్పు అని అభిప్రాయపడ్డారు.. రాజమండ్రిలో ఉండవల్లి అరుణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ రెండు రోజుల క్రితం విజయవాడ జైలుకు వెళ్లి పీఎస్ఆర్ ను కలిసి వచ్చానని వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పీఎస్ఆర్ పై కక్ష సాధిస్తోందని ఆరోపించారు. ముంబై నటి తనను రేప్ చేశారని ఫిర్యాదు ఇచ్చిందని , ముంబైలో ఆ కేసు పరిష్కారం కాకుండా ఆంధ్రప్రదేశ్‌లో విచారణ ఎలా ప్రారంభిస్తారు? అని ప్రశ్నించారు. పీఎస్ఆర్ అరెస్ట్ పోలీస్ శాఖపై చాలా ప్రభావం చూపుతుందని వ్యాఖ్యానించారు. తాను మరి కొంతకాలం జైల్లో ఉండడానికి సిద్ధంగా ఉన్నానని పీఎస్ఆర్ నాతో చెప్పారని అన్నారు. ఈ కేసు కు సంబంధించి ముంబైలో పూర్తి సమాచారాన్ని సేకరించి త్వరలో మరోసారి మీడియా ముందుకు వస్తానని ఉండవల్లి అరుణ్ కుమార్ వెల్లడించారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అవ్వగానే కక్ష సాధింపు చర్యలు వద్దని గతంలోనే చెప్పానని ఉండవల్లి అరుణ్ కుమార్ అన్నారు. జగన్ తప్పు చేస్తే జగన్‌ని జైలులో పెట్టాలని చెప్పారు. పోలీసులను జైల్లో పెట్టవద్దని అన్నారు. చాలా మంది ఐపీఎస్, ఐఏఎస్‌లు తనకు స్నేహితులుగా ఉన్నారని తెలిపారు. అందులో పీఎస్ఆర్ ఆంజనేయులు ఒకరని.. ఆంజనేయులు జైలుకి వెళ్లినప్పుడు చూడటానికి వెళ్లానని అన్నారు. డీజీ స్థాయి అధికారిని జైల్లో పెట్టడం ఇదే తొలిసారని ఉండవల్లి అరుణ్ కుమార్ తెలిపారు. పునర్విభజన చెల్లదని సుప్రీంకోర్టులో పిటీషన్ వేశానని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ గుర్తుచేశారు. పిటీషన్‌లో మార్పు చేసి ఏపీ పునర్విభజన తప్పు అని నిర్ధారించాలని మళ్లీ సుప్రీంకోర్టులో పిటీషన్ వేశానని తెలిపారు. 2014 ఫిబ్రవరి 18వ తేదీన పార్లమెంట్‌లో బిల్లు పాస్ కాకుండానే ఏపీ విభజన చేశారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు సుప్రీంకోర్టులో కౌంటర్ దాఖలు చేయలేదని తెలిపారు. ఏపీ ప్రభుత్వం ఒక సీనియర్ న్యాయవాదిని ఏర్పాటు-చేసి సుప్రీంకోర్టులో కేసు పాలో అప్ చేయాలని కోరారు. ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ కేసుకు ఒక ఆశాజ్యోతి అని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ అన్నారు. పునర్విభజనలో ఏపీకి జరిగిన



అన్యాయంపై సుప్రీంకోర్టులో పిటిషన్ వేసి నేటికి 11 ఏళ్లు పూర్తయిందని వెల్లడించారు. పవన్ కల్యాణ్‌కు ఇప్పటికే ఈ విషయంపై లేఖ రాశానని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకూ అఫిడవిట్ ఫైల్ చేయలేదన్నారు. 2023లో రాష్ట్ర ప్రభుత్వం కౌంటర్ ఫైల్ చేసింది.. 43 సార్లు పార్టీ ఇన్ పర్సన్ గా కోర్టుకు హాజరయ్యాను.. ఆంధ్ర నుంచి ఈ విషయం ఎవరూ మాట్లాడరు అని ఆవేదన వ్యక్తం చేశారు.. విభజన చట్టంలో ఆంధ్రాకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని ఒక ఆర్డర్ ఇవ్వండని కోర్టును కోరాము...పబ్లిక్ మీటింగ్‌లో మాత్రం ఆంధ్రాకు అన్యాయం జరిగిందని మాట్లాడుతున్నారు.. కానీ ఎక్కడ మాట్లాడాలో అక్కడ ప్రజాప్రతినిధులు మాట్లాడటం లేదని దుయ్యబట్టారు.. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఒక సీనియర్ అడ్వకేట్ ను తీసుకువచ్చి వాదన వినిపించమని చెప్పాలని సూచించారు.. ప్రజాస్వామ్యానికి అతి ప్రధానమైన ఆర్టికల్ 100 లోక్‌సభలో ఏపీ రిఆర్గనైజేషన్ చట్టం చేసే సమయంలో సక్రమంగా అమలు కాలేదన్నారు.. గతంలో పవన్ కల్యాణ్ ఈ కేసుకు సంబంధించి అనుకూలంగా స్పందించారని గుర్తుచేసుకున్నారు మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్..ఉగ్రవాదం విషయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను అందరూ సమర్థించాలని తెలిపారు. ఉగ్రవాదాన్ని అణచివేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. భారతదేశంతో యుద్ధం చేసే శక్తి పాకిస్తాన్‌కు లేదని చెప్పారు. యుద్ధం జరిగితే పాకిస్తాన్ నష్టపోతుందని అన్నారు. మతం ప్రధానమనేది భారతదేశంలో సరికాదన్నారు. ఇండియాలో 12 శాతం ముస్లింలు ఉన్నారని తెలిపారు. పాకిస్తాన్‌లో హిందువులు ఒక్క శాతం మాత్రమే ఉన్నారని చెప్పారు. ముస్లింలపై వ్యతిరేకత సృష్టించకూడదని.. కానీ పాకిస్తాన్‌ను వ్యతిరేకించాలని అన్నారు. ప్రస్తుత తరుణంలో మతవిద్వేషాలు రెచ్చగొట్టకూడదని చెప్పారు. కశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిని ప్రపంచ దేశాలన్నీ ఖండిస్తున్నాయని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ తెలిపారు.

## తమిళనాడు మత్స్యకారులకు రక్షణ ఇవ్వాలి

### ఇరు దేశాలు ఈ సమస్యపై పరస్పరం చర్చించాలి
### ఎక్స్‌లో పోస్ట్ చేసిన డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

అమరావతి,మే5(సాక్ష్యం): భారత మత్స్యకారుల విషయంలో శ్రీలంక ఉదారంగా ఉండాలని, సమస్యలు ఉంటే ఇరు దేశాలు కలిసి చర్చించాలని డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఇటీవల



బంగాళాఖాతంలో జరిగిన ఐదు వేర్వేరు సంఘటనలలో తమిళనాడుకు చెందిన 24 మంది భారతీయ మత్స్యకారులకు సంబంధించిన సంఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని పవన్ కళ్యాణ్ అన్నారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. భారతదేశం, శ్రీలంక ప్రభుత్వాలు పరస్పర సహకార స్ఫూర్తితో ఈ సమస్యలను పరిష్కరించడానికి నిర్మాణాత్మక చర్చలు చేయడం అత్యవసరమని భావిస్తున్నట్లు- డిప్యూటీ- సీఎం అన్నారు. ఇరువైపులా మత్స్యకారుల భద్రత, గౌరవాన్ని నిలబెట్టడానికి నిరంతర ప్రయత్నాలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నానని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. నాగపట్నం జిల్లాకు చెందిన ఈ మత్స్యకారులు సముద్రంలో జరిగిన ఘర్షణల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, గాయపడ్డారని తెలుసుకోవడం బాధాకరం, భారతదేశం.. శ్రీలంక మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న స్నేహపూర్వక సంబంధాల దృష్ట్యా, పునరావృతమయ్యే ఈ సంఘటనలను గమనించి, ఈ పునరావృత పరిస్థితులను స్నేహపూర్వకంగా పరిష్కరించాలని విదేశాంగ మంత్రిత్వ శాఖను కోరుతున్నానని పోస్టు చేశారు. కాగా రాజధాని అమరావతి ప్రపంచస్థాయి, సర్వశ్రేష్ఠ రాజధానిగా నిలుస్తుంది. కేవలం ఆర్కిటెక్చర్, కాంక్రీట్ జంగిల్‌లా కాకుండా... జవాబుదారీతనానికి, న్యాయానికి, ప్రజాస్వామ్యానికి ప్రతీకగా నిలుస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రధాని మోదీ కలిసి అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దుతారు. మన యువత ఉద్యోగాల కోసం బెంగళూరు, చెన్నై, హైదరాబాద్‌లాంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా... అమరావతే అవకాశాల రాజధానిగా నిలుస్తుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉద్ఘాటించారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతుల త్యాగాలు, జగన్ హయాంలో వారు ఎదుర్కొన్న కష్టాలను ప్రస్తావిస్తూ ఉద్వేగంగా ప్రసంగించారు. అప్పట్లో దివి సీమ తుఫాను వచ్చి అందరి ఆశలు తుడిచిపెట్టినట్లు-... గత ప్రభుత్వం రాష్ట్ర భవిష్యత్తు, అమరావతి భవిష్యత్తును తుడిచిపెట్టింది. అమరావతి అంటే పరదాలు, సెక్షన్ 30, సెక్షన్ 144 మాత్రమే గుర్తుకు వచ్చేలా చేసింది. రాజధాని కోసం 34వేల ఎకరాలు ఇచ్చిన 29వేల పైచిలుకు రైతులు గత ఐదేళ్లు నలిగిపోయారు. రోడ్ల మీదకు వచ్చారు. ముళ్ల కంచెల మధ్య కూర్చున్నారు. లాఠీ దెబ్బలు తిన్నారు. కేసులు ఎదుర్కొన్నారు. ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు. ఇలాంటి సమయంలో... తమ కన్నీళ్లు తుడిచే వారు ఉన్నారా... మా కష్టాలు ప్రధాని మోదీకి తెలుస్తాయా అని నన్ను అప్పట్లో అడిగారు. మోదీకి తెలియకుండా ఏదీ ఉండదు... అమరావతే శాశ్వత రాజధానిగా ఉంటు-ందని ఆనాడే మాట ఇచ్చాం. గత ప్రభుత్వం ఈ త్యాగాన్ని అవమానించిందని పవన్ కల్యాణ్ అన్నారు.

## పంట దెబ్బతిన్న రైతులను తక్షణం ఆదుకోవాలి

### తడిసిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలి
### పిడుగుపాటు మృతులకు 25 లక్షల పరిహారం చెల్లించాలి
### ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన సిపిఎం కార్యదర్శి


విజయవాడ,మే5(సాక్ష్యం): ఈదురుగాలులతో కూడిన భారీ వర్షానికి పంటనష్టం జరిగిన రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు పత్రికా ప్రకటనను విడుదల చేశారు. తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, మామిడి రైతుల్ని ఆదుకోవాలని, ఈదురుగాలులతో కూలిపోయిన పేదల గుడిశలకు తగిన నష్టపరిహారం చెల్లించాలని, పిడుగుపాటుకు మరియు చెట్టుకూలి చనిపోయిన వారి కుటుంబాలకు రూ.25 లక్షలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఐ(యం) డిమాండ్ చేసింది. జరిగిన నష్టాన్ని సమగ్రంగా అంచనా వేసి సరైన పరిహారం ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేసింది. ఇలాంటి సందర్భాలలో రైతులకు ఉపయోగపడేలా పంటల బీమా పథకాన్ని ప్రభుత్వమే నిర్వహించి అమలు చేయాలని కోరింది.

??నిన్న కురిసిన భారీ వర్షానికి రాష్ట్రవ్యాపితంగా అన్ని జిల్లాల్లో ధాన్యం, ఉద్యాన పంటలు భారీగా దెబ్బతిన్నాయని తెలిపింది. గోదావరి జిల్లాల్లో 50 వేల ఎకరాలు ధాన్యం నీటమునిగిందని, గుంటూరు జిల్లాలో వేలాది ఎకరాలు ధాన్యంతో పాటు-, మొక్కజొన్న, అరటి పసుపు పంట దెబ్బతిన్నట్లు- ప్రభుత్వమే ప్రాథమిక అంచనా వేసిందని పేర్కొంది. ఎన్‌టిఆర్, ఏలూరు, కడప, అన్నమయ్య జిల్లాలు చేతికొచ్చిన మామిడి పంట భారీ వర్షం, గాలులకు నేలకూలినట్లు- ప్రభుత్వ అధికారులే చెబుతున్నారని తెలిపింది. ఇది ప్రకృతి సృష్టించిన నష్టం అయినా ప్రభుత్వం నిర్లక్ష్యం కూడా ఉందని పేర్కొంది. చేతికొచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు, రైతు సంఘాలు ఆందోళన చేసినా ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేయడంలో వైఫల్యం చెందిందని విమర్శించింది. (ఉదా: కాకినాడ జిల్లాల్లో 6 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని ప్రభుత్వం చెప్పింది. కానీ కొనుగోలు చేసింది కేవలం 4.40 లక్షల టన్నులు మాత్రమే. అన్ని జిల్లాల్లో ఇదే పరిస్థితి.) కాబట్టి ప్రభుత్వం తక్షణమే నష్టాన్ని అంచనా వేసి వాణిజ్య పంటలకు ఎకరాకు రూ.1 లక్ష, ఆహారపంటకు రూ.30 వేలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేసింది. చనిపోయిన కుటు-ంబాలకు రూ.25 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని, ఈదురుగాలులతో కూలిపోయిన గుడిశలకు రూ.50వేలు చొప్పున పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

## ష్నైడర్ ఎలక్ట్రిక్ సంస్థ ఏపీ ప్రభుత్వం ఒప్పందం

### ఎలక్ట్రానిక్స్, ఎనర్జీ రంగాల్లో యువతకు ఉపాధి
### ఐటిశాఖ మంత్రి లోకేశ్ వెల్లడి

అమరావతి,మే5(సాక్ష్యం): ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, నిర్మాణ రంగాల్లో ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకొని యువతకు ఉపాధి అవకాశాలు పెంచడమే లక్ష్యంఅని ఐటిశాఖ మంతరి లోకేశ్ అన్నారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ప్రపంచస్థాయి



ప్రమాణాలతో 9వేల మంది యువతకు ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ఫౌండేషన్ శిక్షణ ఇస్తుంది. శిక్షణా పరికరాలు, వినియోగ వస్తువులు, డిజిటల్ సామగ్రి కోసం ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ఫౌండేషన్ సుమారు రూ.5 కోట్లు- ఖర్చుచేయనుంది. మంగళగిరిలో రూ.15 కోట్లతో ఎలక్ట్రిక్ సెంటర్ ఏర్పాటు-కు ష్నైడర్ అంగీకారం తెలిపింది. ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, నిర్మాణ రంగాల్లో ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకొని యువతకు ఉపాధి అవకాశాలు పెంచడమే లక్ష్యంగా విద్య, ఐటీ-, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ చొరవతో ష్నైడర్ ఎలక్ట్రిక్ సంస్థ ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, ష్నైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ఫౌండేషన్ ప్రతినిధులు ఎంవోయూపై సంతకాలు చేశారు. ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, నిర్మాణ రంగాల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయి అవకాశాలను అందుపుచ్చుకునేందుకు ప్రతిభావంతులైన బృందాలను తయారు చేయడమే ఈ ఒప్పందం లక్ష్యం. దీని ప్రకారం ప్రభుత్వ ఐటీఐలు, పాలి-టె-క్నిక్ కళాశాలలు, ఎన్ఏసీ శిక్షణా కేంద్రాల్లో 20 అధునాతన -ట్రైనింగ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేయనున్నారు. అంతేకాకుండా అనంతపురంలో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు-కు ముందుకొచ్చింది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ష్నైడర్ ఎలక్ట్రిక్ మోడ్రన్ పవర్ ఆప్టిమైజేషన్ పైలట్ ప్రాజెక్టు చేపట్టనుంది. మరోవైపు అడ్వాన్స్‌డ్ కోర్సుల్లో శిక్షణ కోసం ఒరాకిల్‌తో ప్రభుత్వం కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ఒరాకిల్ మై లెర్న్ ఎ÷-లాట్‌ఫామ్ ద్వారా మూడేళ్లలో 4లక్షల మందికి శిక్షణ ఇవ్వనున్నారు. ఈమేరకు మంత్రి లోకేశ్ సమక్షంలో ఒరాకిల్, ఏపీఎస్ఎస్‌డీసీ మధ్య ఎంవోయూ కుదిరింది.

## తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన మంత్రి నాదెళ్ల

### ఉమ్మడి కృష్ణా జిల్లాలో భారీగా నష్టం.. అకాల వర్షంతో అన్నదాతల ఆందోళన

విజయవాడ,మే5(సాక్ష్యం): అకాల వర్షాలకు కల్లాలలో తడిసిపోయిన ధాన్యాన్ని రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ పరిశీలించారు.

సోమవారం ఆయన పెద్దాపురం మండలం జె తిమ్మాపురం గ్రామంలో రెవెన్యూ, వ్యవసాయ, సహకార శాఖాధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కల్లాలలో తడిసిపోయిన ధాన్యాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన రైతులతో మాట్లాడుతూ వరి కోతలు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, అకాల వర్షాల వల్ల జరిగిన నష్టం గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులు ఆందోళన చెందవద్దని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని వారికి భరోసా ఇచ్చారు.

ఈ సందర్భంగా ఆయన అకాల వర్షాల గురించి, కల్లాలలో తడిసిపోయిన ధాన్యం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్ , కుడా చైర్మన్ తుమ్మల బాబు, పౌరసరఫరాల సంస్థ మేనేజర్ ఎం నాయక్, వ్యవసాయ శాఖ జే డి ఎన్ విజయ్ కుమార్, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఇదిలావుంటే అకాల వర్షాలు ఏపీలోని పలు ప్రాంతాల్లో చేతికి వచ్చిన పంటను ధ్వంసం చేశాయి.. ఈదురుగాలులతో మొదలైన వర్షం.. గంటన్నరపాటు బీభత్సం సృష్టించింది..ఆదివారం కురిసిన అకాల వర్షం.. ఉమ్మడి కృష్ణా జిల్లాలో



పంటలకు పట్టిన పూట పగిలినట్టయ్యింది. చేతికి వచ్చే పరిస్థితిలో ఉన్న పంటలు ఒక్కసారిగా వానకు గురై రైతుల కలలను కరిగింపజేశాయి. మొక్కజొన్న, మామిడి, వరి పంటలు పెద్ద ఎత్తున దెబ్బతిన్నాయి. పంటలను ఎండబెట్టి మార్కెట్‌కు తరలించేందుకు సిద్ధంగా ఉన్న రైతుల ఆశలపై వర్షం నీళ్లు చల్లింది. కల్లంలో కాట వేసిన ధాన్యాన్ని అధికారులు ఇప్పటివరకు తీసుకోకపోవడంతో, ఆ ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. ఇప్పటికే నష్టపోయిన రైతులకు ఇప్పుడు తడిసిన ధాన్యాన్ని మరోచోటికి తరలించే ట్రాన్స్‌పోర్ట్ ఛార్జీలు, కూలీల వ్యయాలు కూడా భారంగా మారాయి. ఇప్పటి వరకూ ఒక్క అధికారి కూడా వచ్చి మా పరిస్థితి చూడలేదు.. మా దయనీయం ఆయన పరిస్థితిని చూసి ప్రభుత్వం మమల్ని ఆదుకోవాలి అని రైతులు వేడుకుంటున్నారు..వర్షాలు కురుస్తాయన్న సమాచారం ముందస్తుగానే ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని స్థానిక నేతలు అంటున్నారు. కళ్లాల్లో, పొలాల్లో రైతులవద్దనున్న ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో తీవ్ర నిర్లక్ష్యం కనబరిచింది. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలు సహా పలు చోట్ల ప్రభుత్వం ధాన్యాన్ని సరిగ్గా సేకరించడంలేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు అకాల వర్షాలవల్ల మరింతగా నష్టపోతున్నారు. యంత్రాంగం మొత్తం నిస్తేజంలో ఉంది. పంటలు దెబ్బతిన్న ప్రాంతాల్లో అధికార పార్టీ నాయకులు క్షేత్రస్థాయిలో పర్యటనలు చేయాలి. రైతులకు బాసటగా నిలవాలి. రైతులను ఆదుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల సూచించారు.



# మరిపెడలో కాంగ్రెస్ పార్టీ సర్వసభ్య సమావేశం

## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై నేతల సమీక్ష పార్టీ బలోపేతానికి కార్యాచరణ.

మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి మే 5 (సాక్ష్యం న్యూస్):
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని భార్గవ ఫంక్షన్ హాల్లో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంస్థాగత నిర్మాణ సన్నాహక విస్తృత స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ పొట్ల నాగేశ్వరరావు, శ్రీమతి కె. రవళి రెడ్డి భరత్ చందర్ రెడ్డి, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ మండలాల నుండి కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. పార్టీ భవిష్యత్తు కార్యాచరణపై సమీక్ష జరిపి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ విజయాన్ని సాధించేందుకు మార్గదర్శకత్వం ఇవ్వడమే లక్ష్యంగా ఈ సమావేశం నిర్వహించబడింది.. సభను ఉద్దేశించి డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ పార్టీ బలపడాలంటే ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలి. అర్హులైన నాయకులకు ఖచ్చితంగా పదవులు వస్తాయి. నాయకత్వం అందరికీ అవకాశం ఇస్తుంది. క్షేత్ర స్థాయిలో పనిచేసి కాంగ్రెస్ పార్టీకి మద్దతును పెంచాలి. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయాన్ని సాధించేందుకు మేమందరం కలిసికట్టుగా పని చేయాలి అని ఆకాంక్షించారు.. పార్టీ పునర్ నిర్మాణం అంటే కేవలం పదవుల పంచకట్టే కాదు, ప్రతి గ్రామంలో నిఖార్సైన కార్యకర్తలు తయారవ్వాలి. నేడు సమయానికి తగ్గట్టు యువతను, మహిళలను ముందుకు తేవడమే ప్రధాన లక్ష్యం అని తెలిపారు.. ఇతర ముఖ్యనేతలు కూడా కార్యకర్తల పాత్ర, ఓటర్లతో నేరుగా సంబంధం, సోషల్ మీడియా ఉపయోగం తదితర అంశాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.. ఈ సమావేశం కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజేషన్‌కు కొత్త ఉత్తేజాన్ని ఇచ్చిందని నేతలు అభిప్రాయపడ్డారు. పార్టీ విజయానికి అవసరమైన మార్గాన్ని ఖరారు చేస్తూ, నాయకత్వం కార్యకర్తలకు స్పష్టమైన సందేశాన్ని ఇచ్చింది. అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, పీసీసీ, డీసీసీ బేరర్లు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, మహిళా విభాగం నాయకులు, ఎన్.ఎస్.యు.ఐ. కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శివ్వంపేటలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు!

## మైనంపల్లి ని గజమాలతో సత్కరించిన యువ నాయకులు కొడకంచి శివ ప్రసాద్ గౌడ్!!

సాక్ష్యం న్యూస్, శివంపేట.
కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మేడ్చల్ మల్కాజ్గిరి,మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు,సోమవారం నాడు శివ్వంపేట మండలంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ తో కలిసి పర్యటించారు,మాజీ ఎమ్మెల్యే మైనపల్లి, హనుమంతరావు శివ్వంపేటకు వస్తున్న విషయం తెలుసుకున్న మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ తో పాటు ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున శివ్వంపేట కు చేరుకుని మైనంపల్లి కి స్వాగతం పలుకుతూ ఘనంగా సన్మానించారు.



నర్సాపూర్ తూప్రాన్ ప్రధాన రహదారిపై గజమాలతో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొడకంచి శివప్రసాద్ గౌడ్ (నాని )మైనంపల్లి తోపాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్.లను ఘనంగా సత్కరించారు. అదేవిధంగా మైనంపల్లి హనుమంతరావు తో పాటు మండల పార్టీ అధ్యక్షులు కే, సుదర్శన్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్కుల మైపాల్ రెడ్డి,తో కలిసి కొడకంచి శ్రీనివాస్ గౌడ్ ఇంట్లో ఏర్పాటు చేసిన తేనీటి విందులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్,జంగం వెంకటేష్,మన్నె నర్సింహులు,మంతూరి రమేష్ గౌడ్,ఊషగోని శంకర్ గౌడ్,కమలాపూల్ సింగ్,కొడకంచి రవీందర్ గౌడ్,కొడకంచి నరసింహ గౌడ్,కాముని నాగేష్,కొడకంచి గణేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# పల్లె ప్రజల మధ్యలోకి అడుగులేసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:
జనగామ జిల్లా:పాలకుర్తి మండల కేంద్రంలోని తన పర్యటన ముగించుకున్న అనంతరం, క్యాంపు కార్యాలయానికి వెళ్లే దారిలో హైదరాబాద్ అమృతిలోయ టీ షాప్ వద్ద పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి పౌరులతో మమేకమై టీ తాగిన దృశ్యం ఆకర్షణీయంగా మారింది. ఎమ్మెల్యే గారు స్థానిక మండల నాయకులు, పార్టీ కార్యకర్తలతో కలిసి బెల్లం టీ ఆస్వాదించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.ప్రజల మధ్య జీవించి వారి జీవనశైలిని అర్థం చేసుకోవడమే నిజమైన ప్రజాప్రతినిధిగా



మన బాధ్యత. సామాన్యుల సమస్యలు తెలుసుకోవాలంటే వారి మధ్య ఉండాలి. బెల్లం టీ తాగడం కేవలం అలవాటు కాదే, అది ఒక అనుభవం. ఇలాంటి చిరు విశ్రాంతి ద్వారా కార్యకర్తలతో నేరుగా చర్చలు జరగడంతో, వారి అభిప్రాయాలను తెలుసుకునే అవకాశం లభిస్తుంది అని చెప్పారు.. మండల నాయకులతో ఎమ్మెల్యే గారు పాలకుర్తి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రజల నుండి వస్తున్న అభ్యర్థనలు, తదితర అంశాలపై సానుకూల చర్చలు జరిపినట్లు సమాచారం. చర్చల అనంతరం వారు కార్యకర్తలను అభినందిస్తూ, పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆకాంక్షించారు.. ఈ హఠాత్ పర్యటన స్థానిక ప్రజల్లో ఆసక్తిని రేకెత్తించింది. చాలామంది టీ షాప్ వద్దకు వచ్చి ఎమ్మెల్యే గారితో సెల్ఫీలు తీసుకున్నారు, అభినందనలు తెలిపారు. ఈ సందర్భం నాయకత్వాన్ని ప్రజలకు దగ్గర చేసే ప్రయత్నానికి అద్భుతమైన ఉదాహరణగా నిలిచింది.

# చటారీ దశరథ్ ఆధ్వర్యంలో ఓయూలో ఘనంగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి జన్మదిన వేడుకలు

సికింద్రాబాద్, సాక్ష్యం, మే 5:
మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే, సబిత ఇంద్రారెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం బీఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చటారి దశరథ్ ఆధ్వర్యంలో ఓయూ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాటరి దశరథ్ మాట్లాడుతూ%ొ% తెలంగాణ సాధనే ద్యేయమని తెలంగాణ తల్లి దాస్య



శృంఖలాలు విముక్తికై పార్టీ స్థాపించిన పట్లోళ్ల ఇంద్రా రెడ్డి చూపిన మార్గంలో నడుస్తూ కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధికి దోహదపడిన నేత సబితమ్మ ఇంద్రన్న మరణించిన నాటినుండి రంగారెడ్డి జిల్లా ప్రజలకు పెద్దదిక్కుగా నిలబడి జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు నడుపుతున్న నాయకురాలన్నారు.ఉత్తమ శాసన సభ్యురాలుగా ఆమె మరింత కాలం రాజకీయాలలో ఉన్నతంగా కొనసాగాలని ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు సత్యక్క, బీఆర్ఎస్ వి నాయకులు, నాగేందర్, నిఖిల్, రాకేష్, కాశీనాథ్, శరత్, శేఖర్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర చిందు యక్షగానం సంఘం 2వ వార్షికోత్సవం వేడుకలు ముఖ్యఅతిథిగా పాల్గొన్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:
తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ



వారి సౌజన్యంతో, శ్రీ వెంకటేశ్వర చిందు యక్షగానం సంఘం సంయుక్త ఆధ్వర్యంలో రెండో వార్షికోత్సవ వేడుకలు సోమవారం రోజున ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. తెలంగాణలోని ప్రాచీన కళారూపాల్లో యక్షగానంకు ప్రత్యేక స్థానం ఉంది. మన సంస్కృతి, జానపద సంపదను రక్షించుకోవడానికి, తద్వారా భావితరాలకు అందించడానికి ఇలాంటి కళా కార్యాచరణలు ఎంతో అవసరం. ప్రభుత్వం ఈ కళల అభివృద్ధికి నిబద్ధతతో పని చేస్తోంది. శ్రీ వెంకటేశ్వర చిందు యక్షగానం సంఘం చేస్తున్న సేవలు అభినందనీయమైనవి. స్థానిక కళాకారులకు ప్రోత్సాహం ఇచ్చేందుకు మరింత సహకారం అందించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం అని తెలిపారు.. అలాగే, కళలు సజీవంగా ఉండాలంటే సమాజం నుంచి సహకారం అవసరం అని ఎమ్మెల్యే గారు స్పష్టం చేశారు. కళారంగంలో విశిష్ట సేవలందించిన పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయా గారిని ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఘనంగా సన్మానించారు. ఆయా సేవలను గుర్తు చేస్తూ ఆమె మాట్లాడుతూ %–% "సమ్మయా గారు చేసిన కృషి ఈ తరం కళాకారులకు ఆదర్శంగా నిలుస్తుంది. ఆయనకు అందించే ఈ సన్మానం, తెలంగాణ రాష్ట్రం తరఫున ఒక గౌరవ సూచికగా భావించాలి" అని కొనియాడారు. ఈ వేడుకల్లో పలు ప్రాంతాల నుండి వచ్చిన సంస్థ సభ్యులు, కళాకారులు, సంస్కృతిక ప్రేమికులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పరిశ్రమల ప్రతినిధులు, పత్రికా సంస్థల ప్రతినిధులు, మరియు పలువురు ఆహ్వానిత అతిథులు పాల్గొన్నారు. యక్షగానం ప్రదర్శనలు, సాంస్కృతిక ప్రదర్శనలు, కళాకారుల సత్కారాలు ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణలుగా నిలిచాయి. కార్యక్రమం ముగింపు సందర్భంగా సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు మరియు కళా అభివృద్ధికి మరింత ప్రభుత్వ సహకారం కోరారు.

# ప్రజా వినతులను వెంటనే పరిష్కరించాలి: (రెవెన్యూ) అదనపు కలెక్టర్ కె. వీరబ్రహ్మాచారి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 5 ( సాక్ష్యం న్యూస్):
మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణీ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ )కె. వీరబ్రహ్మాచారీప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా స్కావెంజర్ల సంఘం వారు గత సంవత్సరం నుండి ప్రభుత్వ పాటశాలల్లో మూత్రశాలలు, పరిశుభ్రత, చెట్ల పెంపకం లాంటి పనులు చేయుటకు ఇందిరమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ఎంపిక చేయటం జరిగిందని గత అక్టోబర్ నుండి ఇప్పటి వరకు వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వెంటనే వేతనాలు అందించాలని కోరారు. గార్ల మండలం చిన్నబంజర గ్రామానికి చెందిన తేజావత్ సక్రు నా జాబ్ కార్డు ద్వారా ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ పనికు ఆహార పథకం ద్వారా నాకు ఉపాధి హామీ పనులను కల్పించాలని కోరారు. పెద్దవంగర గ్రామానికి చెందిన ప్రజలు మండలంలో ఏర్పాటు చేసిన ఒకే ఒక్క మీ సేవ కేంద్రం ద్వారా ధరఖాస్తు చేసుకొనుటకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మండలంలో ఎక్కువ జనాభా ఉండడం వలన ప్రతి సారీ తొర్రూరు మండలానికి వెళ్ళడం జరుగుతుందని, దయచేసి అదనపు మీ సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. బయ్యారం మండలం గౌరారం గ్రామానికి చెందిన



కొంతమంది గ్రామస్తులు తమకు దళిత బంధు సాంక్షన్ అవటం వలన పౌల్ట్రీ ఫారం నిర్మాణాలు పూర్తి చేశామని, దళిత బంధు పథకం ద్వారా మిగిలిన డబ్బులు సాంక్షన్ చేయుటకు పలుమార్లు కార్పోరేషన్ వారికి విన్నవించుకున్నామని దయచేసి దళిత బందు ద్వారా మిగతా డబ్బులను త్వరగా సాంక్షన్ చేయగలరని కోరారు. ఈ విధంగా వివిధ శాఖలకు సంబందించి రెవెన్యూ(31),హౌసింగ్(8),పంచాయతీ (5) ఇతర శాఖలు(30) సంబంధిత అధికారులకు పరిష్కారం కొరకు తగు ఆదేశాలు చేశారు. ఈ ప్రజావాణీ లో మహబూబాబాద్ ఆర్డిఓ కృష్ణవేణి , డి.ఆర్.డి.ఎ మధుసూధనరాజు, సి.పి.ఓ సుబ్బారావు, డి సి ఓ వెంకటేశ్వర్లు, ట్రైబల్ వెల్ఫేర్ ఉపసంచాలకులు దేశీరాం,బి.సి డెవలప్మెంట్ అధికారి నరసింహస్వామి, సర్వే ల్యాండ్ అధికారి నరసింహమూర్తి, పరిశ్రమల అధికారి శ్రీమన్నారాయణ, డి.పి.ఓ హరిప్రసాద్, డి.డబ్లు.ఒ ధనమ్మ, డిడి గ్రౌండ్ వాటర్ సురేష్, ఆర్ అండ్ బి ఈ ఈ భీమ్లా నాయక్, ఎంప్లాయిమెంట్ అధికారి రజిత,ఎల్.డి.ఎం ఆర్.సత్యనారాయణ మూర్తి, పెన్షన్ అధికారి శంకర్, తదితరులు పాల్గొన్నారు.



# రెవెన్యూ గ్రామసభల ద్వారా ఆర్జీలను స్వీకరించి నూతన చట్టం ప్రకారం భూ సమస్యలు పరిష్కారానికి చర్యలు

## భూ భారతి చట్టం అమలులో దంతాలపల్లి మండలాన్ని జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక రైతులు భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో ఉచితంగా దరఖాస్తులు సమర్పించుకోవచ్చు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 5 (సాక్ష్యం న్యూస్):
భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు, ప్రజలు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. సోమవారం దంతాలపల్లి మండలం పెద్ద ముప్పారం, ఆగాపేట, రాజవరం, మేఘతండా, దుబ్బతండా రెవెన్యూ గ్రామ పరిధిలో ఏర్పాటు చేసిన భూ భారతి రెవెన్యూ సదస్సుకు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తున్న తీరును పరిశీలించారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి చట్టం అమలులో భాగంగా 28 జిల్లాల్లో భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మన జిల్లా నుండి దంతాలపల్లి మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన నేపథ్యంలో, భూ సమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సులో పాల్గొనాలని, దరఖాస్తులు స్వీకరించి నూతన



చట్టం ప్రభుత్వ ఆదేశాల ప్రకారం భూ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు, గతంలో ప్రజలు తహసీల్దార్,ఆర్డీఓ లేదా కలెక్టర్ కార్యాలయాలకు వెళ్లాల్సి వచ్చేదని, కానీ ఇప్పుడు అధికారులు స్వయంగా గ్రామాలకే వచ్చి ప్రజల సమస్యలను స్వీకరిస్తున్నారని తెలిపారు. అధికారులు దరఖాస్తులను పరిశీలించి, వేరిఫికేషన్ ద్వారా అర్హతను నిర్ధారించిన తర్వాత వారికి సంబంధిత ఉత్తర్వులు జారీ చేస్తారని తెలిపారు.మీ సేవా కేంద్రాలలో దరఖాస్తు ఫీజు ఉంటుందని,ఈ రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు పూర్తిగా ఉచితంగా స్వీకరించబడతాయని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఉదయం 9 :00 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు అధికారులు గ్రామంలోనే అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. అందరూ దరఖాస్తు ఫారమ్‌ను సమర్పించాలన్నారు. ఫారమ్ నింపడంలో ఎలాంటి సందేహాలు ఉంటే,సహాయం కోసం ప్రత్యేక సహాయ కేంద్రం ఏర్పాట్లు చేయబడినట్లు తెలిపారు. రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నెల రోజుల్లో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రెవెన్యూ సదస్సులకు హాజరయ్యే ప్రజలకు సౌకర్యార్థ వేసవి నేపథ్యంలో త్రాగునీరు, కుర్చీలు తదితర తగిన ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు, ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్, దంతలపల్లి తహసీల్దార్ యు.సునీల్ రెడ్డి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి బొల్లు నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో ఓయూ లో ఘనంగా డా.ఎర్రోళ్ల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

సికింద్రాబాద్, సాక్ష్యం మే 5:
తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ డా.ఎర్రోళ్ల శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద బీఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి బోల్లు నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్వి నాయకులు నాగరం ప్రశాంత్ ,నాగేందర్ రావు కోదాటి,నిఖిల్ పటేల్ ,దేవంశ్ ,ధీరజ్ ,లెనిన్ ,అంజి ,శ్రవణ్ ,క్రాంతి , రవి,శ్రీకాంత్ ,మహేష్ ,పాల్గొన్నారు.





తులసి ఆకులు తీసుకోవడం వల్ల

# ఎన్నో ప్రయోజనాలు

**చలికాలంలో సీజనల్ వ్యాధులు రావడం కామన్ అందుకే కొన్ని రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల వాటి నుంచి బయట పడవచ్చునని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.. చలికాలంలో డ్రై ఫ్రూట్స్ తినడం మంచిది.అలాగే తులసి, పుదీనా, అల్లం వాటిని కూడా తీసుకుంటూ ఉండాలి..**

ఈరోజు మనం చలికాలంలో తులసిని తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.. తులసి ఆకులలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ ,యాంటీ ఫంగల్ మొదలైన లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి పలు శారీరక సమస్యల నుంచి బయటపడేస్తుంది. తులసి ఆకులు గుండెల్లో మంట అజీర్ణం లాంటి ఎన్నో సమస్యల నుంచి ఉపశమనం కలిగేలా చేస్తాయి.. ఇంకా ఎన్నో సమస్యల నుంచి విముక్తి కలిగేలా చేస్తుంది.. అలాగే రోజూ నాలుగు ఆకులను తినడం వల్ల ఎన్నో అనారోగ్య సమస్యలు నయం అవుతాయి.. అలాగే రక్తపోటును కంట్రోల్ చేస్తాయి. గుండెపోటు లాంటి సమస్యలను తగ్గిస్తుంది. నోటి దుర్వాసన సమస్యలతో ఇబ్బంది



పడుతున్న వారు తులసి ఆకులను నిత్యం నమిలి తీసుకోవాలి. ఇలా చేస్తే అందులో ఉండే గుణాలు నోట్లోని బ్యాక్టీరియాని చంపి నోటి దుర్వాసన తగ్గిస్తాయి. తులసి ఆకులను ఖాళీ కడుపుతో తీసుకోవడం వలన కడుపు సమస్యలు ఉండవు. జీర్ణక్రియ ఆరోగ్యంగా ఉంటుంది.. చర్మ సమస్యలను, జుట్టు సమస్యలను కూడా తగ్గిస్తుంది.. తులసి ఔషాదాల నిలయం.. ఒక్కటని కాదు ఎన్నో రోగాలకు చెక్ పెడుతుంది..రోజూ నాలుగు ఆకులు తినడం మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.. నోట్ : ఇంటర్నెట్ లో సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వార్తను పబ్లిష్ చేస్తున్నాము. ప్రయత్నించే ముందు సంబంధిత నిపుణుల సలహాలను పాటించవలసిందిగా మనవి. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు ఎన్టీవీతెలుగు.కామ్ బాధ్యత వహించదు.

# పాలల్లో పంచదారకు బదులు తేనెతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు

పాలు ఆరోగ్యానికి చాలా మంచిది.. శరీరానికి కాలసిన పోషకాలను అందిస్తుంది.. చలికాలంలో పాలను తీసుకోవడం వల్ల శరీరాన్ని వెచ్చగా ఉంచడంతోపాటు ఆర్థరైటిస్ నొప్పి నుంచి ఉపశమనం కలిగిస్తుంది. కొంతమంది బాదం, ఖర్జూరం వేడి పాలతో కలిపి తింటుంటారు. మరికొందరు చిటికెడు పసుపు లేదా దాల్చిన చెక్క పొడిని పాలల్లో కలుపుకుని తాగుతారు. పాలల్లో పంచదారకు బదులు తేనెను వేసుకొని వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..

పాలల్లో తేనెను వేసుకొని తాగడం వల్ల రుచి పెరగడం మాత్రమే కాదు.. మరెన్నో ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు..తేనె కలిపిన పాలలో ప్రోటీన్, జింక్, విటమిన్ డి, విటమిన్ ఎ, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. రోగని రోధక శక్తి కూడా పెరుగుతుంది. పాలల్లో కాల్షియం, విటమిన్ డి బలమైన ఎముకలను నిర్మించడంలో దోహదపడుతుంది.. ఈ రెండింటిలో అధిక మొత్తంలో కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లు ఉంటాయి. ఇది శక్తిని అందించడంలో సహాయపడుతుంది. చలికాలంలో జీర్ణకోశ సమస్యల నుంచి ఉపశమనం పొందాలంటే పాలల్లో తేనె కలుపుకుని తాగాలి. పాలల ్లో ప్రోబయోటిక్స్ ఉంటాయి. ఇవి తేనెలోని సూక్ష్మజీవులతో కలిసి జీర్ణాశయంలో మంచి బ్యాక్టీరియాను ఉత్పత్తి చేస్తాయి.. దాంతో గ్యాస్ సమస్యలు తగ్గిపోవడం మాత్రమే కాదు, గుండె జబ్బులను తగ్గిస్తుంది.. గుండె పనితీరును మెరుగు పరుస్తుంది.. అలాగే ఈ కాలంలో జలుబు, దగ్గు, ఆస్తమా వంటి సమస్యలతో బాధపడేవారి ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉండాలంటే తేనెతో పాలు కలుపుకుని తాగాలి.. ఈ పానీయంలో యాంటీ ఆక్సిడెంట్, యాంటీ బాక్టీరియల్ పదార్థాలు ఉంటాయి.. ఈరెండింటిని కలిపి రోజు తాగితే శరీరానికి చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు..



# చలికాలంలో బరువు పెరుగుతున్నారా?

చలికాలంలో ఎన్నో వ్యాధులు రావడం మాత్రమే కాదు.. బరువు కూడా పెరుగుతారని నిపుణులు చెబుతున్నారు.. చలికాలంలో శరీరం సహజంగా అధిక క్యాలరీలు, కార్బోహైడ్రేట్లు అధికంగా ఉన్నటువంటి ఆహారాలను కోరుకుంటుంది.. దాంతో పాటుగా ఎండ తీవ్రత కూడా తక్కువగా ఉండడం వలన మానసిక స్థితిని ప్రభావితం చేస్తుంది. ఈ సీజన్ సీజనల్ ఎఫెక్టివ్ డిసార్డర్ అనే పరిస్థితికి దారితీస్తుంది.. అందుకే ఎక్కువగా మనం అలాంటి ఫుడ్ కోసం వెతుకుతాము.. అధిక క్యాలరీలు ఉన్న ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవడం వల్ల బరువు కూడా పెరిగిపో తారు.. బరువును కంట్రోల్ చేసే కొన్ని టిప్స్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం..

వాకింగ్ లేదా జాగింగ్ లాంటి వ్యాయామాలు చేయాలి. ఈ చర్యలు జీవితంలో భాగమై ఉండాలి. యోగ చేయాలను కుంటే బయటకు వెళ్ళడానికి వీలు లేకపోతే.. ఇంట్లోనే ఉండి యోగ వంటివి చేస్తుండాలి.. తినే సమయంలో తిండి పై దృష్టి పెట్టడం చాలా మంచిదని చెబుతున్నారు వైద్యులు. మొబైల్ ఫోన్స్ , టీవీ చూస్తూ తినడం వలన ఎక్కువగా తినడానికి ఆస్కారం ఉంటుంది. అందువలన తినే సమయంలో ఆహారం విషయంలో శ్రద్ధ వహించాలి.. అందులోనూ షుగర్ , కొవ్వు ఎక్కువ మోతాదు కలిగిన పదార్థాలు, డీప్ ఫ్రై వంటి ఆహారాలను పక్కకు పెట్టి.. తాజా కూరగాయలు, పండ్లు, తక్కువ కొలెస్ట్రాల్ కలిగి నటువంటి పదార్థాలను తీసుకోవడం ఉత్తమం.. కొలెస్ట్రాల్ కంట్రోల్లో ఉంటుంది.. నీళ్లను ఎక్కువగా తాగాలి..చల్లని వాతావరణంలో హైడ్రేటెడ్ గా ఉండటానికి హెర్బల్ టీ లేదా వెచ్చని నిమ్మకాయ నీరు వంటి వెచ్చని పానీయాలను ఎంచుకోండి. సరైన ఆర్ద్రీకరణ జీర్ణక్రియలో సహాయపడుతుంది.. ప్రశాంతంగా నిద్ర పోవాలి.. రాత్రి 9 గంటల ప్రాంతంలో పడుకునే విధంగా టైమును కేటాయించుకోవాలి. ఆ సమయంలో పడుకుంటే తగినంత నిద్రతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలి ఉంటుంది.. ఒత్తిడి లేకుండా ఉంటే బరువు కూడా పెరగరని నిపుణులు చెబుతున్నారు.. సీజనల్ ఫ్రూట్స్ తీసుకోవడం మంచిది.. నోట్ : ఇంటర్నెట్ లో సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వార్తను పబ్లిష్ చేస్తున్నాము. ప్రయత్నించేముందు సంబంధిత నిపుణుల సలహాలను పాటించవలసిందిగా మనవి. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు ఎన్టీవీతెలుగు.కామ్ బాధ్యత వహించదు.

# పెరుగుతున్న నిత్యావసర ధరలు

**అడ్డూ అదుపు లేకుండా పెరుగుతన్న నిత్యావసరాల ధరలు సామాన్య,మధ్య తరగతి ప్రజలకు పట్టపగలే చుక్కలు చూపిస్తున్నాయి. ఉప్పు, పప్పు, నూనె, పెట్రోల్.. ఇలా అన్నింటి ధరలు అందనంతగా పెరిగిపోతున్నాయి. వీటికి తోడు మందుల ధరలు కూడా సైలెంట్‌గా పెంచేశారు.**

ఇప్పుడు సరిహద్దు ఉద్రిక్తతల నేపథ్యంలో ధరలు మరింతగా పెరిగే ప్రమాదం ఉందని అంటున్నారు. వ్యాపారులు కూడా సమయం చూసి ధరలు పెంచేస్తున్నారు. గతంలో ఎప్పుడూ లేనంతగా ధరలు దాడి చేస్తున్నాయి. పెట్రో ధరలతో అన్నిరకాల వస్తువుల ధరలు దాదాపు రెండింతలు అయ్యాయి. చాయ్ సింగిల్ కనీసం 15 రూపాయలుగా అమ్ముతున్నారు. మూడేళ్లలో నెలసరి ఇంటి ఖర్చులు ఏకంగా 5 వేలు దాటేశాయి. ఈ ధరాఘాతంతో బతకలేక సామాన్యులు బెంబేలెత్తి పోతున్నారు. ఈ ధరలకు తోడు కరెంటు బిల్లులు, పెట్రోల్ బాదుడు కూడా అదనంగా వచ్చి చేరింది. ప్రభుత్వాలు ధరలను అరికట్టే చర్యలకు పూనుకోవడం లేదు. ధరలు పెరగడం సహజం అన్న ధోరణిలో ఉన్నారు. తమకు అందుబాటులో ఉన్న పెట్రోల్, గ్యాస్, విద్యుత్ తదితర వస్తువులపై వడ్డింపులు వేస్తూనే ఉన్నారు. దీనికితోడు జీఎస్టీ వడ్డింపులు శరాఘతంగా మారాయి. సామాన్యులు బతకడం దుర్లభంగా మారింది. ధరల పెరుగుదలను తలచుకుంటేనే మధ్య తరగతి ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఇంటి ఖర్చు సగటున నెలకు రూ.5వేలకు పైగా పెరిగింది. ప్రతి ఒక్కరిపైనా ఏటా 5 నుంచి 10 శాతం పెంపుతో అదనపు భారం తప్పదు. పంటలు దెబ్బతిని గ్రామాల్లో ఉపాధి కరవైంది. అటు పనుల్లేక, ఇటు ఖర్చులు పెరిగి ఇబ్బందులు పడుతున్నారు. కందిపప్పు, మినప్పప్పు, పెసరపప్పుల ధరల్లో పెరుగుదల అధికంగా ఉంది. కరోనా సమయంలో ధరలు భారీగానే పెరిగినా తర్వాత కాస్త నెమ్మదించాయి. కొంతకాలంగా నిలకడగా సాగుతున్నాయి. గతంలో 3 నెలలకు రూ.333 ఉండే రీఛార్జ్.. ఇప్పుడు రూ.666కు చేరింది. దీనికి తోడు వై-ఫై రూపంలో నెలకు రూ.500 వరకు అదనపు భారం తప్పట్లేదు. కేబుల్ టీవీ ఖర్చు రూ.250 వరకు అదనం. ఒక్కో ఓటీటీ ఛానెల్‌కు సగటున రూ.500 చొప్పన నాలుగు తీసుకున్నా.. రూ.2 వేలు. అంటే నెలకు రూ.166 చొప్పన ఖర్చవుతుంది. ఒక్కో కుటుంబంపైనా మొబైల్, కేబుల్ బిల్లుల రూపంలోనే నెలకు రూ.2వేల వరకు అవుతోంది. వై-ఫై, ఓటీటీ తీసుకున్న కుటుంబాలకు నెలకు రూ.1,000 చొప్పన తప్పట్లేదు. 2019 మధ్యలో వంటగ్యాస్ సిలిండర్ ధర రూ.600 వరకు ఉంది. ప్రస్తుతం సిలిండర్ ధర రూ.950అయింది. అప్పటితో పోలిస్తే రాయితీ కూడా తగ్గిపోయింది. రూ.15 చొప్పనే నామమాత్రంగా ఇస్తున్నారు. నెలకు ఒక సిలిండర్ లెక్కన చూస్తే.. ఒక్కో కుటుంబంపై రూ.372 చొప్పన భారం పడుతోంది. ఇక పెట్రోల్, డీజిల్ ధరల గురించైతే చెప్పనక్కర్లేదు. చిరు వ్యాపారులు, ప్రైవేట్ ఉద్యోగులకు ద్విచక్రవాహనం భారమైపోయింది. నెలకు సగటున 25 లీటర్ల పెట్రోల్ లెక్కన చూసినా రూ.1,100 వరకు ఖర్చు పెరిగింది. 2019లో రూ.75లోపు ఉన్న పెట్రోల్ ధర.. ప్రస్తుతం రూ.121 వరకు చేరింది. లీటరుకు రూ.45కు పైగానే పెరిగింది. ఇంజిన్ ఆయిల్ ధర రూ.300 నుంచి రూ.500కు చేరింది. ఇప్పుడు రష్యా-ఉక్రెయిన్ యుద్ధంతో మరింత ఎగిశాయి. బ్రాండెడ్ టీపొడి ధర గతంలో కిలో రూ.540 ఉండేది. ప్రస్తుతం రూ.780 చొప్పన విక్రయిస్తున్నారు. అల్లం, యాలకులు, తులసి, అశ్వగంధ వంటి ఉత్పత్తులతో తయారయ్యే ఒక సంస్థ టీ పొడి.. 2019లో రూ.380 ఉండేది. ప్రస్తుతం రూ.560కి చేరింది. లీటర్ పాల ధర గతంలో రూ.55 నుంచి రూ.58 మధ్య ఉండేది. ఇప్పుడు సగటున రూ.64 నుంచి రూ.68 వరకు ఉంది. నెలకు 30 లీటర్లకు రూ.300 అదనంగా ఖర్చవుతోంది. సబ్బులు, డిటర్జెంట్ ఉత్పత్తుల ధరలూ.. 30 శాతం వరకు పెరిగినట్లు అంచనా. వీటికి తోడు ఇంట్లో వాడే ఒంటి సబ్బులు,ఫేస్‌క్రీమ్, షాంపూ ధరలూ రెట్టింపయ్యాయి. పాత్రలు కడిగే సబ్బు ధర మూడేళ్ల కిందట రూ.45 ఉంటే ఇప్పుడు అది 51 శాతం పెరిగి.. రూ.68కి చేరింది. టూత్‌పేస్ట్ ధర 2019లో రూ.79 ఉంటే.. ఇప్పుడు రూ.96 రూపాయలకు పైగానే ఉంది. ఇలా చెప్పకుంటూ పోతే అన్ని రకాల వస్తువులపైనా ధరలు పెరిగాయి. ఉల్లిపాయల ధరలు 25కిలో దగ్గర స్థిరంగా ఉన్నాయి. అయితే ఇవన్నీ కూడా తగ్గింప ప్రయత్నాలు చేయడం లేదు.



# ఆదివారం రోజు ఆలస్యంగా నిద్ర లేస్తున్నారా..?



**వీకెండ్ అంటే చాలామందికి ఎక్కడ లేని బద్ధకం వస్తుంది.. సూర్యోదయం అయినా కూడా నిద్ర లేవకుండా కొంతకంగా అలాగే పడుకొని ఉంటారు. వారం అంతా ఉరుకుల పరుగులు తీస్తూ కంటి నిండా నిద్ర లేనివారు ఆదివారం ఎంచక్కా గురక పెట్టి మరి పదింటి వరకు పడుకొని నిద్రపోతూ ఉంటారు..కొందరు అసలు నిద్రలేవరు.. ఇక హాస్టల్ లో ఉండేవారు సాయంత్రం వరకు పడుకుంటారు.. అలా పడుకోవడం మంచిదికానీ వైద్యులు చెబుతుంన్నారు... ఏం జరుగుతుందో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం..**

వారాంతాల్లో 90 నిమిషాలు ఎక్కువ సమయం నిద్రపోతే కడుపులో గట్ బ్యాక్టీరియా డెవలప్ అవుతుందట.. దీనివల్ల హార్ట్ ఎటాక్, స్ట్రోక్, ఒబెసిటి వంటి తీవ్రమైన అనారోగ్యాలకు కారణం ఆవుతుందట. ఎక్కువ సమయం పాటు పడుకోవడం, ఉదయం ఆలస్యంగా నిద్రలేవడం వల్ల రోజూవారి భోజన సమయాలు డిస్టర్బ్ అవుతాయి. ఈ డైట్ మెస్ శరీరంలో ఇన్ ఫ్లమేషన్ కు కారణం అవుతుందని నిపుణులు చెబుతున్నారు.. ఉదయం ఎక్కువ సమయం పాటు నిద్రపోయే వారు తినే ఆహారం అంత హెల్దీగా ఉండదని, చక్కెర కలిగిన పానీయాలు ఎక్కువగానూ, పండ్లు, గింజలు తక్కువ గానూ తింటారని పరిశోధకులు అభిప్రాయపడుతున్నారు.. ఇలా చెయ్యడం వల్ల ఎన్నో సమస్యలు వస్తాయని చెబుతున్నారు.. బాడీ క్లాక్‌లో అంతరాయం వల్ల బరువు పెరగడం, గుండె సమస్యలు రావడం, మధుమేహం బారిన పడడం వంటి ప్రమాదాలు ఎక్కువగా ఉంటాయట. అలాగే కొన్ని రకాల మైక్రోబ్స్ వల్ల గుండె జబ్బులు, మధుమేహం వంటి దీర్ఘకాలిక అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉంటుంది. జీర్ణవ్యవస్థలో దాదాపు 17 రకాల బ్యాక్టీరియా జాతులను గుర్తించారట.. బరువు కూడా భారీగా పెరిగే అవకాశాలు ఉన్నాయట.. ఇంకా కొన్నిసార్లు ప్రాణాలు కూడా పోవచ్చునని చెబుతున్నారు.. సో బీర్ కేర్ ఫుల్ మిత్రమా..

## అనాధశ్రమంలో జన్మదిన వేడుకలు





**కోదాడ మే 5 (సాక్ష్యం)** అఖిల భారత యువజన సమైఖ్య ఏఐవైఎఫ్ చిలుకూరు మండల అధ్యక్షుడు అనంతుల రాము ఉష దంపతుల కుమార్తె చిన్విత(శ్రీ 10వ జన్మదిన వేడుకలను కోదాడలో ఉన్న అనాధా(శమంలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు..చిన్విత(శ్రీ జన్మదినం సందర్భంగా అనాధలకు, పేదలకు సేవ చేయాలనే సదుద్దేశంతో అన్నదానం కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అనాధ(శమంలో కేక్ కట్ చేసి చిన్నారులకు పంపిణీ చేశారు. అనాధ(శమంలో పిల్లలకు అన్నదానం చేయడం ఎంతో సంతృప్తి ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో అనంతుల కౌసల్య, అనాధా(శమం సిబ్బంది చిన్నారులు ఉన్నారు...

## అకాల వర్షంతో నష్టపోయిన రైతన్నలను ఆదుకుంటాం

– తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తది
– పంటనష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందజేస్తాం
– కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం – మెదక్ ఎమ్మెల్యే డా మైనంపల్లి రోహిత్



**మెదక్ జిల్లా ప్రతినిధి సాక్షి న్యూస్ 5 మే** అకాల వర్షంతో నష్టపోయిన రైతన్నలను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని సోమవారం మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అకాల వర్షం, ఈదురు గాలులతో పంట నష్టపోయిన రైతులను పంట నష్టపరిహారంతో పాటు అన్ని విధాలుగా ఆదుకునేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెల్తామని ఆయన అన్నారు. తడిసిన ప్రతి ధాన్యపు గింజను కూడా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, ఏ ఒక్క రైతు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం అని, రైతులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తినా ప్రభుత్వం ఆదుకుంటుందని తెలియజేశారు. అంతే కాకుండా ప్రభుత్వం నుండి రైతులకు రావాల్సిన నష్టపరిహారం ఇప్పించడంలో ప్రభుత్వంతో మాట్లాడి నష్టపరిహారం అందాల్సిన ప్రతి యొక్క రైతుకు ఇప్పించేందుకు చొరవ తీసుకుంటానని స్పష్టం చేశారు.

## సౌకర్యాలు లేని పెట్రోల్ పంపులపై చర్యలు తీసుకోవాలి



**నారాయణఖేడ్ మే 05( సాక్ష్యం న్యూస్ )** కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గణపతి మాట్లాడుతూ నారాయణఖేడ్ మండల పరిధిలో ఉన్న కొన్ని పెట్రోల్ పంపు లలో హెర్ మరియు టాయిలెట్ సౌకర్యాలు పెట్టడం లేదు దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అలాగే పెట్రోల్ పంపు లలో మ్యాన్ పవర్ సరిపడా పెట్టడం లేదు 8 మంది అవసరం ఉంటే నలుగురు తోనే పని చేపిస్తున్నారు అందులో పని చేసే వారికి ఈఎస్ఐ –పీఎఫ్ కల్పించడం లేదన్నారు కొన్ని సందర్భాల్లో ప్రజలు పెట్రోల్ పోసుకున్న తర్వాత అమౌంట్ కొంతమంది మర్చిపోతే తిరిగి ఇవ్వడం లేదని వాపోయారు ఈ ఘటన రాయిపల్లి రూట్ భారత్ పెట్రోల్ పంపు లో జరిగిందని అన్నారు ప్రజలకు పెట్రోల్ పంపు యజమాన్యాలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం సౌకర్యాలు లేకుండా నడిపిస్తున్నారని అన్నారు అధికారులు రక్షణ చేసిసౌకర్యాలు లేని పెట్రోల్ పంపు లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రెస్‌మీట్‌లో కెపిఎస్ నాయకులు రఘు రమేష్ తెలిపారు.

## ఇందిరమ్మ కాలనీ వద్ద అండర్పాస్ బ్రిడ్జి నిర్మాణం చేయాలని సిపిఎం చేస్తున్న ధర్నాను విరమింపజేసిన ఆర్డీవో గోపి రామ్

– ఎన్‌హెచ్‌డిఈ రాజారామ్ జనగాం, సిఐ దామోదర్ రెడ్డి





**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్** జనగామ : హైదరాబాద్ రోడ్డు నుండి పసరమడ్ల స్టేజి వరకు నిర్మిస్తున్న ఎన్ హెచ్ ఐ 365/%ఎ% బైపాస్ రోడ్డు పై రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల వద్ద అండర్పాస్ బ్రిడ్జి నిర్మాణం చేయకుండా రోడ్డు నిర్మాణం చేయడం వలన జనగామ పట్టణ ప్రజలకు ఇందిరమ్మ కాలనీవాసులకు ఏసి రెడ్డి నగర్ డబుల్ బెడ్ కాలనీ వాసులకు మూడో విడత ఇందిరమ్మ లబ్ధిదారులకు అదేవిధంగా ఎల్లంల పెంబర్తి సిద్ధంకి చౌదర్పల్లి ఓబుల్ కేశపురం పెద్దరామచర్ల పోచనపేపట(ప్రజలకు సుమారు పదివేల జనాభాకు రాకపోకలకు తీవ్రమైన ఇబ్బందులు కలుగుతాయని అధికారుల దృష్టికి తీసుకొచ్చిన పట్టించుకోకపోవడంతో సిపిఎం ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల వద్ద బైపాస్ రోడ్డుపై 101 రోజు నుండి రిలే దీక్షలు చేయడం జరుగుతుంది. జిల్లా అధికారులు స్పందించి సోమవారం రోజున దీక్ష శిబిరం వద్దకు జనగామ ఆర్డీవో గోపి రాము ఎన్ హెచ్ ఐ డి ఈ రాజారాం జనగామ సిఐ దామోదర్ రెడ్డి గారు వచ్చి దీక్షా శిబిరం వద్ద ఉన్న నాయకులతో మాట్లాడి ప్రజలతో మాట్లాడి అండర్ పాస్ బ్రిడ్జికి నిర్మాణానికి సహకరించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చి దీక్షలను విరమింప చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకత్వం అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనుక రెడ్డి మాట్లాడుతూ అండర్ పాస్ బ్రిడ్జికి సహకరించాలని జనగామ జిల్లాలో ఉన్న అన్ని అఖిలపక్ష పార్టీలను ప్రజాసంఘాలను కోరడంతో పాటు భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి మరియు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సిపిఎం ఆధ్వర్యంలో సహకరించాలని కోరడం జరిగింది . అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అభివృద్ధి జరిగితే ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలి కానీ ఆ బైపాస్ రోడ్ లో అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించకపోతే ఆ ప్రజలందరికీ నష్టం జరుగుతుందని ఆ దారినవెళ్లే మహిళలకు వృద్ధులకు పిల్లలకు నడక దారిన వెళ్లేవారికి ఇబ్బందులు ఏర్పడడమే కాకుండా రక్షణ లేకుండా పోతుందన్నారు అధికారులు ముందుచూపు లేకుండా గతంలో డి పి ఆర్ చేయడం వలన ఇలాంటి ఇబ్బందులు తలెత్తున్నాయని దీన్ని సవరించి అండర్పాస్ బ్రిడ్జి నిర్మాణం జరిగే విధంగా జిల్లా అధికారులతో పాటు అన్ని పార్టీలు కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు అదేవిధంగా ఈ పోరాటాన్ని సహకరించిన ఎంపీ ఎమ్మెల్యే జిల్లా అధికారులకు అఖిలపక్ష పార్టీల జిల్లా నాయకులకు పార్టీ కార్యకర్తలకు నాయకులకు కనకా రెడ్డి కృతజ్ఞతలు చెప్పారు రోడ్డు నిర్మాణం చేయకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈ అహల్య బొట్ల శేఖర్ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ జిల్లా కమిటీ సభ్యులు ఎండి అజారుద్దీన్ %ఎ%. వెంకట మల్లయ్య పల్లెర్ల లలిత బి ప్రశాంత్ %జూ% శ్రీకాంత్ అంజమ్మ రమావత్ మిత్య నాయక్ సురేష్ నాయక్ సుమ జి మల్లేష్ దారాత్ మహేందర్ రజిత వెంకటేష్ సంపత్ హరీష్ సుగుణ స్వప్న మల్లిక రజిత ఎల్లమ్మ ఉప్పలయ్య పరమేశ్వరి లక్ష్మి పారిజాత మైబెల్లి గాడి శివ భాస్కర్ సారమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పది జిల్లా టాపర్ తాళ్లూరి రేఖశ్రీకు ఆస్క్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

**కోదాడ,మే 05 (సాక్ష్యం)** అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రం (ఏఎస్ కే)కోదాడ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెస్ కళాశాల లో నిర్వహించే ఉచిత పాలిటెక్నిక్, టీఎస్ఆర్ జెసి ఎంట్రెన్స్ శిక్షణ కేంద్రంలో ఇటీవల పదవ తరగతి ఫలితాలలో జిల్లా టాపర్ గా నిలిచిన జడ్ పి. హెచ్. ఎస్ కోదాడ కు చెందిన విద్యార్థిని తాళ్లూరి రేఖ(శీ ను 571 మార్కులు సాధించినందుకు గాను ఆస్క్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఏఎస్ కే అధ్యక్షురాలు బల్గూరి స్నేహ దుర్గయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రజా చైతన్య వేదిక కన్వీనర్ ఎమ్మెస్ కళాశాల చైర్మన్ పందిరి నాగిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ,వినయం కలిగి ఉండి తల్లిదండ్రుల కష్టాన్ని చూస్తూ మీరు కూడా కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ లక్ష్యాన్ని చేరుకోవాలని అన్నారు. అదేవిధంగా మీరు ఉన్నత స్థానాలకు చేరుకొని ఈ సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. అదేవిధంగా రేఖ(శీ మంచి ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరచుకొని దాన్ని సాధించేందుకు కృషి చేయాలని అభినందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆస్క్ ప్రధాన కార్యదర్శి మాతంగి ప్రభాకర్ రావు,కళాశాల సీఈవో షేకు శ్రీనివాస రావు,జేఎల్ గురుకుల ఆడెపు వెంకటేశ్వర్లు,కోర్స్ డైరెక్టర్ యలమర్తి శౌరి,కోర్స్ కో– ఆర్డినేటర్ గంధం బుచ్చరావు,నందిపాటి సైదులు,చెరుకుపల్లి కిరణ్,జానకి రాములు,మీసాల రవి,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖేడ్ నియోజకవర్గంలో వలసలు నివారించాలి

– సిపిఐ పార్టీ ఎమ్మెల్సీ నేలికంటి సత్యం




**నారాయణఖేడ్ మే 05( సాక్ష్యం న్యూస్ )** సమావేశం అధ్యక్షులు కామ్రేడ్ ఆనంద్ నారాయణఖేడ్ నియోజకవర్గంలో పరి(శమలను ఏర్పాటు చేసి వలసలు నివారించాలని సిపిఐ పార్టీ ఎమ్మెల్సీ నెలికంటి సత్యం తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని తమకు పూర్తి నమ్మకం ఉందని తెలిపారు. సింగూరు జలాలు నారాయణఖేడ్ నియోజకవర్గానికి సాగుకు త్రాగుకు ఇవ్వాలని తెలిపారు. ఖేడ్ నియోజకవర్గాన్ని టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో అభివృద్ధిలో వెనుకకు నెట్టేసిందని తెలిపారు. నారాయణఖేడ్ లో ఆగస్టు 3న సిపిఐ పార్టీ జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభలలో ప్రధాన ఎజెండాగా నియోజకవర్గంలో పరి(శమల స్థాపనకై ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈటి నరసింహ, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్, సహాయ కార్యదర్శి ఆనంద్ కార్యవర్గ సభ్యులు రెహమాన్ దత్తు రెడ్డి చిరంజీవి,అశోక్, పుప్పాల అశోక్, ఇసాక్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఆర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలి

– జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



**మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 3 మే** సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా డిఆర్ఓ భుజంగరావు, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు ల తో కలిసి అదనపు కలెక్టర్ ఆర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా (56) ఆర్జీలను లిఅదనపు కలెక్టర్ లి స్వీకరించారు. ధరణి –19, పింఛన్లు –03, ఇందిరమ్మ ఇల్లు–10, ఇతర సమస్యలు 24 మొత్తం 56 దరఖాస్తులు స్వీకరించినైనదని తెలిపారు. ప్రజావాణిలో ఫిర్యాదుదారుల నుంచి వచ్చిన వివిధ సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్

– ఆధారాలతో దరఖాస్తు సమర్పించండి
– సమస్యల సత్వర పరిష్కరానికి సహకరించండి
– మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 5 మే** భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా చిల్పిచేడ్ మండలంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. భూ భారతీ పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులో భాగంగా సోమవారం మెదక్ జిల్లా చిలిపి చేడు మండలం రహీం గూడ, రాందాస్ గూడ గ్రామాలలో నిర్వహించిన సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా సదస్సు నిర్వహణ కోసం చేసిన ఏర్పాట్లను నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును పరిశీలన జరిపి, అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ, సత్వర పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని తహసీల్దార్ దృష్టికి తెచ్చి అప్పటికప్పుడే పరిష్కారం జరిగేలా చూడాలన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్న రెవెన్యూ సదస్సులను చిల్పిచేడ్ మండల రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. పైలెట్ మండలంలో సదస్సులు పూర్తయ్యాక, జిల్లాలోని అన్ని మండలాలలో రెవెన్యూ గ్రామాల వారీగా సదస్సులు నిర్వహిస్తారని అన్నారు. ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ.. మెదక్ జిల్లాలో భూభారతిలో పైలెట్ ప్రాజెక్టుగా చిలప్ చెడ్ మండలం ఎంపిక కావడం మండల వాసుల అదృష్టం అన్నారు రైతులు యొక్క ప్రతి సమస్య పరిష్కారం కావాలన్నారు. ఎమ్మెల్యే సునీత రెడ్డి మండలంలోని గన్య తాండలో భూ సమస్య బాగుందని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సదస్సులో నర్సాపూర్ ఆర్టీవో మహిపాల్ రెడ్డి, తహశీల్దార్ ఆంజనేయులు, సెక్రెటరీ సంజీవులు, డిప్యూటీ తాసిల్దార్ సఫి, రెవిన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావును గజమాలతో ఘనంగా సన్మానించిన మండల యువ నాయకులు!

కొడకంచి శివప్రసాద్ గౌడ్!

**సాక్ష్యం న్యూస్, శివంపేట.** శివంపేట మండలకాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొడకంచి శివప్రసాద్ గౌడ్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావును గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపిటిసి జంగం విజయ వెంకటేశం, బసంపల్లి శ్రీనివాస్ గౌడ్, శంకర్ గౌడ్, సతీష్ గౌడ్, తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.



## అకాల వర్షం వలన తెగిపోయిన కొండాయి బ్రిడ్జి అండర్ రోడ్



**ఏటూరు నాగారంమే 05 సాక్ష్యం) న్యూస్)** అకాల వర్షం వలన తెగిపోయిన కొండాయి బ్రిడ్జి అండర్ రోడ్ ను సోమవారం స్థానిక మాజీ ఉప సర్పంచ్ కురుసం మహేష్ ఆధ్వర్యంలో మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క ఆదేశాలమేరకు, ములుగు డీసీసీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలమేరకు. కొండాయి బ్రిడ్జి అండర్ రోడ్ మరమ్మతులు చేపట్టారు. కొండాయి స్థానిక ఉపసర్పంచ్ కుర్సం మహేష్ కొండాయి బ్రిడ్జి సమస్య శాశ్వతంగా త్వరలో పరిష్కారం కానున్నది. సమస్య ఏర్పడిన వెంటనే స్పందించి అభివృద్ధి పనులు చేపట్టిస్తున్న మంత్రి ధనసరి అనసూయ సీతక్కకి కృతజ్ఞతలు, ధన్యవాదములు గ్రామస్తులు, స్థానిక కార్యకర్తలు కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలిపారు.

బిఆర్ఎస్ పార్టీ నుండికాంగ్రెస్ పార్టీలోకి

## కండువా కప్పి ఆహ్వానించిన కడియం శ్రీహరి



**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:** జనగామ జిల్లా రఘునాథ పెల్లి మండలం లో కంచనపల్లి గ్రామంలో కడియం శ్రీహరి ఆధ్వర్యంలో సోమవారం రోజున కాంగ్రెస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో స్టేషన్ ఘణపుర్ నియోజవర్గ శాసనసభ్యులు కడియం శ్రీహరి గారి చేతుల మీదుగా బిఆర్ఎస్ పార్టీ నుండి మరియు ఇతర పార్టీల నుండి పెద్ద ఎత్తునసీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడియం శ్రీహరి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరడం నాకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.కార్యకర్తలు. గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## టీవైజెఎఫ్ నుంచి జహీరాబాద్ ప్రెసిడెంట్ ఖలీల్ తొలగింపు




**హైదరాబాద్ మే5( సాక్ష్యం న్యూస్ ) :** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జహీరాబాద్ అధ్యక్షుడు ఎండి ఖలీల్ ను తొలగిస్తున్నట్లు టీ వై జె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తనుగుల జితేందర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా టీ వై జె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ ఇక నుండి ఖలీల్ కు టి వై జె ఎఫ్ యూని యన్ కార్యక లాపాలకు, యూనియన్ కు ఎలాంటి సంబంధం లేదన్నారు. యూనియన్ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. త్వరలో నూతన కమిటీ ఏర్పాట్లు చేయనున్నట్లు వెల్లడించారు.

నారాయణ స్కూల్ పదవ తరగతిలో

## ఉత్తమ ప్రతిభ వంతులైన విద్యార్థి సన్మానం





**సాక్ష్యం న్యూస్ సదాశివపేట** సంగారెడ్డి జిల్లాలో నారాయణ స్కూల్ లోమే 5 సోమవారం 10వ తరగతి లో ప్రతిభావంతులైన విద్యార్థినీ విద్యార్థులను సన్మానించిన డాక్టర్ కూన వేణుగోపాలకృష్ణ ఐసీ మోహన్ ఈరోజు సంగారెడ్డిలోని నారాయణ స్కూల్‌లో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థిని విద్యార్థులను మరియు వారి యొక్క తల్లిదండ్రులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ ఎంత కష్టమైనా బాధ అయినా దుఃఖం అయినా సరే అనుకున్న లక్ష్యాన్ని సాధించేంతవరకు వి(శామించకుండా మీ యొక్క లక్ష్యసాధనలో ముందుకు సాగాలని అదేవిధంగా తల్లిదండ్రులు వారి యొక్క అభిరుచి తగట్టు ముందస్తు ప్రణాళికను సిద్ధం చేసుకోని పిల్లలను ప్రోత్సహించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ యొక్క ఫలితాలు సాధించడానికి విశేషంగా కృషి చేసిన అధ్యాపక బృందానికి రుద్రాక్ష మాలలతో సన్మానించడం జరిగింది. అదేవిధంగా విద్యార్థులకు మేమోటోస్ ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలోవల్లి కుమార్ లక్ష్మణ్ కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ మండలో ఏ వ్యక్తికి కష్టమొచ్చినా

# నేనున్నానంటూ బెండ రమేష్ అన్న





**మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 5 మే** మా మెదక్ మండలంలో ఇలాంటి వ్యక్తి ఉండడం మా మండల ప్రజల అందరికీ దేవుడు లాగా భావి చాలా సంతోషకరంగా ఉంది అలాంటిది అన్నను ఉన్నతపదిలో చూడాలని మండలం మొత్తం కోరుకుంటున్నాం ఉన్న అందుకు నాకు ఒక అన్న ఉన్నాడు అన్న ధైర్యంతో ఆపద ఉంటే అర్ధరాత్రి గాని స్పందించి ఆపదల నుంచి సమాజంలో నుంచి వెంటనే ఉన్న ఆపద నుంచి ఆయనకు వీలైనంత మటుకు అధికారులతో కానీ డాక్టర్లతో కానీ మాట్లాడుతూ మెదక్ మండల ప్రజలందరికీ అందరూ అన్నలు ఒకరి ఇంట్లో పెద్ద కొడుకుగా ఆడబిడ్డలకు అన్నగా తమ్ముడిగా తల్లిదండ్రులు లేని పిల్లలకు వాళ్ళ చదువుకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చొరవ తీసుకొని గవర్నమెంట్ స్కూల్స్ కానీ హాస్టల్లో కానీ కనిపిస్తూ ముందుకు వస్తున్న బెండ రమేష్ అన్న రాజకీయంలో ఇటువంటి పదవి లేకున్నా ఒక సామాన్య వ్యక్తిగా ఇవన్నీ చేయగలుగుతున్నా డు అదే మెదక్ మండల్ కు ఒక జడ్పిటిసిగా ఉంటే మటుకు మొత్తం రూపు రేఖలు మారుస్తాడని ఆశిస్తున్నాము జానకంపల్లి గ్రామానికి చెందిన నెల్లి నర్సింలు వికలాంగుడు 48 సంవత్సరాలు అనారోగ్యంతో మరణించడంతో అతనికి బొల్లారం బెండ రమేష్ 3000 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో జానకంపల్లి కాంగ్రెస్ నాయకులు దీటి వెంకటేశం మార్గం దేవయ్య నెల్లి నర్సింలు నేరాల ఆశయ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా బండారి గంగాధర్ జన్మదిన వేడుక!

## జన్మదినం సందర్భంగా శివాజీ విగ్రహం ఏర్పాటు!





**సాక్ష్యం న్యూస్,శివంపేట.** దేశంలోని పేద ప్రజలందరి తరుపున పోరాడి నిలిచిన మహనీయుల విగ్రహాలను వెనకబడిన మారుమూల గ్రామాలలో ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్ పర్సన్ డాక్టర్ గద్దర్ వెన్నెల అన్నారు.హిందూ బీసీ మహాసభ జాతీయ ప్రధానకార్యదర్శి బండారి గంగాధర్ ఆధ్వర్యంలో పిల్లుట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని గ్రంధాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి, బహుజన యుద్ధనౌక ఏపూరి సోమన్నతో కలిసి సోమవారం వెన్నెల ఆవిష్కరించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ శివాజీ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని నవ సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని ఆమె సూచించారు.అంతకు ముందు గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం ముఖ్య అతిథులను గంగాధర్ సంతోష దంపతులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

**అంగరంగ వైభవంగా బండారి గంగాధర్ పుట్టిన రోజు వేడుకలు**

జాతీయ సేవా రత్న అవార్డు గ్రహీత ప్రముఖ సంఘ సేవలు, మెదక్ జిల్లా కాంగ్రెస్ బీసీ నాయకులు బండారి గంగాధర్ 45వ పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. నర్సాపూర్ నుండి పిలుట్ల గ్రామం వరకు భారీ ర్యాలీ నిర్వహించి బి జి ఆర్ యువసేన సభ్యుల ఆధ్వర్యంలో గజమాలతో సత్కరించారు. అనంతరం శివాజీ మహారాజ్ విగ్రహం ఆవిష్కరించారు. బహుజన యుద్ధనౌక ఏపూరి సోమన్న బండారి గంగాధర్ పుట్టినరోజు సందర్భంగా పాట ను విడుదల చేయడం జరిగింది బిజిఆర్ యువసేన ఆధ్వర్యంలో ప్రముఖులకు సత్కరించడం జరిగింది. కులమతాలకు అతీతంగా హిందూ బహుజన సంఘాల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో హిందూ బీసీ మహాసభ జాతీయ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్ పటేల్ , మెదక్ జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, వెంకటస్వామి, రేణుక, నందు, అంబేద్కర్ ఆజాద్ నరేందర్, ముక్తబాయి, శివంపేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొడకంచి సుదర్శన్ గౌడ్, కొడకంచి శ్రీనివాస్ గౌడ్ బి జి ఆర్ యువసేన సభ్యులు, బహుజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ పలకరింపుల నడుమ

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**సాక్ష్యం న్యూస్ మే 05 తొర్రూరు ప్రతినిధి** తొర్రూరు పట్టణ కేంద్రంలోని శారద హైస్కూల్ లో 2003-04వ బ్యాచ్ పదవ తరగతికి చెందిన పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులతో కలిసి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మే ళనం సోమవారం పట్టణ కేంద్రంలోని సాంప్రదాయ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరుపుకున్నారు. పూర్వ విద్యార్థులందరి ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ 22 సంవత్సరాల నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. ఇన్నేళ్ల తరువాత వారంతా ఒక చోట చేరి నాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆనందంగా గడిపారు. చిన్ననాటి నాటి మిత్రులను కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేవు. ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యా బుద్ధులు నేర్పిన ఆనాటి గురువులు శారద హై స్కూల్ హెచ్ఎం టి.శారద లక్ష్మీనరసింహారావు, ఉపాధ్యాయులను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో విద్యార్థులు వారి యొక్క అనుభవాలను ప్రస్తుతం వాళ్లు చేస్తున్న వృత్తి ఉద్యోగాలు, కుటుంబ సభ్యుల గురించి చెబుతూ భావోద్వేగానికి గురయ్యారు. ఫంక్షన్ హాల్ మొత్తం ఒక పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతుల వరం అన్నదాత సుఖీభవ పథకం

## - విధివిధానాలతో పాటు..అర్హుల గుర్తింపు ప్రక్రియ - ఈనెలలోనే ప్రారంభించేలా ప్రభుత్వం కసరత్తు

**అమరావతి, మే5 సాక్ష్యం న్యూస్,** అన్నదాత సుఖీభవ పథకం అమలుకు ఎపి లోని కూటమి ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టిం. కౌలు రైతులను ఆదుకునేందుకు ఇప్పటికే ఈ పథకం ప్రకటించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు దీనిని అమలు చేయబోతున్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోం.. ఇప్పటికే పలు హామీలను అమలు చేస్తుండగా.. మే నెలలో మరో రెండు పథకాలను నెరవేర్చేందుకు సిద్ధమైం. వీటిలో ముఖ్యమైన అన్నదాత సుఖీభవ పథకం. దీనికింద ప్రభుత్వం ఒక్కో రైతుకు రూ.20 వేలు చొప్పున సాయం అందజేయనుం. ఈ పథకాన్ని సొంత భూమి లేని కౌలు రైతులకు కూడా అంంచాలని నిర్ణయించిం. ప్రభుత్వం అంంచే రూ.20 వేలను.. మూడు విడతల్లో ఇస్తారు. ఈ రూ. 20 వేలల్లో పిఎం కిసాన్ పథకం కింద వచ్చే పథకం కింద ఇచ్చే రూ.6 వేలు కూడా కలుపుతారు. అటవీ భూములపై హక్కులు ఉన్నవారికి కూడా ఈ పథకం వర్తిస్తుం. ఈ పథకానికి సంబంధించి వ్యవసాయశాఖ అధికారులు రైతుల వివరాలను పరిశీలించి, అర్హుల జాబితాను తయారు చేస్తారు. ఈ నెల 20వ తేదీలోగా ఈ జాబితాను వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని ప్రభుత్వం సూచించిం. పూర్తి వివరాలు సేకరించిన తరవాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ పథకాన్ని ఈ నెలలోనే ప్రారంభించేందుకు సిద్ధగా ఉన్నారు. ఈ పథకం అమలుకు సంబంంచి వ్యవసాయశాఖ తాజాగా మార్గదర్శకాలు విడుదల చేసిం. కాగా ఇప్పటికే మరణించిన లబ్ధిదారుల పేర్లను తొలగించడం, భూ రికార్డులకు అనుగుణంగా లబ్ధిదారుల నమోదు, రైతుల ఐడీ నంబర్లు, పెండింగ్‌లో ఉన్న ఆధార్, ఈకేవైసీ వివరాల సవరణ వంటి పనులను పూర్తి చేయాలని ప్రభుత్వం అధికారులకు సూచించిం. అటవీ హక్కుల చట్టం కింద హక్కులు పొందిన గిరిజనులకు, అలాగే ప్రత్యేకంగా గుర్తించబడిన అత్యంత వెనుకబడిన గిరిజన వర్గాలకు చెందిన అర్హుల ఎంపిక కోసం గిరిజన శాఖతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించిం. ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్న వ్యక్తులకు ఈ పథకం వర్తించదు. ప్రస్తుత, మాజీ లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు, శాసనసభ్యులు, మంత్రులు, శాసనమండలి సభ్యులు, మేయర్లు, జడ్పీ చైర్‌పర్సన్లు వంటి రాజ్యాంగ బద్ధ పదవులను నిర్వహిస్తున్నవారు, నిర్వహించినవారు అర్హులు కాదని ప్రభుత్వం స్పష్టం చేసిం. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మంత్రిత్వ శాఖలు, శాఖల కార్యాలయాల్లో, ప్రభుత్వ రంగ సంస్థలలో, స్థానిక సంస్థలలో శాశ్వత ఉద్యోగంగా పని చేస్తున్నవారు కూడా ఈ పథకం కింద సాయం పొందడానికి అనర్హులు. అలాగే నెలకు రూ.10 వేలు లేదా అంతకన్నా ఎక్కువ పెన్షన్ తీసుకునే వారికి కూడా పథకం వర్తించదు. అయితే, మల్టీటాస్కింగ్ స్టాఫ్, క్లాస్-4, గ్రూప్-డి ఉద్యోగులకు మాత్రం మినహాయింపు ఉం. వైద్యులు, ఇంజినీర్లు, న్యాయవాదులు, ఛార్టెడ్ అకౌంటెంట్లు-, ఆర్కిటెక్టులు, అలాగే ఇతర నమోదిత వృత్తి నిపుణులకూ ఈ పథకం వర్తించదని నిబంధనలు చెబుతున్నాయి. ప్రధానంగా కౌలు రైతులకు మేలు చేసేలా దీనిని రూపొందించారు.

## అంగరంగ వైభవంగా డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్

# రామచంద్రనాయక్ వివాహ వార్షికోత్సవం



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 5 (సాక్ష్యం న్యూస్)** అంగరంగ వైభవోపేతంగా ప్రభుత్వ విప్పు డోర్నకల్ ఎమ్మెల్యే జాటో రామచంద్రనాయక్, ప్రమీల దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని మరిపెడ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు సోమవారం జరుపుకున్నారు. మరిపెడ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్ ఆధ్వర్యంలో సుమారు 40 కేజీల కేకును కట్ చేశారు. ఈ కేక్ కాంగ్రెస్ మూడు రంగుల కలయికతో సుమారు రెండు రోజులపాటు కేకును తయారు చేసినట్లు అంటున్నారు. ఈ కేకు పలువురుని ఆకర్షింప చేసింది. అంతేకాకుండా 10 సంవత్సరాల తర్వాత డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సుమారు 53,000 మెజార్టీతో గెలవడం ఆనందదాయకమన్నారు. జన్మదిన, వివాహ వార్షికోత్సవ కార్యక్రమంలో మరిపెడ మున్సిపాలిటీ టౌన్ అధ్యక్షులు తాజుద్దీన్, యూత్ మండల అధ్యక్షుడు బానోతు నరేష్, వైస్ ప్రెసిడెంట్ సురేష్, జనరల్ సెక్రెటరీ అఖిల్ నాయక్, అనిల్, మేఘనాథ్, నాగేంద్ర చారి, కారంపుడి ఉపేందర్, గౌతమ్, వెంకట సాయి తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్‌యువ వికాసం కింద లబ్దిదారుల ఎంపిక

## - కసరత్తు మొదలు పెట్టిన ప్రభుత్వం - సిబిల్ స్కోరు ఆధారంగా లబ్దిదారుల గుర్తింపు

**హైదరాబాద్, మే5 సాక్ష్యం న్యూస్,** రాజీవ్ యువవికాసం కింద అంంచే రుణాలను జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా లబ్దిదారులకు రుణాల మంజూరు చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోం. ఇందుకోసం ఈ నెలాఖరుకు లబ్దిదారుల జాబితాను అంటే అర్హుల జాబితాను సిద్ధం చేస్తున్నారు. మొదటి విడతలో సుమారు 5 లక్షల మంకి ఈ పథకం ప్రయోజనం అంంచేలా చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో బ్యాంకు రుణాలు పొందాలంటే సిబిల్ స్కోర్ బాగుండా. ఇప్పుడు రాజీవ్ యువ వికాసం స్కీమ్‌లో సిబిల్ స్కోర్ కీలకం కానుంది. పథకం ద్వారా ప్రభుత్వ సహాయంతో రుణం పొందాలనుకునే యువతకు క్రెడిట్ స్కోర్‌ను ప్రధాన అర్హతగా నిర్ణయించనున్నారు. దరఖాస్తుదారుల సిబిల్ స్కోర్ తక్కువగా ఉంటే లేదా గతంలో రుణాలు తీసుకుని చెల్లించకపోతే వారి దరఖాస్తులను బ్యాంకులు తిరస్కరించే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. రుణాల దరఖాస్తులకు ముందు సిబిల్ స్కోర్‌ను తప్పనిసరిగా పరిశీలించనున్న బ్యాంకులు, దానికి సంబంధించి ఫీజు కూడా వసూలు చేయనున్నాయి. ప్రతి దరఖాస్తుకు రూ.100 నుంచి రూ.200 వరకు వసూలు చేసే యోచనలో కొన్ని బ్యాంకులు ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే కొన్ని బ్యాంకులు ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాయి. సిబిల్ స్కోర్ వసూలుపై ప్రభుత్వం స్పందించిం. తక్కువ ఆదాయ వర్గాల అభ్యర్థులపై భారం పడకుండా చూడాలనే ఉద్దేశంతో బ్యాంకులు వసూలు చేసే ఫీజును మినహాయించాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తోం. ఈ అంశాన్ని ఎస్సీ సంక్షేమ శాఖ అధికారులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు నివేదించనున్నారు. స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ సమావేశంలో ఈ అంశంపై చర్చ జరిగే అవకాశం ఉం. రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం కోసం భారీగా దరఖాస్తులు వచ్చాయి. మొత్తం 16,25,441 దరఖాస్తులలో అత్యధికంగా బీసీల నుంచి 5,35,666, ఎస్సీల నుంచి 2,95,908, ఎస్టీల నుంచి 1,39,112, ఈబీసీల నుంచి 23,269, మైనారిటీల నుంచి 1,07,681, క్రిస్టియన్ మైనారిటీ-ల నుంచి 2,689 దరఖాస్తులు వచ్చాయి. ప్రస్తుతం మండల స్థాయిలో దాదాపు 70 శాతం దరఖాస్తుల పరిశీలన పూర్తయినట్టు అధికారులు తెలిపారు. తు జాబితా మే నెలాఖరులో అందుబాటులోకి రానుం. మండల అధికారులు పరిశీలించిన దరఖాస్తులను బ్యాంకులకు పంపించి అర్హుల ఎంపిక జరుగుతుం. తుది జాబితా తయారైన తర్వాత అదే కలెక్టర్ల ద్వారా ప్రభుత్వానికి అందజేస్తారు.

# ఎండల తీవ్రతతో తగ్గిన కూరగాయల సాగు కూరగాయల ధరల్లో పెరుగుదల

**హైదరాబాద్, మే5 సాక్ష్యం న్యూస్,** మార్కెట్లలో కూరగాయల ధరలు భగ్గుమంటున్నాయి. దీనికితోడు గుబడులు కూడా తగ్గాయి. పంటల దిగుబడి తగ్గడంతో మార్కెట్‌లో కూరగాయల ధరలు ఆకాశన్నంటుతున్నాయి.. అకాల వర్షాల వల్ల కూరగాయల దిగుబడి తగ్గిం. రూ.100కు రెండు, మూడు కూరగాయలు కూడా రావడం లేదు. వ్యాపారులను అడిగితే పంట తగ్గిపోయిందని చెబుతున్నారు. కూరగాయల ధరల మంట చూసి నగరవాసులు ఉసూరుమనాల్సి వస్తోం.. ఎండల తీవ్రత కూరగాయల ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం చూపిం. కూరగాయలు పండించే రైతులకు నీరందక వందలాది ఎకరాల్లో పంట ఎండిపోయి గుబడి తగ్గిపోయిం. ఫలితంగా కూరగాయల ధరలు పెరిగిపోయాయి. ఎండాకాలంలో పంటల విస్తీర్ణం పరిమితమైం. దిగుబడి కూడా సగానికి తగ్గి ఉత్పత్తి పడిపోయిం. అకాల వర్షాలతో వేసిన పంటలు దెబ్బతిన్నాయి. దీంతో నగరానికి రావాల్సిన కూరగాయల గుబడి కూడా గణనీయంగా తగ్గిందని అంటున్నారు. భూగర్భ జలాలు వేగంగా అడుగంటి పోవడంతో బోర్లు ఉన్నా పనిచేయడం లేదు. గాలులకు వచ్చిన పూత కూడా రాలిపోవడంతో కాయలుకాయడం లేదని అంటున్నారు. బీర కిలో రూ.80కి పెరిగిపోయిం. అది రిటేల్ మార్కెట్లో వంద వరకు అమ్ముతున్నారు. అంటే రెట్టింపుయిం. బెండ కిలో రూ.రూ.60కి పెరిగిం. అది రిటేల్‌లో 20కి పావు కిలో అమ్ముతున్నారు. అన్ని కూరగాయల ధరలుదాదాపు రెండు రెట్లు పెరిగింది. అన్ని కూరగాయల ధరలు దాదాపు ఇదే తీరులో పెరిగాయి. ఇప్పుడిప్పుడే కాపు మొదలైందనుకున్న దశలో అకాల వర్షాలకు ఉన్న పంట కాస్తా చేతికందకుండా పోతోంది. పెట్టుబడి కూడా చేతికి వస్తుందన్న నమ్మకం లేదని కూరగాయల రైతులు వాపోతున్నారు. దిగుబడి ఇంకా పడిపోయి మార్కెట్‌కు కూరగాయలు రావడం కష్టమయ్యే పరిస్థితులు నెలకొని ఉన్నాయని నగర మార్కెట్లకు సరఫరా చేస్తున్న వ్యాపారులు అంటున్నారు.

# వేసవిలో పిల్లలపై తల్లిదండ్రులు దృష్టిసారించాలి

## - సిర్గాపూర్ ఎస్సై వెంకట్ రెడ్డి




**నారాయణఖేడ్ నియోజకవర్గం.. మే 5( సాక్ష్యం న్యూస్ )** వేసవికాలంలో సెలవులు నేపథ్యంలో పిల్లలపై తల్లిదండ్రులు దృష్టి సారించాలని సిర్గాపూర్ ఎస్ఐ వెంకటరెడ్డి మీడియాతో తెలిపారు. పిల్లలు సోషల్ మీడియా కు అడేక్ట్ కాకుండా బ్రౌజర్ చెక్ చేయాలన్నారు. పిల్లల ఆన్లైన్ గేమ్ లు మరియు స్క్రీన్ టైం తగ్గించాలన్నారు. పిల్లలు స్క్రీన్ టైం ఎక్కువగా ఉండటం వలన అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. సోషల్ మీడియాలో గేమ్స్ ఆడటం వలన సైబర్ క్రైమ్ కు గుర అయ్యే అవకాశాలు ఉన్నాయని తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు అబ్జర్వ్ చేస్తూ ఉండాలని తెలిపారు. సైబర్ క్రైమ్ పై అందరికీ అవగాహన ఉండాలని సోషల్ మీడియాలో వచ్చే యువర్ యువర్ కోడ్ ను స్కాన్ చేయకూడదని, సోషల్ మీడియాలో వాట్సాప్ టెలిగ్రామ్ ఇంస్టాగ్రామ్ వంటి వాటిలో వచ్చే లింకుల పైన క్లిక్ చేయకూడదని దానివల్ల తమ వ్యక్తిగత సమాచారాన్ని సైబర్ నేర్గాల చేతిలోకి వెళ్ళిపోయి వాళ్ళు బ్లాక్మెయిల్ చేయడం జరుగుతుందని తెలియని ఆన్లైన్ యాప్ లలో షాపింగ్ వంటి డేటింగ్ యాప్స్ వంటి ఉపయోగించకూడదని సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని,ఎవరు కూడా సైబర్ మస్తానీ గురించకూడదని తెలియజేశారు,


# మంచివారితోనే స్నేహం మంచిది ! (ఆధ్యాత్మిక చింతన)

**తిరుమల, మే5 సాక్ష్యం న్యూస్,** మంచి వ్యక్తులతో స్నేహం... ఎప్పుడూ సత్యమే పలికేలా చేస్తుం. బుద్ధి మాంద్యాన్ని తొలగిస్తుం. జ్ఞానాన్ని పెంచుతుం. సమాజంలో గౌరవాన్ని కలిగిస్తుం. కల్మషాలను పోగొడుతుం. మనసును నిర్మలంగా ఉంచుతుం. పేరు ప్రతిష్టలు పెరిగేలా చేస్తుం. మనోవికాసాన్ని కలిగిస్తుం. ఒక్క మాటలో చెప్పాలంటే... సజ్జనులైన వారి సాంగత్యం సకలార్థ సాధనం అని పెద్దలు చెబుతారు. అలా ప్రతి ఒక్కరిని ప్రేమించగలగాలి. ప్రేమ అంటే ఇరువురు స్త్రీ పురుషుల మధ్య ఉండేదేనా, ఉద్భవించేదేనా? కాదు. ప్రేమకు పరిమితి లేదు. హద్దుల్లేవు. గోడలు, పై కప్పు, తలుపులు, తాళాలు... ఏమీ లేవు. స్వేచ్ఛగా, ఎప్పటికీ రెక్కలు తెగని పక్షిలా గంతాలకు, అనంతాలకు ఎగిరిపోయే ఒక అమృత కెరటం. అయితే అ అపురూపమైనదే గానీ ఎవరికీ అందుబాటులోకి రానిది మాత్రం కాదు. దాన్ని అందరూ అనుభవించవచ్చు. అనుభూతించవచ్చు. అదే దాని ప్రత్యేకత. నిజానికి ఈ లోకం ఇంత సజావుగా నడుస్తోందంటే దానికి కారణం, మూలం... ప్రేమే. ప్రేమ... భగవంతుడి ప్రతిరూపమే. ఆయన కల్యాణ గుణమేఇంత అద్భుతమైన ప్రేమను నిత్యజీవితంలో అనుభవిస్తున్న లోకం ఎంతో ఆనందంలో ఓలలాడాలి కదా... మరి ఈ దుఃఖం ఏమిటి, ఈ విషాదం ఏమిటి? మనుషుల్లోని స్వార్థం, మూర్ఖత్వం, దురాశ... ఈ దుర్గుణాలవల్ల వంచనకు గురవుతున్నామన్న సత్యం అమాయకులమైన మనకర్థం కాదు. అర్థమయ్యేసరికి మన జీవితమే ముగిసిపోతుంది.

# కామ్రేడ్ లక్ష్మణ్ నాలుగో వర్ధంతి

## - పేదలకు ఎన్నో సేవలు చేసిన వ్యక్తి లక్ష్మణ్

**నారాయణపేట సాక్ష్యం న్యూస్, మే05:** నారాయణపేట జిల్లా దామరిగిద్ద మండలం ఆశన్ పల్లి గ్రామానికి చెందిన లక్ష్మణ్, పేదల సమస్యల కోసం పోరాడుతున్న వ్యక్తి కరోనా కాలంలో అమరుడైన లక్ష్మణ్,ఈ ప్రాంత బడుగు బలహీన వర్గాలు కార్మిక కర్షక లోకం కోసం ఎనలేని పోరాటం



చేసిన ఎర్రజెండ ముద్దుబిడ్డ లక్ష్మణ్,ఎక్కడ సమస్య ఉంటే అక్కడ నేనున్నానంటూ గుంతెత్తిన నాయకుడు అని నేటికీ నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంలో సిపిఎం పార్టీ మరియు సిఐటియు ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాన్ని మద్దూరు మండల కేంద్రంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు చేసిన కృషిని పోరాటాలను గుర్తు చేసుకున్నారు ఆయన ఆశల కోసం ఆయన కోరుకున్న సమసమాజ నిర్మాణం కోసం పోరాడుతామని నినాదాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ నాయకులు మహమ్మద్ అలీ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు హనుమంతు,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సంతోష్,వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# వన్డేల్లో 124 రేటింగ్ పాయింట్లతో భారత్ అగ్రస్థానం

## టెస్టుల్లో ఆసీస్ దే పై చేయి!

## ఐసీసీ ర్యాంకింగ్స్‌లో భారత్ జోరు

అంతర్జాతీయ క్రికెట్ మండలి తాజా వార్షిక ర్యాంకింగ్స్ ప్రకారం భారతదేశం, ఆస్ట్రేలియా క్రికెట్ జట్లు అన్ని ఫార్మాట్లలో తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నాయి. మే 2024 నుండి ఇప్పటి వరకు జరిగిన అన్ని అంతర్జాతీయ మ్యాచ్‌లను 100 శాతం బేస్‌గా తీసుకుని, గత రెండు సంవత్సరాల మ్యాచ్‌లను 50 శాతం విలువతో లెక్కించి విడుదల చేసిన ఈ ర్యాంకింగ్స్‌లో భారత్ టీ20, వన్డే ఫార్మాట్లలో అగ్రస్థానాన్ని నిలబెట్టుకోగా, టెస్ట్ క్రికెట్‌లో మాత్రం ఆస్ట్రేలియా తన సింహాసనాన్ని మళ్లీ కైవసం చేసుకుంది. ప్రస్తుతం వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ విజేత అయిన ఆస్ట్రేలియా 126 రేటింగ్ పాయింట్లతో టెస్ట్ ఫార్మాట్‌లో నంబర్ వన్ జట్టుగా ఉంది. ఇది రెండవ స్థానంలో ఉన్న ఇంగ్లాండ్‌పై 13 పాయింట్ల ఆధిక్యం. ఇక ఈ ఏడాది ఆస్ట్రేలియాతో ఫైనల్‌లో తలపడనున్న దక్షిణాఫ్రికా 111 పాయింట్లతో మూడవ స్థానంలో ఉండగా, భారత్ నాల్గవ స్థానానికి పడిపోయింది. న్యూజిలాండ్, శ్రీలంక, పాకిస్తాన్, వెస్టిండీస్, బంగ్లాదేశ్, ఐర్లాండ్ జట్లు వరుసగా టాప్ 10లో స్థానం పొందాయి. ఇక వన్డేల్లో భారత్ 124 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. న్యూజిలాండ్, ఆస్ట్రేలియా (రెండు జట్లు 109 పాయింట్లు) భారత్‌కు వెనుకంజలో ఉన్నా, శ్రీలంక, పాకిస్తాన్ (104 పాయింట్లు) కూడా పోటీగా నిలుస్తున్నాయి. ఈ జాబితాలో దక్షిణాఫ్రికా, ఆఫ్ఘనిస్తాన్, ఇంగ్లాండ్, వెస్టిండీస్, బంగ్లాదేశ్ వంటి జట్లు దిగువ స్థానాల్లో ఉన్నాయి. అదే విధంగా టీ20 ఫార్మాట్‌లోనూ భారత్ తన ఆధిపత్యాన్ని మరింత బలంగా చూపించింది. ఇటీవలే టీ20 ప్రపంచకప్ గెలిచిన భారత జట్టు 271 రేటింగ్ పాయింట్లతో టాప్‌లో ఉంది. ఆ తర్వాతి స్థానాల్లో ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, వెస్టిండీస్ ఉన్నారు. దక్షిణాఫ్రికా, శ్రీలంక, పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ వరుసగా ఆరెవ నుండి పదవ స్థానాల్లో ఉన్నాయి. ఈ ర్యాంకింగ్స్ చూస్తే, భారత్ తన పరాక్రమాన్ని పరిపూర్ణంగా ప్రదర్శించడమే కాక, భవిష్యత్తులో కూడా అన్ని ఫార్మాట్లలో ప్రభావాన్ని కొనసాగించేందుకు సిద్ధంగా ఉందని స్పష్టంగా తెలుస్తోంది. ఈ ర్యాంకింగ్స్ భారత్‌కు విశ్వాసాన్ని అందించడమే కాక, రాబోయే టోర్నమెంట్లకు సన్నద్ధమవ్వడానికి మోటివేషన్‌ను కూడా ఇస్తున్నాయి. టీ20 వరల్డ్ కప్ వంటి మెగా టోర్నీలకు ముందు, భారత్ అన్ని ఫార్మాట్లలో టాప్ ర్యాంక్‌ను కొనసాగించడమే కాక, యువతరం ఆటగాళ్లను బలోపేతం చేయడంపై కూడా దృష్టి పెట్టనుంది. బీసీసీఐ వ్యూహాత్మకంగా స్క్వాడ్‌ను రొటేట్ చేస్తూ, అనుభవం, యువ శక్తికి సమతౌల్యాన్ని తీసుకువచ్చే దిశగా ముందుకు సాగుతోంది. ఇదే ధోరణిలో కొనసాగితే, భారత్ అంతర్జాతీయ క్రికెట్‌లో గల గ్లోబల్ డామినెన్స్‌ను మరింత పటిష్టం చేసే అవకాశముంది.

## బుమ్రా వైస్ కెప్టెన్సీ బాధ్యతల తొలగింపు!

ఐపీఎల్ తర్వాత టీమ్‌ఇండియా జూన్‌లో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. ఈ టూర్‌లో ఆతిథ్య జట్టుతో భారత్ ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆడనుంది. జూన్ 20- ఆగస్టు 04 వరకు పర్యటన సాగనుంది. అయితే ప్రస్తుతం టీమ్‌ఇండియా టెస్టు జట్టుకు సీనియర్ ప్లేయర్ రోహిత్ శర్మ కెప్టెన్‌గా వ్యవహరిస్తుండగా, స్టార్ పేసర్ బుమ్రా వైస్ కెప్టెన్‌గా ఉన్నాడు. అయితే ఈ టెస్టు సిరీస్‌కు బుమ్రాను వైస్ కెప్టెన్ హోదా నుంచి తప్పించే ఛాన్స్ ఉన్నట్లు క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. గత కొంతకాలంగా బుమ్రా గాయాల బారిన పడుతున్నాడు. ప్రస్తుతం బుమ్రా ఫిట్‌నెస్ పరంగా వరుసగా ఐదు టెస్టు మ్యాచ్‌ల్లో బుమ్రా ఆడడం కష్టమేనని క్రికెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. బుమ్రా రెండు లేదా మూడు మ్యాచ్‌లు ఆడే ఛాన్స్ ఉన్నట్లు తెలిసింది. దీంతో మిగిలిన టెస్టులకు బుమ్రా బెంచ్‌కే పరిమితం కావొచ్చు. అందుకే సిరీస్ మధ్యలో వైదొలిగే ప్లేయర్‌కు కాకుండా అన్ని మ్యాచ్‌లు ఆడగలిగే మరో ప్లేయర్‌కు వైస్ కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించాలని మేనేజ్‌మెంట్ భావిస్తున్నట్లు సమాచారం.మరోవైపు కోచ్ గౌతమ్ గంభీర్ కూడా ఈ అంశాన్ని పరిశీలిస్తున్నాడట. తాత్కాలికంగా కాకుండా సుదీర్ఘ కాలం జట్టుకో కొనసాగే ప్లేయర్‌నే వైస్‌గా ఎంపిక చేయాలని భావిస్తున్నాడని టాక్. ఈ క్రమంలో యంగ్ ప్లేయర్ శుభ్‌మన్ గిల్‌కు వైస్ కెప్టెన్ బాధ్యతలు అప్పగించే అవకాశాలున్నట్లు క్రీడా వర్గాల్లో ప్రచారం సాగుతోంది. 'బుమ్రా ఐదు టెస్టులు ఆడే ఛాన్స్ లేదు. అందుకే ఆయా మ్యాచ్‌లకు ఒక్కొక్క ప్లేయర్‌ను వైస్‌గా నియమించడం కుదరదు. అందుకే ఐదు టెస్టు మ్యాచ్‌లు ఆడే ప్లేయర్‌కే వైస్ కెప్టెన్సీ బాధ్యత ఇవ్వాలని అనుకుంటున్నాం' అని బీసీసీఐ మెంబర్ ఒకరు పేర్కొన్నట్లు వార్తలు వస్తున్నాయి. రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ గైర్హాజరీలో బుమ్రా మూడు టెస్టులకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. 2022లో తొలిసారి ఇంగ్లాండ్‌పై టెస్టు మ్యాచ్ లో జట్టును నడిపించాడు. ఈ మ్యాచ్‌లో టీమ్‌ఇండియా ఓడింది. ఇక గతేడాది ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్- గావస్కర్ ట్రోఫీలో తొలి, ఐదో మ్యాచ్‌కు కెప్టెన్సీ చేశాడు. ఇందులో ఫస్ట్ టెస్టులో నెగ్గగా, ఐదో మ్యాచ్‌లో భారత్ ఓడింది.





# ఆర్‌సీబీ మ్యాచ్‌లకు కోట్లలో వ్యూస్!

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. గత 17 సీజన్లు ఒక్క టైటిల్ గెలవకున్నా ఆర్‌సీబీ అభిమాన గణం ఇసుమంత కూడా తగ్గలేదు. 'ఈ సాల కప్ నమ్‌దే'అంటూ ప్రతీ సీజన్‌లో ఊరించి ఊసురుమనించినా.. ఆ జట్టుపై ఆదరణ పెరిగిందే తప్ప ఏ మాత్రం తగ్గలేదు. ఒక్క టైటిల్ గెలవలేదని ప్రత్యర్థి జట్ల అభిమానులు గేలి చేసినా.. ఆర్‌సీబీ ఫ్యాన్స్ వెనకడుగు వేయలేదు.. జెర్సీలు మార్చలేదు. ఇంకా జట్టుపై ప్రేమను పెంచుకున్నారు. ఈ విషయం మరోసారి స్పష్టమైంది. ఐపీఎల్ 2025 సీజన్‌లో జియోహాట్ స్టార్ వేదికగా ఆర్‌సీబీ మ్యాచ్‌లకే ఎక్కువ వ్యూస్ వచ్చాయి. ఐదేసి టైటిళ్లు గెలిచామని గొప్పగా చెప్పుకునే ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ మ్యాచ్‌లను కూడా ప్రేక్షకులు పెద్దగా పట్టించుకోలేదు. కానీ ఆర్‌సీబీ మ్యాచ్‌లను కోట్ల మంది వీక్షించారు. ఐపీఎల్ 2025 సీజన్‌కు సంబంధించి జియో హాట్‌స్టార్ 'క్యూములేటివ్ వ్యూస్' జాబితా ప్రకారం ఆర్‌సీబీ మ్యాచ్‌లకే రికార్డ్ వ్యూస్ వచ్చాయి.ఒక వీడియో లేదా లైవ్ స్ట్రీమ్(ప్రత్యక్ష ప్రసారాన్ని)ను మొత్తం ఎన్నిసార్లు చూశారో తెలిపే సంఖ్య. ఒక వ్యక్తి ఒక వీడియోను చాలాసార్లు చూసినా, ప్రతి వీక్షణను లెక్కిస్తారు. ఉదాహరణకు, ఒక వీడియోకు 100 క్యూములేటివ్ వ్యూస్ ఉంటే..ఆ వీడియోను ప్రజలు మొత్తం 100 సార్లు చూశారని అర్థం. ఎంత మంది యూజర్స్ అనే లెక్కతో సంబంధం లేకుండా మొత్తం వ్యూస్‌ను పరిగణలోకి తీసుకొని లెక్కిస్తారు.ఐపీఎల్ 2025 సీజన్‌లో ఆర్‌సీబీ, కేకేఆర్ మధ్య జరిగిన ఆరంభ మ్యాచ్‌కు మొత్తం 41.4 కోట్ల క్యూములేటివ్ వ్యూస్ వచ్చాయి. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు ఇదే రికార్డ్. ఆ తర్వాత బెంగళూరు వేదికగా శనివారం జరిగిన మ్యాచ్‌కు 37.3 క్యూములేటివ్ వ్యూస్ వచ్చాయి. ఆర్‌సీబీ వర్సెస్ ముంబై ఇండియన్స్ మ్యాచ్‌కు 34.1 వ్యూస్, ఆర్‌సీబీ వర్సెస్ సీఎస్‌కే 34 కోట్లు వ్యూస్ రాగా.. సీఎస్‌కే వర్సెస్ ముంబై మ్యాచ్‌కు 30.9 కోట్ల వ్యూస్ మాత్రమే వచ్చాయి. జియోహాట్ స్టార్ విడుదల చేసిన టాప్-8 మ్యాచ్‌ల వ్యూస్ జాబితాలో ఆరు ఆర్‌సీబీ మ్యాచ్‌లే ఉండటం గమనార్హం.

**ఆర్‌సీబీ వర్సెస్ కేకేఆర్ - 41.4 కోట్లు.**

ఆర్‌సీబీ వర్సెస్ సీఎస్కే - 37.3 కోట్లు.
ఆర్‌సీబీ వర్సెస్ ఎంఐ - 34.1 కోట్లు.
ఆర్‌సీబీ వర్సెస్ సీఎస్కే - 34 కోట్లు.
సీఎస్‌కే వర్సెస్ ఎంఐ - 30.9 కోట్లు.
ఆర్‌సీబీ వర్సెస్ పంజాబ్ కింగ్స్ - 28.8 కోట్లు.
ఎస్ఆర్‌హెచ్ వర్సెస్ ఆర్ఆర్ - 28.6 కోట్లు.
ఆర్‌సీబీ వర్సెస్ ఆర్ఆర్ - 27.9 కోట్లు.

# రియాన్ పరాగ్ 6 బంతుల్లో 6 సిక్సర్లు

ఐపీఎల్ 2025లో భాగంగా ఆదివారం జరిగిన మ్యాచ్‌లో బ్యాటర్లు సిక్స్‌ల వర్షం కురిపించారు. రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్ వరుసగా 6 బంతులను సిక్సర్లుగా మలిచాడు. రియాన్ పరాగ్ బ్యాటింగ్ చూసిన వారికి తొలి టీ20 వరల్డ్ కప్‌లో యువరాజ్ సింగ్ సిక్సర్లను గుర్తుకుతెచ్చాడు. అయితే రియాన్ పరాగ్ వరుసగా 6 బంతులను సిక్స్‌లు బాదినప్పటికీ యువరాజ్ సింగ్ రికార్డును బద్దలు కొట్టలేకపోయాడు. కోల్‌కతా నైట్ రైడర్స్ నిర్దేశించిన లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో రియాన్ పరాగ్ వరుసగా 6 బంతులను సిక్స్ బాదినప్పటికీ, ఓవర్లో ఆరు సిక్స్‌లు బాదిన వారి జాబితాలో యువరాజ్ సింగ్ సరసన చేరలేకపోయాడు. ఎందుకంటే పరాగ్ ఒకే ఓవర్‌లో వరుసగా ఆ ఆరు సిక్స్‌లు కొట్టలేదు. ఇన్నింగ్స్ 13వ ఓవర్‌లో కేకేఆర్ బౌలర్ మొయిన్ అలీ ఓవర్‌లో రెండవ బంతికి స్ట్రైక్‌కు వచ్చిన రియాన్ పరాగ్ వరుసగా 5 సిక్స్‌లు బాదాడు. ఆ ఓవర్ ముగిసింది. మరుసటి ఓవర్ మొదటి బంతిని షిమ్రాన్ హెట్మెయర్ ఆడాడు, ఆ బంతికి సింగిల్ తీసి పరాగ్ కు స్ట్రైకింగ్ ఇచ్చాడు. అనంతరం 14వ ఓవర్ మొదటి బంతికి హట్మెయర్ సింగిల్ తీసుకున్నాడు. ఆ తర్వాత రెండవ బంతికి రియాన్ పరాగ్ సిక్స్ బాదాడు. ఈ తీరుగా రియాన్ పరాగ్ ఆరు వరుస బంతులను సిక్సర్లుగా మలిచినా ఒకే ఓవర్‌లో కొట్టకపోవడంతో అరుదైన రికార్డు నమోదు కాలేదు. మరో బ్యాడ్ లక్ ఎంటంటే.. విరోచిత ఇన్నింగ్స్ ఆడిన పరాగ్ సెంచరీ పూర్తిచేయకుండానే వికెట్ కోటల్పోయాడు. రియాన్ పరాగ్ కెప్టెన్ ఇన్నింగ్స్ (45 బంతుల్లో 95, 6 ఫోర్లు, 8 సిక్సర్లు) జట్టుకు విజయాన్ని అందించలేకపోయింది. కనీసం జట్టు గెలిచినా అతడు హ్యాపీగా ఉండేవాడు. ఆల్రెడీ ప్లే ఆఫ్ రేసు నుంచి అధికారికంగా తొలగిన రాజస్తాన్ రాయల్స్ కు ఇది ఊరట కలిగించేంది. చాలా మ్యాచ్‌లలో రాజస్థాన్ రాయల్స్ చివరి వరకు వచ్చి బోల్తా పడుతోంది. కోల్‌కత్తాకు ఆ మ్యాచ్ నెగ్గడం చాలా ముఖ్యం. చివరివరకూ ఉత్కంఠ రేపిన మ్యాచ్ లో ఒక్క పరుగు తేడాతో గట్టేక్కింది డిఫెండింగ్ ఛాంపియన్ కేకేఆర్.


**ఐపీఎల్‌లో ఒకే ఓవర్‌లో 5 సిక్స్‌లు బాదిన బ్యాట్స్‌మెన్:**

2012లో క్రిస్ గేల్ రాహుల్ శర్మ ఓవర్‌లో 5 సిక్స్‌లు బాదాడు
2020లో రాహుల్ తేవతీయా ఎస్ కోట్రెల్ ఓవర్‌లో 5 సిక్స్‌లు బాదాడు
2021లో రవీంద్ర జడేజా హర్షల్ పటేల్ ఓవర్‌లో ఐదు సిక్స్‌లు బాదాడు
2023లో రింకు సింగ్ యశ్ దయాల్ ఓవర్‌లో ఐదు సిక్స్‌లు బాదాడు



## 'పెద్ది' షాట్ ఆడిన ఢిల్లీ ప్లేయర్..

ఢిల్లీ క్యాపిటల్స్ యువ ప్లేయర్ సమీర్ రిజ్వీ .. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న 'పెద్ది' మూవీ గ్లింప్స్‌లోని క్రికెట్ షాట్‌ను రీక్రియేట్ చేశాడు. స్టెప్ ఔటై.. పిచ్‌ను బ్యాట్‌తో గుద్ది ఆడే ఈ షాట్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్న విషయం తెలిసిందే. ఈ షాట్‌ను సమీర్ రిజ్వీ ఆడాడు. ఇందుకు సంబంధించిన వీడియోను ఢిల్లీ క్యాపిటల్స్ సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. పెద్ది సినిమా గ్లింప్స్‌లోని హిందీ డైలాగ్స్‌ను ఈ వీడియోకు ఉపయోగించింది. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో కీలక పోరుకు ముందు ఢిల్లీ క్యాపిటల్స్ ఈ షాట్‌ను రీక్రియేట్ చేసింది. ఉప్పల్ వేదికగా జరిగిన ప్రాక్టీస్ సెషన్‌లో ఈ వీడియోను షూట్ చేసినట్లు తెలుస్తోంది. ఈ వీడియోకు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ఫిదా అయ్యాడు. థ్యాంకూ అంటూ ట్వీట్ చేశాడు. సన్‌రైజర్స్‌తో మ్యాచ్ నేపథ్యంలో ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఆల్‌ది బెస్ట్ చెప్పాడు. అంతేకాకుండా ఆరెంజ్ ఆర్మీతో జాగ్రత్త అంటూ హెచ్చరించాడు. 'పెద్ది ఫస్ట్ షాట్‌ను రీక్రియేట్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్‌కు ధన్యవాదాలు. నేటి మ్యాచ్‌కు ఆల్‌ది బెస్ట్. సన్‌రైజర్స్ బలంగా పుంజుకునే ప్రయత్నం చేస్తుంది. జాగ్రత్తగా ప్రిపేర్ అవ్వండి.'అని ఎక్స్‌వేదికగా రాసుకొచ్చాడు. ఈ పోస్ట్‌కు ఢిల్లీ క్యాపిటల్స్ పెద్ది షాట్ రీక్రియేట్ వీడియోను కూడా జత చేశాడు. ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు డైరెక్షన్‌లో చెర్రీ 16వ సినిమాగా 'పెద్ది' చిత్రం తెరకెక్కుతుంది. ఈ చిత్రాన్ని వ్రిద్ది సినిమాస్, సుకుమార్ రైటింగ్స్, మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్లు సంయుక్తంగా భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాయి. బాలీవుడ్ బ్యూటీ జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఇందులో కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా వచ్చే ఏడాది మార్చి 27న ఈ సినిమాను రిలీజ్ చేసే అవకాశం ఉంది. పెద్ది ఐకానిక్ క్రికెట్ షాట్‌ను మ్యాచ్‌లో ఆడొచ్చా? అనే సందేహం క్రికెట్ అభిమానులకు నెలకొంది. అయితే ఈ షాట్‌ను ఆడటం చాలా కష్టం. ఆడే ప్రయత్నం చేసినా బ్యాటర్లకు గాయమయ్యే అవకాశాలు ఉన్నాయి. బ్యాటర్‌కు అంత సమయం దొరకడం కష్టం. స్టెప్ ఔటై.. బ్యాట్‌ను క్రీజుతో గుద్దితే అంపైర్ ఊరుకోడు. రూల్స్ ప్రకారం చర్యలు తీసుకుంటాడు. బ్యాట్‌తో బలంగా క్రీజును గుద్దితే .. పిచ్ డ్యామేజ్ అవుతుంది.



## ఓడినా.. ఆదరిస్తున్నారు: ప్యాట్ కమిన్స్

ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నానని సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ తెలిపాడు. ఆశించిన ఫలితాలు సాధించకున్నా అభిమానులు ఆదరిస్తున్నారని చెప్పాడు.'మేము ముందుగా బౌలింగ్ చేస్తాము. మేము కొన్ని విషయాల గురించి చర్చించాము. ఇంకా పూర్తి ఆట ఆడలేదు. మా బేసిక్స్‌ను సవరించాలనుకుంటున్నాం. జట్టులో ప్రతి ఒక్కరూ మ్యాచ్ విన్నరే. మాకు డీప్ బ్యాటింగ్ లైనప్ ఉంది. అభిమానుల మద్దతు అద్భుతం. ఆశించిన ఫలితాలు రాకున్నా.. ప్రేక్షకులు అండగా నిలవడం గొప్ప విషయం. మెరుగైన ప్రదర్శన చేసే ప్రయత్నం చేస్తాం.'అని ప్యాట్ కమిన్స్ చెప్పుకొచ్చాడు.



టాస్ గెలిస్తే తాము కూడా ముందుగా బౌలింగ్ చేసేవాళ్లమని ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్ తెలిపాడు. 'మేం కూడా ముందుగా బౌలింగ్ చేయాలనుకున్నాం. పిచ్ చూడటానికి బాగుంది. వికెట్‌లో పెద్దగా మారే అవకాశం లేదు. మేం మెరుగైన లక్ష్యాన్ని నమోదు చేసి.. సన్‌రైజర్స్‌ను కట్టడి చేసే ప్రయత్నం చేస్తాం. టోర్నీలో ఇది చివరి దశ. కచ్చితంగా గెలవాల్సిన మ్యాచ్‌లు.మేం జట్టు వాతావారణాన్ని తేలికగా ఉంచే ప్రయత్నం చేస్తున్నాం. టోర్నీ ఆరంభంలో ఈ విషయాలు మాట్లాడుకోలేదు. మెరుగైన ప్రదర్శన చేశాం. అదే మైండ్‌సెట్‌తో అప్‌కమింగ్ మ్యాచ్‌లు గెలవాలనుకుంటున్నాం. మాపై ఒత్తిడి లేకుండా చూసుకుంటాం. మూమెంటమ్‌ను కొనసాగించడం కీలకం. ఉత్కంఠ మ్యాచ్‌లు ఆడాలనుంది. ఇలాంటి మ్యాచ్‌లు ఓడినా.. భారీ తేడాతో ఓడిపోం. ఎలాంటి మార్పులు లేకుండా సేమ్ కాంబినేషన్‌తో బరిలోకి దిగుతున్నాం.

సన్‌రైజర్స్ హైదరాబాద్: అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్(కీపర్), సచిన్ బేబీ, హెన్రిచ్ క్లాసెన్, అనికేత్ వర్మ, అభినవ్ మనోహర్, పాట్ కమిన్స్(కెప్టెన్), హర్షల్ పటేల్, జయదేవ్ ఉనద్కత్, జీషన్ అన్సారీ, ఎషాన్ మలింగ

ఢిల్లీ క్యాపిటల్స్: ఫాఫ్ డు ప్లెసిస్, అభిషేక్ పోరెల్, కరుణ్ నాయర్, కేఎల్ రాహుల్, అక్షర్ పటేల్, ట్రిస్టన్ స్టబ్స్, విప్రజ్ నిగమ్, మిచెల్ స్టార్క్, దుష్మంత చమీరా, కుల్దీప్ యాదవ్, టీ నటరాజన్



# సెంచరీ ముంగిట బోల్తా పడ్డ యంగ్‌స్టర్లు

2025 ఐపీఎల్ రసవత్తరంగా సాగుతోంది. హోరాహోరీ మ్యాచ్‌లు ప్రేక్షకులకు ఫుల్ మజానిస్తున్నాయి. యంగ్ ప్లేయర్ల నుంచి సీనియర్లు సత్తా చాటుకుంటున్నారు. ముఖ్యంగా యువ ఆటగాళ్లు ప్రతీ బంతిని బౌండరీ దాటించాలని ప్రయత్నిస్తున్నారు. సెంచరీ బాదేసి ప్రపంచానికి తమ సత్తా ఏంటో చూపించాలని తహతహలాడుతున్నారు. ఈ నేపథ్యంలో గత మూడు మ్యాచ్‌ల్లో ముగ్గురు యంగ్‌స్టర్లు సెంచరీ ముంగిట బోల్తా పడ్డారు.చిన్నస్వామి వేదికగా శనివారం ఆర్సీబీతో జరిగిన మ్యాచ్‌లో చెన్నై యువ సంచలనం ఆయూష్ మాత్రే అదరగొట్టాడు. 214 పరుగుల భారీ ఛేదనలో ఆయూష్ పోరాటం వల్లే సీఎస్కే విజయం అంచుల గాకా వెళ్లింది. 17ఏళ్ల ఆయూష్ ఐపీఎల్‌లో ఆడుతుంది నాలుగో మ్యాచే అయినా ఛేజింగ్‌లో అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. ఒత్తిడిలో పరిస్థితులను తట్టుకొని మరీ అదరగొట్టాడు. మాత్రే 48 బంతుల్లోనే 94 పరుగులు చేశాడు.

ఎంగ్డి బౌలింగ్‌లో భారీ షాట్‌కు ప్రయత్నించి క్యాచౌట్ అయ్యాడు. అలా కెరీర్‌లో తొలి సెంచరీని 6 పరుగుల తేడాతో మిస్ చేసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో సీఎస్కే పరుగుల తేడాతో ఓడింది.రాజస్థాన్ రాయల్స్ యంగ్ ప్లేయర్ రియాన్ పరాగ్ ఆదివారం నాటి కోల్‌కతా మ్యాచ్‌లో సూపర్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. 207 పరుగుల ఛేదనలో రాజస్థాన్ 8రన్స్‌కే 2 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో పరాగ్ సూపర్ ఇన్నింగ్స్‌తో రాజస్థాన్‌ను మళ్లీ గేమ్‌లోకి తీసుకొచ్చాడు. అద్భుత బ్యాటింగ్‌తో జట్టును విజయం వైపునకు నడిపించాడు.

ఈ క్రమంలోనే 90ల్లోకి ఎంట్రీ ఇచ్చాడు. పరాగ్ క్రీజులో ఉన్నంతసేపు రాజస్థాన్‌దే విజయం. కానీ 95 వ్యక్తిగత పరుగుల వద్ద పరాగ్‌ను హర్షిత్ రానా చక్కటి బంతితో బోల్తా కొట్టించి పెవిలియన్ చేర్చాడు. దీంతో పరాగ్ ఇన్నింగ్స్ ముగిసింది. ఐపీఎల్‌లో తొలి సెంచరీకి 5 పరుగుల దూరంలో నిలిచిపోయాడు. ఆఖర్లో కోల్‌కతా అద్భుతంగా బౌలింగ్ చేసి 1 పరుగు తేడాతో విజయం సాధించింది. సొంతగడ్డపై ఆదివారం లఖ్‌నవూపై పంజాబ్ ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ 236 పరుగులు చేసింది. పవర్ ప్లే లోనే 2 వికెట్లు పడినా పంజాబ్ ఈ స్థాయి స్కోరు సాధించిందంటే కారణం ప్రభ్‌సిమ్రన్‌నే. ఓపెనర్‌గా వచ్చిన ఈ యువ సంచలనం మొదట్నుంచి బాదుడు మీదే ఉన్నాడు.

రన్‌రేట్ 10కి తగ్గకుండా చూసుకుంటూ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. ఈ క్రమంలోనే సెంచరీకి చేరువయ్యాడు. అయితే 91 వ్యక్తిగత పరుగుల వద్ద ప్రభ్‌సిమ్రన్‌ను దిగ్వేశ్ రాఠీ పెవిలియన్ చేర్చాడు. చివర్లో శశాంక్ సింగ్ మెరుపులతో పంజాబ్ భారీ స్కోర్ నమోదు చేసింది.

## సరికొత్తగా మెగాస్టార్ చిరంజీవి 'జగదేకవీరుడు అతిలోక సుందరి' రీ- రిలీజ్.. రీల్ టు 3D ప్రింట్ కోసం ఎంతో శ్రమించిన చిత్రయూనిట్

టాలీవుడ్ నుంచి వచ్చి అతి పెద్ద సక్సెస్ సాధించిన సినిమాల్లో ఒకటిగా నిలిచిన చిత్రం 'జగదేకవీరుడు అతిలోక సుందరి'. అంతేకాదు మెగాస్టార్ చిరంజీవి కెరీర్‌లో ఓ మైలురాయిగా నిలిచిన సినిమా ఇది. 1990వ సంవత్సరం మే నెల 9వ తేదీన విడుదలైన ఈ సినిమా అప్పట్లో ఓ సంచలనమే. అయితే ఈ ఏడాది ఈ సినిమా 35వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మే



9న మళ్లీ థియేటర్లలో విడుదలకు సిద్ధం చేశారు. అది కూడా 2D అండ్ 3D ఫార్మాట్లలో.

ఈ సోషియో-ఫాంటసీ డ్రామాకు విజనరీ దర్శకుడు కే. రాఘవేంద్రరావు దర్శకత్వం వహించగా.. వైజయంతి మూవీస్ బ్యానర్ పై ప్రముఖ నిర్మాత అశ్వినీ దత్ నిర్మించారు. ఈ చిత్రాన్ని వైజయంతి మూవీస్ బ్యానర్‌కి ఒక గేమ్‌చేంజర్‌గా ఆయన ఇప్పటికీ భావిస్తుంటారు. ఈ చిత్రంలో మెగాస్టార్ చిరంజీవికి జోడిగా శ్రీదేవి నటించి ప్రేక్షకుల మనసులను గెలుచుకుంది. అమ్రిష్ పురి, అల్లు రామలింగయ్య, కన్నడ ప్రభాకర్, బ్రహ్మానందం, తనికెళ్ల భరణి, రామిరెడ్డి, బేబీ శాలిని, బేబీ షామ్లీ వంటి ప్రతిభావంతులైన నటీనటులు కీలక పాత్రలు పోషించారు.

అయితే ఈ క్లాసిక్ చిత్రాన్ని లేటెస్ట్ ప్రింట్ తో నేటితరం ప్రేక్షకుల ముందు పెట్టాలనే సవాలుతో చిత్ర బృందం ఎంతో కష్టపడింది. మూడు సంవత్సరాల పాటు ఎన్నో చోట్ల, ఎంత వెతికినా కూడా అసలైన నెగటివ్ దొరకలేదు. చివరికి దొరికిన కాపీ కూడా చాలా దెబ్బతిని ఉంది. అయినప్పటికీ, ప్రసాద్ కార్పొరేషన్ సహకారంతో చిత్రబృందం అవిశ్రాంతంగా శ్రమించి ప్రైమ్ ఫోకస్ సాయంతో 3D రూపానికి తీసుకురావడంలో విజయవంతమయ్యారు.

2018లో 'జగదేకవీరుడు అతిలోక సుందరి' నెగటివ్ రీల్ కోసం వెతుకులాట మొదలుపెట్టారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని ప్రతి మూలకు ఫోన్ చేసి, చిన్న థియేటర్లలోనూ ఉపయోగపడే రీల్ ఉందేమో అడిగి తెలుసుకుంది చిత్రబృందం. అయితే కొన్నిచోట్ల రీల్స్ పూర్తిగా డికంపోజ్ కాగా, చివరకు 2021లో విజయవాడలోని అప్పారావు అనే వ్యక్తి వద్ద ఉపయోగపడే ప్రింట్ రీల్ ఒకటి దొరికిందని చిత్రబృందం చెబుతోంది. అదికూడా దుమ్ము ధూళితో నిండిపోయి మసకబడిపోయిన స్థితిలో ఉండగా.. చిత్రయూనిట్ అంతా ఎంతో కష్టపడి పునరుద్ధరణ ప్రారంభించారట. రీల్ ఎక్కడ ఎక్కడ కట్ అయిందో అక్కడ దానికి మరమ్మతు చేసి, జాగ్రత్తగా స్కాన్ చేశారు. ఫ్రేమ్ వారీగా ఉన్న డిజిటల్ స్క్రాచెస్‌ను తొలగించారు. తర్వాత చిత్రాన్ని 8K రెజల్యూషన్‌లో డిజిటైజ్ చేసి, 4K అవుట్‌పుట్‌గా మార్చారు. భారతీయ సినిమాలో ఇప్పటి వరకు ఎవరూ ప్రయత్నించని విధంగా, చిత్రాన్ని 3D రూపంలోకి మార్చే సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారు.అనేక ఏళ్ల శ్రమ, నిబద్ధతతో పునరుద్ధరించిన ఈ చిత్రాన్ని ఇప్పుడు సరికొత్తగా థియేటర్స్ లోకి తీసుకొస్తున్నారు. గతంలో కంటే మెరుగైన అనుభూతితో 2D, 3D ఫార్మాట్లలో మే 9 నుంచి మళ్లీ థియేటర్లలో మీరు ఈ 'జగదేకవీరుడు అతిలోక సుందరి' చిత్రాన్ని ఎంజాయ్ చేయొచ్చు. సో.. మెగా ఫ్యాన్స్ అండ్ టాలీవుడ్ ఆడియన్స్ బీ రెడీ.

## సీనియర్లను సన్మానించుకోవడం నాకు దక్కిన ఓ గొప్ప సదవకాశం!

స్వాతిముత్యం 25వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సీనియర్ ఫిల్మ్ జర్నలిస్టులకు "చిరు




సత్కారం" చేసే అవకాశం లభించడం తన అదృష్టంగా భావిస్తున్నానని ఆ సంస్థ వ్యవస్థాపకుడు ధీరజ అప్పాజీ పేర్కొన్నారు. తెలుగు వాడుక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు రామమూర్తి పంతులు ఫౌండేషన్ సౌజన్యంతో... ఏప్రిల్ 28న జరిగిన ఈ వేడుకలో ప్రముఖ నటులు - నిర్మాత - ప్రఖ్యాత స్థిరాస్తి వ్యాపారవేత్త, మాజీ పార్లమెంట్ సభ్యులు మాగంటి మురళీమోహన్, స్వర్గీయ ప్రధాని పి.వి.నరసింహారావు కుమార్తె, విద్యావేత్త - ఎమ్.ఎల్.సి. శ్రీమతి సురభి వాణిదేవి, బ్రహ్మశ్రీ ఎల్.వి. గంగాధర శాస్త్రి, ప్రముఖ నిర్మాత, ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ (ఎఫ్.ఎన్. సి.సి) అధ్యక్షులు కె.ఎస్. రామారావు, తెలుగు నిర్మాతల మండలి అధ్యక్షులు కె.ఎల్. దామోదర్ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి తుమ్మల ప్రసన్నకుమార్, శ్రీమతి గిడుగు కాంతికృష్ణ, ప్రముఖ దర్శకనిర్మాత కూచిపూడి వెంకట్, జర్నలిస్ట్ - రైటర్ - డైరెక్టర్ ప్రభు, ఫిల్మ్ జర్నలిస్ట్ టర్నడ్ లిరిసిస్ట్ భాస్కరభట్ల, ఫిల్మ్ క్రిటిక్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సురేష్ కొండేటి, తెలుగు ఫిల్మ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ వై.జె.రాంబాబు, మిమిక్రి లెజండ్ రమేష్, బహుముఖ ప్రతిభాశాలి పాకలపాటి విజయవర్మ, "ప్రొడ్యూసర్ బజార్" విజయ్, "సెల్సియస్ సిస్టమ్స్ - హోమ్ ఎలివేటర్స్" శ్రీనివాస్, సినేటేరియా వెంకట్, తెలుగుప్లెక్స్ వెబ్ సైట్ సి.యి.ఓ. ఎన్నారై కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు!!

సీనియర్ ఫిల్మ్ జర్నలిస్టులు శ్రీమతి పాటిబండ్ల విజయలక్ష్మి, శ్రీమతి కోగంటి జమునారాణి, సర్వశ్రీ సామల జగన్మోహన రావు (జగన్), యు.వినాయక రావు, ప్రభు, ఎల్.వి.గంగాధర శాస్త్రి, మోహన్ గోటేటి, పసుమర్తి నాగేంద్రకుమార్, రామ నారాయణ రాజు.కె., ఈతరం సూర్య ప్రకాష్ రెడ్డి, వి.ఎస్.కేశవ రావు, వల్లూరి రాఘవరావు, మామిడిపల్లి గిరిధర్, రెంటాల జయదేవ, బత్తుల ప్రసాద్, నాగభైరు సుబ్బారావు, వడ్డి ఓం ప్రకాశ్ నారాయణ, ప్రసన్న ప్రదీప్, రమణ జె.పి.వి., లంక రాంబాబువర్మ, ఫోటో జర్నలిస్టులు రామసాయి రమేష్, ఇటికాల జనార్దన్ రెడ్డి, గోపిశెట్టి శ్రీనివాస్,, ఎమ్.ఎన్. భూషణ్, వాసు సజ్జా స్వాతిముత్యం చిరు సత్కారం స్వీకరించారు. తాను సినిమా రంగం పట్ల ఆకర్షితుడ్ని కావడానికి కారకులైన వీరందరికీ అప్పాజీ పేరుపేరునా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు!! కార్యక్రమ నిర్వహణకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచిన శ్రీమతి గిడుగు కాంతికృష్ణ, ప్రముఖ దర్శకనిర్మాత, "కూచిపూడి పలావ్" అధినేత కూచిపూడి వెంకట్, "షీరో హోమ్ ఫుడ్స్" పాకలపాటి విజయ్ వర్మ, "ప్రొడ్యూసర్ బజార్" విజయ్, "సెల్సియస్ సిస్టమ్స్ - హోమ్ ఎలివేటర్స్" శ్రీనివాస్, స్విస్ క్యాబిల్, మేకర్స్ ఆఫ్ మిల్క్ షేక్స్ ప్రతినిధి సినేటెరియా వెంకట్, తెలుగుప్లెక్స్ సి.యి.ఓ. ఎన్నారై కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డిలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని అప్పాజీ పేర్కొన్నారు!!



## విశ్వంభరలో అవనిగా త్రిష కృష్ణన్ పరిచయం

మెగాస్టార్ చిరంజీవి అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ విశ్వంభర. వశిష్ట దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ ఈ సంవత్సరం మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా చిత్రాలలో ఒకటి. ఈ చిత్రం ఇప్పటికే అద్భుతమైన పోస్టర్లు, విజువల్ వండర్ టీజర్, ఆధ్యాత్మికంగా నిండిన ఫస్ట్ సింగిల్-రామరామతో భారీ అంచనాలను పెంచింది. UV క్రియేషన్స్ విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మించిన ఈ చిత్రంలో త్రిష కృష్ణన్ హీరోయిన్ పాత్ర పోషిస్తున్నారు.త్రిషకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ, విశ్వంభరలోని ఆమె పాత్ర అవనిగా పరిచయం చేశారు. రాజసం ఉట్టిపడే చీరకట్టులో మెరిసిపోతు కనిపించారు త్రిష. ఈ పోస్టర్ కి ట్రమండస్ రెస్పాన్స్ వస్తోంది. వశిష్ఠ విజన్, యూవీ క్రియేషన్స్ నిర్మాణంలో రూపొందుతున్న విశ్వంభర పురాణ గాధలను మోడరన్ సినిమాతో బ్లెండ్ చేస్తోంది. హై క్వాలిటీ VFX, భారీ CGI బడ్జెట్, అద్భుతమైన కథ ప్రేక్షకులకు విజువల్ వండర్ ఎక్స్ పీరియన్స్ ని అందించబోతోంది.ఈ చిత్రంలో ఆశికా రంగనాథ్ మరో హీరోయిన్ గా నటిస్తుండగా, కునాల్ కపూర్ కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రానికి డీవోపీ చోటా కె నాయుడు, ప్రొడక్షన్ డిజైనర్ ఎఎస్ ప్రకాష్.

## సూరి, మతిమారన్ పుగళేంది, ఆర్‌ఎస్ ఇన్‌ఫోటైన్‌మెంట్ ప్రెజెంట్స్

### – మండాడి నుండి సుహాస్ ఫస్ట్ లుక్ విడుదల

ప్రముఖ నిర్మాణ సంస్థ ఆర్‌ఎస్ ఇన్ఫోటైన్‌మెంట్ అధినేత ఎల్రెడ్ కుమార్ తన 16వ ప్రాజెక్ట్ గా "మండాడి" అనే స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాను ప్రకటించింది. "సెల్ఫీ" సినిమాతో తన ప్రతిభను నిరూపించుకున్న దర్శకుడు మతిమారన్ పుగళేంది ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రధాన పాత్రలో నటుడు సూరి కనిపించనున్న ఈ చిత్రంలో తెలుగులో మంచి గుర్తింపు పొందిన సుహాస్ తన తమిళ అరంగేట్రం చేస్తున్నారు. కథానాయికగా మహిమా నంబియార్ నటిస్తున్నారు. అన్ని భాషల్లోను ఆకట్టుకునేలా చిత్రాన్ని మలుస్తున్నారు. ఇటీవల టైటిల్ మరియు సూరి ఫస్ట్ లుక్‌ను విడుదల చేసిన నిర్మాతలు, తాజాగా సుహాస్ ఫస్ట్ లుక్‌ను విడుదల




చేశారు. లుంగీ ధరించి, నెరిసిన జుట్టుతో, జెర్సీ వేసుకుని "సునామీ రైడర్స్" బృందంతో సముద్రతీరంలో నిలిచిన సుహాస్ రూపం అభిమానులను ఆకట్టుకుంటోంది. మరో పోస్టర్‌లో సూరి, సుహాస్ ఇద్దరూ స్వయంగా పడవలు నడుపుతూ ఒకరికి ఒకరు వ్యతిరేకంగా కనిపించడం సినిమాలో వారి మధ్య జరిగే గట్టి పోరును సూచిస్తోంది. సుహాస్ ఈ చిత్రంలో బలమైన ప్రతినాయకుడిగా కనిపించనున్నాడు.ఈ చిత్రంలో సత్యరాజ్, రవీంద్ర విజయ్, అచ్యుత్ కుమార్ వంటి అద్భుత నటులు కూడా కీలక పాత్రల్లో కనిపించనున్నారు. క్రీడా నేపథ్యాన్ని ఆధారంగా చేసుకుని, బలమైన భావోద్వేగాలు, సంఘర్షణలతో కూడిన ఈ సినిమా జీవన పోరాటం, వ్యక్తిత్వం, ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబిస్తుంది. కథను బలంగా ముందుకు నడిపించడంలో టాప్-టియర్ సాంకేతిక బృందం కీలకపాత్ర పోషిస్తోంది: సంగీతం జి.వి. ప్రకాష్ కుమార్ సమకూరుస్తుండగా.. సినిమాటోగ్రఫర్‌గా ఎస్.ఆర్. కతిర్ ఐ.ఎస్.సి. పని చేస్తున్నారు. ఈ సినిమాకు ప్రొడక్షన్ డిజైనర్ డి.ఆర్.కె. కిరణ్, ఎడిటర్ ప్రదీప్ ఇ. రాఘవ్. యాక్షన్ కొరియోగ్రఫీని లెజెండరీ పీటర్ హెయిన్, సౌండ్ డిజైన్‌ను ప్రతాప్ అందిస్తున్నారు. ఆర్. హరిహర సుతాన్ VFX బాధ్యతల్ని నిర్వహిస్తున్నారు.

## కొత్త వారితో కొత్త కథల్ని చేసి అందరినీ అలరించడమే నా లక్ష్యం..

### 'శుభం' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో నిర్మాత, ప్రముఖ నటి సమంత

ప్రముఖ నటి సమంత నిర్మాణ రంగంలోకి అడుగు పెట్టారు. సమంత నేతృత్వంలోని వస్తున్న తొలి చిత్రం 'శుభం'. ట్రా లా లా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ మీద సమంత నిర్మిస్తున్న ఈ చిత్రాన్నికి ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించారు. ఈ సినిమాకు వివేక్ సాగర్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, క్లింటన్ సెరెజో సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం మే 9న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది. ఈ క్రమంలో ఆదివారం నాడు విశాఖపట్నంలో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో.. సమంత మాట్లాడుతూ .. 'వైజాగ్‌కు వస్తే ప్రతీ సారి సినిమా బ్లాక్ బస్టర్ వస్తోంది. వైజాగ్‌లో అభిమానుల్ని చూసి నాకు నిజమైన ప్రేమ ఏంటో అర్థమైంది. మా డైరెక్టర్ ప్రవీణ్ ఎనర్జీ చూసి నేను అంతా మర్చిపోయాను. నిర్మాతగా నేను ఓ కొత్త ఆలోచనతో ఈ 'శుభం' సినిమాను స్టార్ట్ చేశాను. కొత్త వారితో కొత్త కథల్ని చేసి అందరినీ అలరించాలనే ఉద్దేశంతో ట్రా లా లా ప్రొడక్షన్ బ్యానర్‌ను స్టార్ట్ చేశాను. అదే నా లక్ష్యం. మే 9న ఫ్యామిలీతో కలిసి మా మూవీని చూడండి. ఈ సినిమాను చూసి థియేటర్ నుంచి ఓ మంచి నవ్వుతో బయటకు వస్తారు' అని అన్నారు.

ప్రవీణ్ కండ్రేగుల మాట్లాడుతూ .. ''శుభం' సినిమా అద్భుతంగా ఉంటుంది. ఇంత వరకు తెలుగులో ఇలాంటి కంటెంట్ రాలేదు. ఇలాంటి కొత్త కంటెంట్ రావడం చాలా అరుదు. ఇలాంటి హారర్, కామెడీ జానర్‌లో చిత్రాలు రాలేదు. ఇలాంటి సినిమాలకు ఇప్పుడు బ్రాండ్ అయ్యారు. సమంత గారి లాంటి వారు లేకపోతే మా 'శుభం' ఇక్కడి వరకు వచ్చి ఉండేది కాదు. నన్ను నమ్మి రాజ్ అండ్ డీకే గారు 'సినిమా బండి' అవకాశం ఇచ్చారు. నేను వారికి ఎప్పుడూ రుణ పడి ఉంటాను. రైటర్స్ వల్లే సినిమా నిలబడుతుంది. ఈ చిత్రానికి వసంత్ అద్భుతమైన కంటెంట్ ఇచ్చారు. హర్షిత్ ఎంతో సహజంగా నటించాడు. శ్రీనివాస్ ఓ దర్శకుడిగా కాకుండా నటుడిగా మాతో కలిసి పోయారు. షాలినీలో మంచి రైటర్ ఉన్నారు. చరణ్ అద్భుతంగా నటించాడు. ఈ చిత్రాన్ని మార్నింగ్ షో చూసే వారు చాలా లక్కీ. శనివారంకి టాక్ మొత్తం బయటకు వస్తుంది. సినిమా గురించి ప్రతీ ఒక్కరూ మాట్లాడుకుంటారు. ఈ మూవీ బ్లాక్ బస్టర్ అవుతుంది' అని అన్నారు.

రైటర్ వసంత్ మరింగంటి మాట్లాడుతూ .. 'సమంత గారి వల్లే ఈ ప్రాజెక్ట్ ఇక్కడి వరకు వచ్చింది. సమంత గారి వల్లే ఈ ప్రాజెక్ట్ గురించి అంతా మాట్లాడుకుంటున్నారు. ప్రవీణ్‌ది చిన్న పిల్లాడి మనస్తత్వం. సినిమా పట్ల ఎక్కువ ప్యాషన్ ఉంటుంది. మేం 'సినిమా బండి'కి కలిసి పని చేశాం. రాజ్ గారు మాకు ఎన్నో ఇన్ పుట్స్ ఇచ్చారు. సీరియల్స్‌ని అందరూ తక్కువ చేసి మాట్లాడుతుంటారు. కానీ నాకు వాటిపై చాలా గౌరవం ఉంటుంది. అదే ఇందులో హారర్ ఫాంలో చూపించాం. కుటుంబ



'వైజాగ్‌కు వస్తే ప్రతీ సారి సినిమా బ్లాక్ బస్టర్ వస్తోంది. వైజాగ్‌లో అభిమానుల్ని చూసి నాకు నిజమైన ప్రేమ ఏంటో అర్థమైంది. మా డైరెక్టర్ ప్రవీణ్ ఎనర్జీ చూసి నేను అంతా మర్చిపోయాను. నిర్మాతగా నేను ఓ కొత్త ఆలోచనతో ఈ 'శుభం' సినిమాను స్టార్ట్ చేశాను. కొత్త వారితో కొత్త కథల్ని చేసి అందరినీ అలరించాలనే ఉద్దేశంతో ట్రా లా లా ప్రొడక్షన్ బ్యానర్‌ను స్టార్ట్ చేశాను. అదే నా లక్ష్యం. మే 9న ఫ్యామిలీతో కలిసి మా మూవీని చూడండి. ఈ సినిమాను చూసి థియేటర్ నుంచి ఓ మంచి నవ్వుతో బయటకు వస్తారు'

సమేతంగా ఈ మూవీని చూడొచ్చు. మే 9న మా చిత్రం రాబోతోంది. అందరూ చూడండి' అని అన్నారు.

హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ .. 'మెయిల్ చిత్రం తరువాత ఒక సారి ఎయిర్ పోర్టులో రాజ్ అండ్ డీకే సర్ నన్ను గుర్తు పట్టారు. అప్పుడే 'శుభం' చిత్రానికి నాంది పడినట్టుంది. 'శుభం' కథ అద్భుతంగా ఉంటుంది. వసంత్ గారి కథ ఎంత అద్భుతంగా ఉంటుందో.. తెరపై తీసుకు రావడంలో ప్రవీణ్ గారు మ్యాజిక్ చేశారు. ప్రవీణ్ అన్నతో పని చేసే అవకాశం రావడం అదృష్టం. కథే మా అందరినీ ఒకే దగ్గరకు తీసుకు వచ్చింది. శ్రియా, శ్రావణి, షాలినీ అందరూ అద్భుతంగా నటించారు. చరణ్, నా జర్నీ ఒకేలా అనిపిస్తుంది. శ్రీనివాస్ అన్న మాతో చక్కగా కలిసి పోయారు. క్లింటన్ గారి సాంగ్స్ అద్భుతంగా ఉంటాయి. వివేక్ సాగర్ బీజీఎం అందరినీ షేక్ చేస్తుంది. సమంత గారంటే నాకు చాలా ఇష్టం. సమంత గారి ప్రొడక్షన్‌లో నేను మొదటి హీరో అని గర్వంగా చెప్పుకుంటాను. సమంత గారి ప్రాజెక్ట్ అంటే ఓ క్వాలిటీ, ఓ హానెస్టీ ఉంటుంది. 'శుభం' లాంటి చిత్రాన్ని మాతో తీసిన సమంత గారికి థాంక్స్. మే 9న మా చిత్రం రాబోతోంది. అందరూ చూడండి' అని అన్నారు.

నటుడు చరణ్ మాట్లాడుతూ .. 'వైజాగ్‌లో షూటింగ్ చేసి వెళ్లిన తరువాత చాలా బాధగా అనిపించింది. వైజాగ్‌ను వదిలి వెళ్లాలని అనిపించలేదు. ఇక్కడ షూట్ చేసిన చిత్రాలన్నీ హిట్ అవుతుంటాయి. మా కాలేజీలో సమంతకి ఓ రేంజ్ క్రేజ్ ఉండేది. సమంత గారంటే నాకు చాలా అభిమానం. ఆమె చాలా కష్టపడుతుంటారు. సినిమాల పట్ల ఆమెకు చాలా ప్యాషన్ ఉంటుంది. ప్రవీణ్ అన్న, వసంత్ అన్న కాంబినేషన్ బాగుంటుంది. మే 9న మా చిత్రం రాబోతోంది. హారర్, కామెడీ ఇలా అన్ని అంశాలుంటాయి. కచ్చితంగా థియేటర్లోనే చూడండి' అని అన్నారు.

శ్రీనివాస్ గవిరెడ్డి మాట్లాడుతూ .. 'సమంత గారు చాలా డేరింగ్‌గా 'శుభం' సినిమాను నిర్మించారు. ఈ చిత్రంలో మాతగా కనిపిస్తారు. ఈ చిత్రంతో ఎంతో మంది ఆర్టిస్టుల్ని పరిచయం చేసి మాతగా మారారు. ఇంకా ఇలాంటి చిత్రాలెన్నో నిర్మించారు. ప్రవీణ్ కండ్రేగుల చాలా మంచి వ్యక్తి. వసంత్ గారి రైటింగ్ అద్భుతంగా ఉంటుంది. హిమాన్ గారు సెట్స్‌లో చాలా సీరియస్‌గా ఉండేవారు. మృదుల కెమెరా వర్క్ అందరికీ నచ్చుతుంది. ఈ చిత్రంతో నాకు చాలా మంది మంచి స్నేహితులు అయ్యారు. మే 9న మా చిత్రం రాబోతోంది. అందరూ చూడదగ్గ చిత్రమ'ని అన్నారు.

శ్రియా కొంతం మాట్లాడుతూ .. ''శుభం' చిత్రంలో నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన సమంత గారికి థాంక్స్. ప్రవీణ్ కండ్రేగుల మమ్మల్ని ఎంతో బాగా చూసుకున్నారు. మా చిత్రం మే 9న రాబోతోంది. అందరూ తప్పకుండా చూడండి' అని అన్నారు. శ్రావణి లక్ష్మి మాట్లాడుతూ .. 'మాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన సమంత గారికి, ప్రవీణ్ గారికి థాంక్స్. శుభం టీం అంతా ఫ్రెండ్స్‌లా మారిపోయాం. మే 9న మా 'శుభం' చిత్రం రాబోతోంది. అందరూ చూడండి' అని అన్నారు. షాలిని మాట్లాడుతూ .. ''శుభం' కథ బాగుంటుంది. వసంత్ గారి రైటింగ్ అద్భుతంగా ఉంది. ఇంత మంచి ప్రాజెక్ట్‌లో, కథలో భాగమైనందుకు ఆనందంగా ఉంది. ప్రవీణ్ గారికి సెట్‌లో పూనకాలు వస్తుంటాయి. ఆయనతో కలిసి పని చేయడం సంతోషంగా ఉంది. మాకు అవకాశం ఇచ్చిన సమంత గారికి థాంక్స్. మే 9న మా సినిమా రాబోతోంది. అందరూ చూడండి' అని అన్నారు. Himank మాట్లాడుతూ .. 'నందినీ రెడ్డి గారు మమ్మల్ని ఎప్పుడూ ప్రోత్సహిస్తూనే ఉంటారు. సమంత గారికి ఈ చిత్రం మంచి విజయాన్ని అందించాలి. మళ్లీ మళ్లీ మాతో అసోసియేట్ అవ్వాలి. సినిమా టీం అంతా కలిసి ఎంతో ఫ్రెండ్లీగా షూటింగ్ చేశారు. రాజ్ గారి సహకారం వల్లే ఈ చిత్రం ఇక్కడి వరకు వచ్చింది. మే 9న రాబోతోన్న 'శుభం' సినిమాను అందరూ చూడండి' అని అన్నారు. ఐకానిక ప్రతినిధి అవినాష్ మాట్లాడుతూ .. 'నిర్మాతగా తొలి సినిమాతో ముందుకు వస్తున్న సమంత గారికి ఆల్ ది బెస్ట్. శుభం చిత్రం పెద్ద సక్సెస్ కావాలని కోరుకుంటున్నామ'ని అన్నారు.

## కార్తీక్ రత్నం,హరికథ దర్శకుడు మ్యాగీ చేతులు మీదగా "తెరచాప" టీజర్ లాంచ్

అనన్య క్రియేషన్స్ బ్యానర్ పై కైలాష్ దుర్గం నిర్మాతగా జోయల్ జార్జ్ రచనా దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం తెరచాప. నవీన్ రాజ్ శంకరపు, పూజ సుహాసిని, శ్రీలు ముఖ్యపాత్రలో నటిస్తూ రాజీవ్ కనకాల, పృథ్వీరాజ్, జగదీష్ ప్రతాప్ బండారి, రాఖీ, నాగ మహేష్, ఫిష్ వెంకట్, అశోక్, నాగి, అప్పారావు, రైసింగ్ రాజు, రాజేష్ భూపతి తదితరులు ఈ చిత్రంలో కీలకపాత్ర పోషించారు. అజీమ్, వెంకట్ సినిమాటోగ్రాఫర్లుగా పనిచేసిన ఈ చిత్రానికి ప్రజల క్రిష్, ఎం ఎల్ రాజా సంగీతాన్ని అందించారు. కాగా హైదరాబాదులోని ప్రసాద్ ల్యాబ్లో హీరో కార్తీక్ రత్నం, హరికథ దర్శకుడు మ్యాగీ చేతుల మీదగా ఈ చిత్ర టీజర్ లాంచ్ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా హరికథ దర్శకుడు మ్యాగి మాట్లాడుతూ... " పృథ్వి గారికి నమస్కారం. ఈ సినిమా టీం గురించి నాకు పెద్దగా తెలీదు, కానీ వీళ్ళు పెట్టిన ఎఫోర్ట్స్ నేను టీజర్ లో చూశాను. సినిమాలో మంచి కంటెంట్ ఉంది. కచ్చితంగా ఈ సినిమా హిట్ అవుతుందని నాకు నమ్మకం ఉంది." అని అన్నారు.

నటుడు 30 ఇయర్స్ పృద్వి గారు మాట్లాడుతూ... "తెరచాప ఒక అద్భుతమైన సినిమా. నవీన్ ని చూస్తుంటే తమిళ హీరో విక్రమ్ గుర్తొస్తున్నాడు. ఆయన సినిమా కోసం



ఎంత కష్టపడతాడో నవీన్ కూడా అంతే కష్టపడుతున్నాడు. కచ్చితంగా ఇతను మన టాలీవుడ్ కి విక్రమ్ లాంటి హీరో అవుతాడు

ఈ సినిమా కోసం నవీన్ చాలా కష్టపడ్డాడు. అతన్ని చాలా అభినందించాలి. రాత్రి పగలు కష్టపడ్డాడు. తన ఆరోగ్యాన్ని కూడా లెక్క చెయ్యలేదు.అతను ఈ సినిమా కోసం చాలా కష్టపడి ఆసుపత్రిపాలు కూడా అయ్యాడంటే అర్థం చేసుకోండి. నిజంగా అతన్ని కష్టాన్ని అభినందించాలి. తన ఎఫర్ట్స్ మామూలు ఎఫర్ట్స్ కాదు.అతని కష్టానికి తగ్గ ప్రతిఫలం కచ్చితంగా దక్కాలని మనసారా కోరుకుంటున్నా" అని అన్నారు.

డైరెక్టర్ జోయెల్ జార్జ్ మాట్లాడుతూ.. "ఈ సినిమాని మంచి మాస్ సినిమాగా తీసాం. అలాగే ఇందులో కొంచెం తమిళ నేపథ్యం కూడా ఉంటుంది. ఇందుకు సంబంధించి రిఫరెన్స్ లు కూడా సినిమాలో మీరు చూడవచ్చు. ఈ సినిమా కోసం మా నటులు, టెక్నీషియన్స్ చాలా కష్టపడ్డారు. వాళ్ళ సహకారం లేకుంటే ఈ సినిమా ఇంత అద్భుతంగా వచ్చుండేది కాదు. మంచి ఔట్ పుట్ వచ్చింది. కచ్చితంగా ఈ సినిమా ప్రేక్షకులకు నచ్చుతుందని ఆశిస్తున్నా" అని అన్నారు.

ప్రొడ్యూసర్ కైలాష్ దుర్గం మాట్లాడుతూ.." ముందుగా మా సినిమాని ఎంకరేజ్ చెయ్యడానికి వచ్చిన మీడియా వారికి, అందరికి కృతజ్ఞతలు.. నాకు ఇదే కొత్త. సినిమా రంగంలో ఇదే ఫస్ట్ టైం. ఈ సినిమా మీద నాకు నమ్మకం ఉంది. కచ్చితంగా ఈ సినిమాతో హిట్ కొడతాం" అని అన్నారు.

హీరో నవీన్ మాట్లాడుతూ.. " ఈ సినిమా గురించి మాట్లాడే ముందు కాశ్మీర్ ఉగ్రదాడి గురించి మాట్లాడాలి. ఎందుకంటే దాని గురించి మాట్లాడే అవకాశం నాకు ఇప్పుడే వచ్చింది. నిజంగా ఆ ఘటన నన్ను బాధించింది. చాలా కోపంగా కూడా ఉన్నాను. ఈసారి మన అధికారులు పాకిస్తాన్ తీవ్రవాదులపై చేసే దాడి వాళ్ళు కలలో కూడా మర్చిపోకూడదని కోరుకుంటున్నా.. ఇక సినిమా విషయానికి వస్తే.. నాపై నమ్మకంతో ఈ సినిమా మీద 3 కోట్లు ఖర్చు పెట్టారు. ఈ సినిమా కచ్చితంగా పెద్ద హిట్ అవుతుంది. చాలా మంచి ఔట్ పుట్ వచ్చింది. తప్పకుండా మీకు నచ్చుతుంది. " అని అన్నారు. నటుడు కార్తీక్ రత్నం మాట్లాడుతూ... "తెరచాప చిత్ర టీజర్ చాలా బాగుంది. నాకు లేటుగా తెలియడంతో వేరే పని ఉన్నప్పటికీ నవీన్ కోసం ఇక్కడికి వచ్చాను. నవీన్ రాజ్ కు నేను ఎంతో సపోర్ట్ గా నిలుస్తాను. దర్శకుడి మేకింగ్ అలాగే బిజిఎం ఇంకా సంగీతం చాలా అద్భుతంగా ఉన్నాయి. చిత్ర బృందం అందరికి బెస్ట్ విషెస్ తెలుపుతున్నాను" అన్నారు. ప్రధాన తారాగణం: నవీన్‌రాజ్ శంకరపు, శ్రీలు, పూజా సుహాసిని, జగదీష్ ప్రతాప్ బండారి, రాజీవ్ కనకాల సహాయ తారాగణం: రాకీ, నాగ మహేష్, పృథ్వీ రాజ్, ఫిష్ వెంకట్, అశోక్ జబర్దస్త్, నాగి జబర్దస్త్, అప్పారావు జబర్దస్త్, రైజింగ్ రాజు, రాజేష్ భూపతి, శ్రీనివాస్ నేసా, మాయమశ్చంద్ర, సాకారం

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756